సంగీత మేరు శిఖరాలు
రూ॥ 120/-
పేజీలు:138


నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్,
బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★

అంతర్జాతీయ ఆయుధీకరణతో మానవాళికి ముప్పు : ఐడిపిడి

లింగ సమానత్వ సూచీలో 131వ స్థానంలో భారత్ 07

సంపుటి 09, సంచిక: 287 | గురువారం | 17-09-2026 | ఖమ్మం | Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## నిర్దిష్ట కాలపరిమితిలోపు


# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### ఏ పేదవాడికీ అన్యాయం జరగనివ్వబోం

- 22ఎ పరిధిలో 12 ప్రధాన సమస్యలు గుర్తించాం
- వాటి పరిష్కారానికి సిపిఎల్‌ఎ, న్యాయశాఖ కార్యదర్శి నేతృత్వంలో హైపవర్ కమిటీ నియమిస్తాం
- దేవాదాయ, వక్ఫ్ భూములను చట్టప్రకారం కొనుగోలు చేసి 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం
- అనుమతిపొందిన లేఅవుట్లలో పెండింగ్ రిజిస్ట్రేషన్లను వారంరోజుల్లో పూర్తిచేస్తాం
- రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ – 22ఎపై స్వల్పకాలిక చర్చలో సిఎం రేవంత్‌రెడ్డి సమాధానం

ప్రజాపక్షం/హైదరాబాద్

దేవాదాయ,వక్ఫ్ భూములను చట్ట ప్రకారం కొనుగోలు చేసిన వాటిని '22 ఎ'నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని, హెచ్ ఎండిఎ, డిటిసిపి అనుమతులు పొందిన లేఅవుట్లలోని పెండింగ్ రిజిస్ట్రేషన్లను వారం రోజుల్లో పూర్తి చేస్తామని, సింగరేణి కార్మికులకు మేలు జరిగేలా ఇంటి పట్టాల విషయంలో నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. భూ సమస్యలకు నిర్దిష్ట కాలపరిమితిలోపు శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని, ఏ పేదవాడికి అన్యాయం జరగనివ్వబోమని భరోసానిచ్చారు. 22(ఎ) పరిధిలో 12 ప్రధాన సమస్యలను గుర్తించామని, వాటి పరిష్కారానికి సిపిఎల్‌ఎ ,న్యాయ శాఖ కార్యదర్శి తరువాయి 8లో



# కెసిఆర్ ఫామ్‌హౌస్ భూములపై నిజనిర్ధారణ కమిటీ



- కలెక్టర్, రెవెన్యూ అధికారులతో వేస్తున్నట్లు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన
- ఫామ్‌హౌస్‌లో 700 ఎకరాలు ఉందో లేదో తేల్చాలి. అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమిని కెసిఆర్‌కు నోటీసులు జారీచేసి స్వాధీనం చేసుకోవాలని ఆదేశం
- అర ఎకరం చొప్పున 800 మంది దళిత కుటుంబాలకు పంపిణీ చేయాలని మంత్రులు దామోదర, గడ్డం, పొంగులేటికి సూచన
- నిజనిర్ధారణ కమిటీ 30 రోజుల్లో విచారించి వాస్తవాలు తేల్చాలి. ఆలస్యమైతే అధికారులు, మంత్రులపైనా చర్యలుంటాయని స్పష్టీకరణ

### రాష్ట్రంలో భూ కుంభకోణంపై ప్రత్యేక విచారణ కమిటీ

శాసనసభలో సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడించిన కెసిఆర్ కుటుంబ సభ్యులు భూముల వివరాలు

| కుటుంబం | కుటుంబ సభ్యులు | ప్రాంతాలు | భూములు |
|---|---|---|---|
| కెసిఆర్ కుటుంబం | కెసిఆర్, ఆయన భార్య | సిద్దిపేట జిల్లా : ఎర్రవల్లి, మిట్టపల్లి, శివార్ వెంకటాపూర్ | 67.13 ఎకరాలు |
| కెటిఆర్ కుటుంబం | కెటిఆర్, ఆయన భార్య శైలిమ, కుమార్తె అలేఖ్య, కుమారుడు హిమాన్షురావు | సిద్దిపేట, రంగారెడ్డి జిల్లాలు : ఎర్రవల్లి, జన్వాడ, మర్కూక్, శివార్ వెంకటాపూర్ | 123.19 ఎకరాలు |
| కవిత కుటుంబం | కవిత, ఆమె భర్త | మహబూబ్‌నగర్, రంగారెడ్డి, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాలు : 8 మండలాలు, 8 గ్రామాలు | 37.26 ఎకరాలు |
| హరీశ్‌రావు కుటుంబం | హరీశ్‌రావు, ఆయన భార్య | రంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలు : మిట్టపల్లి, నందిపల్లి, రామంచ, అజీజ్‌నగర్ | 30.16 ఎకరాలు |
| జోగినిపల్లి కుటుంబం | రవీందర్‌రావు, సంతోష్‌కుమార్, సంతోష్‌కుమార్ భార్య రోహిణి | 5 జిల్లాలు; 9 మండలాలు; 12 గ్రామాలు | 79.20 ఎకరాలు |
| నవీన్‌కుమార్ కొండల్‌రావు కుటుంబం | నవీన్‌కుమార్, కొండల్‌రావు | మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలు; 7 మండలాలు, 9 గ్రామాలు | 101.14 ఎకరాలు |
| మొత్తం | | 9 జిల్లాలు – 24 మండలాలు – 31 గ్రామాలు | 439.30 ఎకరాలు |


ప్రజాపక్షం/హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆధీనంలో ఉన్న ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి ఏడు వందల ఎకరాల అంశంపైన విచారణ చేపట్టేందుకు కలెక్టర్, రెవెన్యూ అధికారులతో నిజనిర్ధారణ కమిటీ వేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. 700 ఎకరాల ఫామ్‌హౌస్ కెసిఆర్‌కు ఉందో లేదో తేల్చాలని, అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. కెసిఆర్‌కు నోటీసులు జారీ చేసి, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. ఆ భూములను అర ఎకరం చొప్పున 8వందల మంది దళిత కుటుంబాలకు పంపిణీ చేయాలని మంత్రులు దామోదర రాజనర్సింహ, తరువాయి 8లో

#### ఒకే సర్వేనెంబర్‌లో 1300 ఎకరాల మార్పు

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం నెమలిపురి గ్రామంలోని సర్వేనెంబర్ 318/ఆ1లోని 1389.36 ఎకరాల భూమిని గల్లా శ్రీనివాసరావు తండ్రి యోగయ్య తన పేరుమీద పట్టా చేయించుకున్నారు. ధరణి పోర్టల్‌లోని అక్రమాలకు ఇది ఒక ఉదాహరణ... మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దీనిని తిరిగి రిజర్వు ఫారెస్ట్ – అటవీ సరిహద్దు వివాదం కింద మార్చి నిషేధిత జాబితాలో చేర్చాం... – సిఎం

## 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాట పిలుపునిచ్చిన కమ్యూనిస్టు యోధులు






రావి నారాయణరెడ్డి

బద్దం ఎల్లారెడ్డి

మఖ్దూం మొహియుద్దీన్

# జయ జయ జయహే తెలంగాణ





1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం ప్రవేశం


సెప్టెంబర్ 17న భారత యూనియన్‌లో విలీనం

### రక్తాక్షరాలతో లిఖించబడిన చిరస్మరణీయమైన చరిత్ర

# చరిత్రను చెరపలేరు



- తెలంగాణ సాయుధ పోరాటం అంటేనే కమ్యూనిస్టుల చరిత్ర
- సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని స్పష్టీకరణ
- భూస్వామ్య, వెట్టిచాకిరి వ్యతిరేక పోరాట చరిత్రను బిజెపి మరుగునపరిచే కుట్ర చేస్తోందని ఆగ్రహం
- మఖ్దూంభవన్‌లో సాయుధ సమరంలోని వీరోచిత ఘట్టాలతో పోరాటయోధుల ఛాయాచిత్రాల ప్రదర్శన

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ సాయుధ పోరాటం అంటేనే కమ్యూనిస్టుల చరిత్ర అని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఆ చరిత్ర నుంచి ఎర్రజెండాను వేరు చేసి చూపడం సాధ్యంకాదని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు.
తెలంగాణ విముక్తి కోసం సాగిన రైతాంగ సాయుధ పోరాటాన్ని మత ఘర్షణగా చిత్రీకరించి, దాని వెనుక ఉన్న భూస్వామ్య వ్యతిరేక, వెట్టిచాకిరీ వ్యతిరేక పోరాట చరిత్రను బిజెపి తన స్వార్థ రాజకీయాలకు కోసం మరుగున పర్చే కుట్ర చేస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించడంతో పాటు ఈ పోరాటంలో అసువులుబాసిన వేలాది మంది అమరుల త్యాగాలను ప్రభుత్వమే అధికారికంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బుధవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన నాటి సాయుధ సమరంలోని వీరోచిత ఘట్టాలతో పాటు పోరాట యోధుల ఛాయాచిత్రాల ప్రదర్శనను పల్లా వెంకట్‌రెడ్డి, కూనంనేని సాంబశివరావు, ఈ.టి.నరసింహా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రారంభించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఛాయాదేవి, ఎ.రవీంద్రచారి, ఎన్.జ్యోతి, ఆర్.అంజయ్య నాయక్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు ఎ.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా, తరువాయి 12లో



# తక్షణమే సమగ్ర భూ ఆడిట్

- రాష్ట్రంలో భూ రికార్డులపై నెలకొన్న గందరగోళానికి తెరదించాలి
- సిపిఐ శాసనసభాపక్షనేత కూనంనేని డిమాండ్
- 22ఎ కింద కోటి ఎకరాల ప్రైవేట్ భూములున్నాయనేది అసత్య ప్రచారమని వ్యాఖ్య

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో భూముల రికార్డులపై నెలకొన్న గందరగోళానికి తెరదించేందుకు ప్రభుత్వం తక్షణమే సమగ్ర భూ ఆడిట్ నిర్వహించడంతోపాటు, 22ఎ కింద ఉన్న ప్రైవేట్ భూములపై స్పష్టత తీసుకురావాలని సిపిఐ శాసనసభా పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. శాసనసభలో బుధవారం 22ఎ భూములపై తరువాయి 8లో

# 'యుపిఐ'పై చార్జీలొద్దు

- ఉచితంగానే ఉంచాలని కేంద్ర ప్రభుత్వానికి సిపిఐ డిమాండ్
- అమెరికా ఒత్తిడికి మోదీ సర్కారు మరొకసారి లొంగిపోయిందని ధ్వజం



**న్యూఢిల్లీ :** కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం భారతదేశపు ప్రయోజనాలను కాపాడటానికి బదులుగా మరోసారి అమెరికా ఒత్తిడికి లొంగిపోయి, ప్రభుత్వమే అభివృద్ధి చేసిన చెల్లింపు సాంకేతికత అయిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) వినియోగంపై ఛార్జీలు విధించడం అత్యంత దారుణమైన చర్య అని సిపిఐ ధ్వజమెత్తింది. విదేశీ కార్పొరేట్ ప్రయోజనాలకు అనుగుణంగా యుపిఐని బలహీనపరచడం శోచనీయమని మండిపడింది. మోదీ ప్రభుత్వం తక్షణమే ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, యుపిఐని ఉచితంగా ఉంచాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం సిపిఐ జాతీయ కార్యదర్శివర్గం ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో మోదీ ప్రభుత్వ తరువాయి 12లో



ప్రముఖ భారతీయ నటుడు

# అనంత్‌నాగ్‌కు ఫాల్కే అవార్డు

**న్యూఢిల్లీ:** ప్రముఖ భారతీయ నటుడు అనంత్‌నాగ్ (78)కు కేంద్ర ప్రభుత్వం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించింది.చలనచిత్ర రంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును 2024 సంవత్సరానికిగాను ప్రకటించారు. గుజరాత్‌లోని కెవాడియాలో సెప్టెంబరు 22వ తేదీన జరిగే జాతీయ చలనచిత్ర పరిశ్రమ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేస్తారు. ఐదు దశాబ్దాల సినీరంగ ప్రయాణంలో పలు భాషా చిత్రాలలో నటుడుగా తరువాయి 8లో

## ఇపిఎఫ్‌ఒ వేతన పరిమితి

# రూ.25 వేలకు పెంపు

- కేంద్ర కేబినెట్ నిర్ణయం
- నేటి నుంచే కొత్త విధానం అమల్లోకి : అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ :** ఇపిఎఫ్‌ఒ వేతనదారులకు కేంద్రం శుభవార్త చెప్పింది. వేతన పరిమితిని రూ. 15వేల నుంచి 25వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉద్యోగుల సామాజిక భద్రతా పరిధిని మరింత విస్తరించే ఉద్దేశంతో ఇపిఎఫ్‌ఒ వేతన పరిమితిని రూ. 15వేల నుంచి 25వేలకు తరువాయి 12లో

## భారత నేవీ నౌకను

# 'ఢీ' కొట్టిన పాక్ నౌక

### పాక్ 'సిడిఎ' కు భారత్ సమన్లు జారీ

**న్యూఢిల్లీ :** అరేబియా సముద్రంలోని అంతర్జాతీయ జలాల్లో పాకిస్థాన్ నేవీ నౌక ఒకటి భారత నౌకాదళ నౌకను ఢీకొట్టింది. ఈనేపథ్యంలో పాకిస్థాన్ తాత్కాలిక రాయబారి (ఛార్జి డి'అఫైర్స్–సిడిఎ)కి భారత్ బుధవారం సమన్లు జారీచేసింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నివారించడానికి, అన్ని సైనిక విభాగాలు తగిన జాగ్రత్తలు పాటించాలని, ఇరుపక్షాల మధ్య ఉన్న సంబంధిత ఒప్పందాలలోని నిబంధనలను గౌరవించాలని, సంబంధిత పాకిస్థాన్ అధికారులకు తెలియజేయాలని ఆ దౌత్యవేత్తకు సూచించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఇఎ) తరువాయి 12లో

## తెలంగాణ విలీనాన్ని అధికారికంగా జరిపేందుకు బెరుకెందుకు?

నిజాం హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం ఒక చారిత్రక ఘట్టం. ఫ్యూడల్ పదఘట్టనల నుంచి ఆ స్వాతంత్ర్య మహోదయాన్ని అధికారికంగా స్మరించుకొని గర్వపడటం తెలంగాణ ప్రజల హక్కు. బ్రిటీష్ వలస పాలన నుంచి భారతదేశం 1947 ఆగస్టు15న స్వాతంత్ర్యం పొందితే నైజాం సంస్థాన ప్రజలు మరో సంవత్సరం తర్వాతగాని స్వేచ్ఛావాయువులు పీల్చుకోలేదు. ఎందుకని? ఈ వాస్తవాన్ని భావితరాలు గుర్తుచేసుకోవలదా? భారత స్వాతంత్ర్య దినాన్ని జరుపుకుంటూ తమ సొంతగడ్డ చరిత్రను మరిచిపోవలసిందేనా? ఇక్కడ మరో విచిత్రం చూస్తాం. నైజాం సంస్థానంలో భాగమైన కర్నాటక జిల్లాలు (కల్యాణ కర్నాటక), మహారాష్ట్రలోని మరాఠ్వాడా జిల్లాలు సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన (1948 ) సెప్టెంబర్ 17వ తేదీని ఎప్పటినుంచో విలీనదినంగా అధికారిక ఉత్సవంగా జరుపుకుంటున్నారు. ఆ సంస్థాన కేంద్రమైన తెలంగాణలో ఆ చారిత్రక ఘట్టాన్ని అధికారికంగా జరిపేందుకు ఇంతవరకు ఏ ప్రభుత్వం సిద్ధపడలేదు. చరిత్రను ఎంతకాలం తొక్కిపెట్టగలరు?

చరిత్ర గమనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్భావం, ఆంధ్రతో విలీనంతో ఆంధ్రప్రదేశ్ అవతరణ—విచ్ఛిత్తి, మళ్లీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తదుపరి కెసిఆర్ ప్రభుత్వం 2021 నుంచి భారత యూనియన్‌లో విలీన దినాన్ని సమైక్యతాదినం అంటూ తెలంగాణ వీర చరిత్రను మరుగుపరిచే ప్రయత్నం చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ – రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ సెప్టెంబర్ 17ను 'ప్రజాపాలన దినోత్సవం'గా జరుపుతోంది. ఈ దోబూచులాటలకు కనిపించే కారణం సుస్పష్టం – భారత యూనియన్‌లో తెలంగాణను అంతర్భాగం చేసేందుకు ఆనాటి ఫ్యూడల్ భూస్వామ్య అణచివేత పరిస్థితులనుబట్టి రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించిందీ, అపారమైన త్యాగాలు చేసిందీ కమ్యూనిస్టులు. దాన్ని గుర్తుచేయటం దేశాన్ని దీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్‌కు ఇష్టం లేదు. రెండు, ముస్లిం పాలకునికి వ్యతిరేకంగా పోరాటం; తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్‌లో ముస్లిం లు లక్షల్లో ఉన్నందున వారికి ఆగ్రహం కలుగుతుందేమోనన్న సందేహం. ముస్లింలకు రాజకీయంగా నాయకత్వ శక్తిగా ఉన్న ఎంఐఎం అలనాటి పరిస్థితుల్లో, రజాకార్ ఖాసిం రజ్వీ ఏర్పాటు చేసిన సంస్థ పేరును స్వీకరించినప్పటికీ, ఇప్పటి నాయకత్వం ఆ వారసత్వానికి ప్రతినిధిగా చెప్పుకుంటుందని భావించలేము. వారు ప్రజాస్వామ్య స్రవంతిలో భాగమైనారు. భారత రాజ్యాంగాన్ని శిరసావహిస్తున్నారు. అందువల్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, వారితో కూడా మాట్లాడి సెప్టెంబర్ 17ను విలీన దినంగా అధికారికంగా నిర్వహించవచ్చు. ఎందుకంటే, అది చారిత్రక వాస్తవం గనుక. ఆనాటి తెలంగాణ పోరాటంతో ఏ మాత్రం సంబంధంలేని ఆర్‌ఎస్‌ఎస్ – బిజెపి వారు 'విమోచన' దినమంటూ, అధికారికంగా జరపాలంటూ ముస్లిం వ్యతిరేక మత విభజన ప్రచారానికి ఈ సందర్భాన్ని ఉపయోగించుకుంటున్నారు. కమ్యూనిస్టులు ఈనాడు ఎన్నో విభాగాలుగా చీలిపోయి, పాత ప్రాభవం, ప్రజాదరణ కోల్పోయినప్పటికీ 'విముక్తి లేదా విలీన దినం'గా అధికారికంగా జరపాలంటున్నారు. కాంగ్రెస్ నోరు మెదపదు. ఇది ఏడు దశాబ్దాలకుపైబడి జరుగుతున్న ఎడతెగని పంచాయతీ. పేరు ఏదైనాకాని సెప్టెంబర్ 17ను అధికారికంగా జరిపి తెలంగాణ ఆత్మగౌరవ చరిత్రను చాటిచెప్పాలి.

అంతర్జాతీయ పోరాటాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం' వారసత్వంగా కలిగిన కమ్యూనిస్టులు ఎప్పుడూ చరిత్ర పునశ్చరణే కాకుండా కమ్యూనిస్టు ఉద్యమం ఈనాటి పరిస్థితి గూర్చి లోతుగా చర్చించాలి, గుణపాఠాలు తీసుకోవాలి. ప్రపంచంలో, దేశంలో మితవాద ప్రాబల్యం పెచ్చుపెరుగుతున్న పరిస్థితుల్లో కమ్యూనిస్టు, వామపక్ష ప్రభావం సన్నగిల్లుతున్న వాస్తవం పునరాలోచనను పురికొల్పాలి. వివిధ పేర్లతో ఉన్న కమ్యూనిస్టు పార్టీలు, గ్రూపుల్లో పనిచేస్తున్న నాయకుల నిబద్ధతను, నిజాయితీని ఎవరూ శంకించలేరు. కాని కొత్త తరాలను గణనీయంగా ఎందుకు ఆకర్షించలేకపోతున్నారు. మన దేశంలో వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక, మధ్యేమార్గ శక్తుల ప్రభావం తరుగుతూ హిందూ మతోన్మాద శక్తులు ప్రాబల్యం పెంచుకుంటూ అధికారం చెలాయిస్తున్నాయి, విస్తరించుకుంటున్నాయి. రాజ్యాంగ వ్యవస్థలన్నిటినీ చెప్పుచేతల్లోకి తీసుకుని భవిష్యత్‌కు పునాదులు పటిష్టం చేసుకుంటున్నాయి. దీన్ని ఎదుర్కోవటం, వెనక్కి కొట్టటం ఎలా? ఇది నేడు కమ్యూనిస్టు ఉద్యమం ముందున్న ప్రధాన ప్రశ్న. దీనికి సమష్టి కృషి అవసరం. ఉదాహరణకు 10–15 బోర్డులు విడివిడిగా ఉంటూ, అప్పుడప్పుడూ ఉమ్మడి ప్రకటనలు, మొక్కుబడి ఆందోళనలు చేసేకన్నా అందరూ ఒకే బ్యానర్ కిందకు వచ్చి ఒకే పిడికిలి బిగించటం శక్తిమంతం కాదా? విడివిడిగా ఉన్న ప్రజాసంఘాలు, కేడర్లు ఒకే సంఘం కింద చెట్టాపట్టాలేసుకుని ఉద్యమించటం కేడర్లలోనే కాదు, శ్రామికవర్గ ప్రజారాసుల్లోనూ ఆత్మవిశ్వాసం, దృఢసంకల్పం ఇనుమడింపజేయదా? ఇవి ఇప్పుడు కమ్యూనిస్టు ఉద్యమ స్రవంతులు లోతుగా ఆలోచించాల్సిన అంశాలు. కాలం ఎంతో మారింది, టెక్నాలజీ ప్రతిముంగిటికీ చేరి ఆల్ఫా జీ నుంచి జన్ జీ వరకు ప్రభావితమవుతున్నారు. కాని సిద్ధాంత మూలాలు లేని సమీకరణలు తాత్కాలిక ఆకర్షణలు కావచ్చుగాని శాశ్వత ప్రత్యామ్నాయ శక్తి కాలేవు. వారిని భిన్నమార్గాల్లో ఆకట్టుకుని మార్క్సిస్టు – లెనినిస్టు సిద్ధాంతం సరళమైన పరిభాషలో వారికి సుబోధకం చేయవలసిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉంటుంది. అందువల్ల వార్షికోత్సవాలు, సంస్మరణ సభలు, అడపాదడపా ఆందోళనలు ఈ కాలం వేగాన్ని అందుకోలేవు. కాబట్టి కమ్యూనిస్టులు ఐక్య కార్యాచరణలకు పరిమితం కాకుండా ఐక్యత గూర్చి గంభీరంగా ఆలోచించాలి. అదే ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విజయోత్సవం 78వ వార్షికోత్సవం సందర్భంగా శపథం కావాలి! ●



### మెటాను ఇక సాధారణ మధ్యవర్తిగా పరిగణించలేం

**సోషల్ మీడియా వేదికలపై వినియోగదారులకు ఏ కంటెంట్ లేదా సమాచారం ఎక్కువగా కనిపించాలో/చేరాలో నిర్ణయించడానికి అల్గారిథమ్స్ ఉపయోగిస్తున్నప్పుడు, మెటాను కేవలం సమాచారం చేరవేసే సాధారణ మధ్యవర్తిగా (ఇంటర్మీడియరీ) చూడలేం. అదొక సర్వీస్ ప్రొవైడర్ కిందికి వస్తుంది. అలానే పరిగణించాలి. మిగతా సర్వీస్ ప్రొవైడర్ల మాదిరిగానే మెటాకు కూడా చట్టపరంగా ఎన్నో బాధ్యతలు ఉంటాయి. ఇక మీదట తన ప్లాట్‌ఫామ్ కంటెంట్ విషయంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉంటుంది.**

– ప్రభుత్వ వర్గాలు

# తెలంగాణ నేల తల్లిని విముక్తిచేసిన ప్రజా పోరాటానికి మతంరంగు పులమొద్దు

## సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం మహత్తర సాయుధ పోరాట చరిత్రను చీకటి పొరల్లోకి నెట్టడమే

## చరిత్రను వక్రీకరించడం జాతికి ద్రోహం చేయడమే..!



కూనంనేని సాంబశివరావు
ఎమ్మెల్యే
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

భారత దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న రాగా బ్రిటీష్ వారు కుట్రతో హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర దేశంగా గుర్తించారు. ఆనాటి హైదరాబాద్ సంస్థానంలో ఇప్పటి తెలంగాణకు చెందిన ఎనిమిది జిల్లాలు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన బీదర్, గుల్బర్గా, రాయ్‌చూరు జిల్లాలు, మహారాష్ట్రకు చెందిన ఔరంగాబాద్, పర్భని, నాంథేడ్, బీడ్, ఒస్మానాబాద్ జిల్లాలు కలిసి ఉండేవి. హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయాలనే లక్ష్యంతో ఆనాటి ఆంధ్ర మహాసభ అధ్యక్షులు రావి నారాయణరెడ్డి, ఎఐటియుసి అధ్యక్షులు మఖ్దూం మొహిద్దీన్, సిపిఐ తెలంగాణ కార్యదర్శి బద్దం ఎల్లారెడ్డిలు సాయుధ పోరాటానికి పిలుపు నిచ్చారు.

నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ఫ్యూడల్ ప్రభువుల అణచివేత దోపిడీలకు వ్యతిరేకంగా జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, మాతృ భాష కోసం, భూమి కోసం, భుక్తి కోసం మట్టి మనుషులు చేసిన తిరుబాటు; ధిక్కార స్వరం ఆ పిలుపు. మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి 1947 సెప్టెంబర్ 11న పిలుపు నివ్వడం, కమ్యూనిస్టులు, పేద ప్రజలు వీరోచితంగా పోరాటం చేయడంతో భూస్వాములు హైద్రాబాద్ లాంటి నగరాలకు పలాయనం చిత్తగించడంతో నిజాం ప్రభుత్వం పూర్తిగా బలహీనపడిపోయి హైద్రాబాద్ సంస్థానం కమ్యూనిస్టులు ఆక్రమిస్తారనే భయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం నిజాం ప్రభువుతో లాలూచిపడటం వలన కేంద్ర సైన్యం కేవలం మూడు రోజుల్లోనే అనగా 1948 సెప్టెంబర్ 17న హైద్రాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయడం జరిగింది. పాలకుడు ముస్లిం అయినందున ఈ పోరాటానికి ముస్లిం వ్యతిరేక పోరాటంగా మతంరంగు పులిమి చరిత్రను వక్రీకరించడమంటే తెలంగాణ జాతి త్యాగాలను, పోరాట గాథలను చీకటిపొరల్లోకి నెట్టివేసి, విషపూరిత మత విద్వేషాలను ఈనాటి తరం మెదడులోకి ఎక్కించడం వలన జాతికి అపకారం జరుగుతుంది తప్పితే ఉన్నత విలువలతో కూడిన నూతన జాతి నిర్మాణం చేసుకోలేము.

### సాయుధ పోరాట నేపథ్యం

హైదరాబాద్ సంస్థాన రాజు ముస్లిం అయినప్పటికీ జమీందార్లు, జాగిర్దార్లు, భూస్వాములు ఎక్కువ శాతం హిందువులే. ప్రజలపై, పేదవర్గాలపై విరుచుకుపడి దొడ్డి కొమరయ్యను బలితీసుకున్న 40వేల ఎకరాల భూస్వామి విసునూరి రాంచంద్రారెడ్డి , దౌర్జన్యానికి పరాకాష్ట అయిన దుష్ట మహిళ అతని తల్లి జానకమ్మ హిందువులే కదా. ఆ దాడిలో మరణించిన దొడ్డి కొమరయ్య కూడా హిందువే కదా..?. వరంగల్, నల్గొండ జిల్లాలో 1.50లక్షల ఎకరాలు కలిగినటువంటి జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి గాని, లక్ష ఎకరాలు కలిగిన ఖమ్మం జిల్లాకు చెందిన కల్లూరి ప్రాంత కాళ్ళూరి దొరగాని హిందువులేకదా..?. 5వేలు, 10వేల ఎకరాలు కలిగిన హిందూ భూస్వాములు వందలాదిమంది ఉండేవారు. వీరు నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాంను మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోశారు. మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగింపులు చేయడం, బతుకమ్మలు ఆడించడం, మానభంగాలు చేయడం లాంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందార్లు, జాగిర్దార్లు, దేశ్‌ముఖ్‌లలో హిందువులున్నారు, ముస్లిములున్నారు. అదే విధంగా నిజాం రాజు ముస్లిం అయినప్పటికీ పేద ముస్లిముల జీవితాలలో ఎటువంటి మార్పులేదు. తెలంగాణలో భూస్వామ్య ముస్లింలు దాదాపు 2000 కుటుంబాలు కాగా పేద ముస్లింలు లక్షలాది మంది ఉన్నారు. అందులో 20 లక్షల మంది హైదరాబాద్ నగరంలో కడుపేదరికంలో ఉండే వారు. ముస్లింలలో తలారి, షేక్ సిందులు, గ్రామసేవకులు, అతి స్వల్ప ఆదాయాలతో మెకానిక్‌లు, హోటళ్లలో పనిచేయడం, పంచర్‌లు వేయడం, ట్రైలర్లుగా, కూరగాయలు, పండ్లు అమ్ముకొనే వారుగా అతి తక్కువ ఆదాయాలతో కూడిన ముస్లింలు లక్షలాది మంది ఉండేవారు. గ్రామాలలో సెంట్ భూమి కూడా లేని వారు కూడా ఉన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేకమంది ముస్లింలు కూడా చిత్రహింసలకు గురికాబడ్డారు. షేక్ బందగీని విసునూరు రాంచంద్రారెడ్డికి చెందిన గుండాలు చంపివేశారు. ఖాసీంరజ్వీ అనే క్రూరుడు మజ్లీస్ పార్టీని స్థాపించి హైద్రాబాద్‌ను స్వతంత్ర ముస్లిం రాజ్యంగా ప్రకటన చేసి రజాకారుల సైన్యాన్ని ఏర్పాటు చేసి రాక్షసుడిలాగ హిందువులపైన దాడులకు పూనుకోవడం జరిగింది. వ్యతిరేకించిన ముస్లీంలను కూడా నిర్దాక్షిణ్యంగా చంపించాడు. ప్రఖ్యాత జర్నలిస్టు సోయబ్ ఉల్లాఖాన్‌ను హైద్రాబాద్ నడిబజార్‌లో రజాకార్లు క్రూరంగా చంపారు. ఈనాటి ఖమ్మం జిల్లా ఆనాటి వరంగల్ జిల్లాలో రజబ్ ఆలి లాంటి యోధులు నిజాం రాచరికానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. డాక్టర్ రాజ్‌బహదూర్ గౌర్‌తో కలిసి మఖ్దూం మొహియుద్దీన్ ప్రొ॥అల్లంకుంద్ మీరీ, జవ్వాది రజ్వీ,(సాలార్జంగ్ మ్యూజియం ఆనాటి లైబ్రేరియన్) ప్రొ॥ ఖయ్యూంఖాన్ లాంటి అనేక మంది ముస్లీం విద్యావేత్తలు నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా కామ్రేడ్స్ అసోషియేషన్‌ను ఏర్పాటు చేశారు. మహ్మద్ రఫీ ఉస్మానియా యూనివర్శిటీలో నిజాంకు వ్యతిరేకంగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. నిజాం వ్యతిరేకపోరాటంలో అగ్రగామిగానున్న అల్లా ఉద్దీన్‌ని నిజాం ముష్కరులు చంపివేయడం జరిగింది. ఇలా ఎంతోమంది ముస్లింలు నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. చిత్రహింసలకు, హత్యలకు గురైనారు. సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన ముగ్గురిలో మఖ్దూం మొహియుద్దీన్ ప్రఖ్యాత కవి మరియు విప్లవకారుడు.

### ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర ఏమిటి?

ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పేద రైతాంగం జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముస్లింల, హిందువుల పోరాటంగా చిత్రీకరించడం చరిత్రను అవమానపర్చడమే. భూమి కోసం, భుక్తి కోసం, దాస్య విముక్తి కోసం చేసిన పోరాటంలో అణగారిన ముస్లిమైనా, హిందువైనా అన్నదమ్ములే. అణిచివేసే ఫ్యూడల్ ప్రభువులు హిందూవైనా, ముస్లిమైనా వారి వర్గం, వర్గస్వభావమొక్కటే. ఇటువంటి మహోజ్వల పోరాట చరిత్రకు మతం రంగు పులమడానికి ఆనాటి పోరాటంలో ఇసుమంత పాత్ర లేని ఆర్‌ఎస్‌ఎస్ గానీ, ఈనాటి బిజెపి గానీ తమ మత ఉన్మాదంతో ఓట్ల రాజకీయాల నేపథ్యంలో చరిత్రను వక్రీకరిస్తున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ మరియు సంఘ్‌పరివార్‌లు 1925 నుంచి 1947 వరకు ఏనాడూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన లేదు. అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో ఆర్‌ఎస్‌ఎస్‌కు కనీస పాత్ర కూడా లేదు. నాగపూర్‌లోని ఆర్‌ఎస్‌ఎస్ కేంద్ర కార్యాలయంపై మూడు రంగుల జాతీయ పతాక ఆవిష్కరణకు కూడా 2001 జనవరి 26 వరకు ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలు ఏనాడూ అంగీకరించలేదు. మూడు అనే పదం అశుభానికి సంకేతమని మూడు రంగులతో కూడిన జాతీయ జండా దేశానికి అరిష్టమని వాదించారు. అటువంటి ఆర్‌ఎస్‌ఎస్, దాని ప్రతినిధి అయిన బిజెపిలు మతాలు, కులాలతో సంబంధం లేకుండా అందరూ ఒక్కటై తమ భూమిని తాము కాపాడుకోవడానికి వెట్టి నుండి విముక్తి కావడానికి చేసిన మహత్తర పోరాటానికి నేడు మతం రంగు పులమడానికి ప్రయత్నిస్తున్నారు. రజాకార్ల దాడుల సందర్భంలో హిందూ పురుషులను ముస్లిం మహిళలు, అలాగే ముస్లిం పురుషులను హిందూ మహిళలు తమ కొంగుచాటున దాచిపెట్టి కన్నతల్లులు బిడ్డలను కాపాడుకున్నట్లుగా కాపాడిన ఘటనలు సాయుధ పోరాటంలో ఉన్నాయి. అన్నదమ్ముల్లా కలిసి అన్ని మతాల వారు జరిపిన వీరోచిత పోరాటానికి మతం రంగు పులిమే ఎవరైన దేశ భక్తులు ఎలా అవుతారు? ముస్లిం రాజు అయిన నిజాం నవాబు రాజ్యాన్ని పటేల్ సైన్యం ఓడించి విమోచన చేసినట్లుగా వాదనను చేస్తూ ఈ పోరాటాన్ని ముస్లీం రాజుకు, హిందూ ప్రజలకు జరిగిన పోరాటంగా చిత్రీకరించడానికి బిజెపి ప్రయత్నిస్తున్నది. ప్రజాకంటకుడైన ఒక రాజును యుద్ధంలో ఓడిస్తే అతనిని యుద్ధ ఖైదీగా చూడాలి. అలా గాకుండా నిజాం నవాబుకు రాజప్రముఖ్‌గా హోదా కల్పించడంతోపాటు సంవత్సరానికి కోటి రూపాయల రాజభరణాన్ని ఇస్తూ పటేల్ సైన్యం నిజాం రాజుతో ఒప్పందం చేసుకున్నది. వేలాది మందిని ఊచకోతకోసిన రజాకర్ల నాయకుడైనటువంటి ఖాసీం రజ్వీని పాకిస్తాన్‌కి వెళ్ళిపోయే విధంగా అనుమతించడం లాంటి పరిణామాలు నిజాం రాజు, నెహ్రూ సైన్యం కుమ్మక్కు అయిన్నట్లుగా సూచిస్తున్నాయి. అటువంటప్పుడు యుద్ధం జరిపి విమోచన జరిగినట్లు ఎలా బిజెపి వాళ్ళు పేర్కొంటారు. గాంధీజీని హత్యచేసిన ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించిన సర్దార్ వల్లభాయి పటేల్‌ను కూడా బిజెపి హైజాక్ చేస్తున్నది.

మహత్తర తెలంగాణ సాయుధ పోరాటం హైదరాబాద్ సంస్థానంలో స్వాతంత్ర్యోద్యమాన్ని కీలక మలుపు తిప్పింది. ప్రాణాలు అర్పణ చేసిన 4000 మంది కమ్యూనిస్టులు తమ రక్తంతో తెలంగాణ నేలను ఎర్ర నేలగా మార్చి త్యాగాల అక్షరాలతో చరిత్రలో లిఖించబడ్డారు. మట్టి మనుషుల్ని మహావీరులుగా తయారు చేసిన పోరాటం అది. ఆ పోరాటాల వారసత్వం, దానిగాథలు ఈ నాటికి ఏ గ్రామం వెళ్లినా వినపడతాయి..కనబడతాయి. ఆ తరంలోదాశరథి, మఖ్దూం మొహియుద్దీన్, సుద్దాల హనుమంతు లాంటి మహాకవులకు, ఈతరంలో గద్దర్ లాంటి ప్రజా కళాకారులకు, వేలాది మంది వీరులకు జన్మనిచ్చిన ఉద్యమమిది. ప్రశ్నించే, తిరగబడే తత్వాన్ని తెలంగాణాకు అందించింది. భారతదేశంలో విప్లవాల పురిటిగడ్డ అనగానే తెలంగాణ ముందు వరుసలో ఉంటుంది. సంగీతం నేర్చుకోకపోయినా, సాహిత్యం చదవకపోయినా మట్టి మనుషుల పోరాటాల నుంచి వేలమంది ప్రజా కవులు, ప్రజాగాయకులకు ఈనాటికి జన్మనిస్తున్న విప్లవ మాత మనతెలంగాణ.

నిజాం రాక్షస ప్రభుత్వాన్ని అంతమొందించడానికి సాగుతున్న రైతాంగ పోరాటాన్ని నివారించడానికి భారత యూనియన్ సైన్యాలు1948 సెప్టెంబరు 13న హైదరాబాద్ చేరుకోవడం, సెప్టెంబర్ 17న విలీనం చేస్తున్నట్లు నవాబు ప్రకటించడం జరిగింది. అయితే, అప్పటి వరకు స్వాతంత్ర్యం కోసం ప్రజలను సమాయత్త పరిచి, సంస్థాన విలీన ప్రక్రియను సులభతరం చేసిన కమ్యూనిస్టులపైనే నాటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తుపాకులు ఎక్కుపెట్టించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో మరణించిన 4000 మందిలో తెలంగాణ విలీనానికి ముందు అతికొద్దిమంది కమ్యూనిస్టులు చనిపోగా విలీనం తరువాత కాంగ్రెస్ నాయకత్వంలోని పటేల్ సైన్యం చేతుల్లో దాదాపు 3000 మందికి పైగా చంపబడ్డారు. కుచ్చుటోపిలు ధరించిన దొరలు ఖద్దర్ టోపీలతో కొత్త అవతారాలతో తిరిగి గ్రామాలలో ప్రవేశించారు. కమ్యూనిస్టులు పేదలకు పంచిన 10 లక్షల ఎకరాల భూములను భూస్వాములకు తిరిగి అప్పజెప్పడానికి, కమ్యూనిస్టుల ఊచకోతకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకున్నది. ఈ పరిణామాల నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటాన్ని కొనసాగించింది. చివరకు పలు కోణాలలో చర్చించి 1951 మేలో దానిని విరమించింది.

### 1952 ఎన్నికల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో కమ్యూనిస్టు పార్టీ విజయాలు:

1952 నాటికి సిపిఐ నాయకులు ఎక్కువ మంది జైళ్లలో ఉండటం వలన, ఓటర్ లిస్టులో పేర్లు నమోదు కానందువలన అభ్యర్థులు దొరకని కారణంతో అన్ని స్థానాలకు పోటీ చేయలేకపోయాం. అప్పటికీ పార్టీపైన నిషేదం తొలగలేదు. దాని వలన పిడిఎఫ్ (పీపుల్ డెమోక్రటిక్ ఫ్రంట్) పేరుతో పోటీ చేసిన కమ్యూనిస్టు పార్టీకి 36 సీట్లు రాగా, అన్ని స్థానాలలో పోటీ చేసిన కాంగ్రెస్‌కు కేవలం 38 స్థానాలు మాత్రమే రావడం జరిగింది. అలాగే ఆనాడు ఆంధ్రప్రదేశ్ అనగా ఆంధ్ర, రాయలసీమ మద్రాస్ రాష్ట్రంలో ఉండేవి. ఇటు తెలంగాణ ఉద్యమం ప్రభావం అటు ఆంధ్రప్రదేశ్‌లోని కమ్యూనిస్టు స్ఫూర్తితో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో సిపిఐ అత్యధికంగా 49 స్థానాలను గెలుపొందడం, కాంగ్రెస్ 47 స్థానాలకు కుదించడం జరిగింది. ఆ విధంగా 1952లో మద్రాస్ రాష్ట్రంలో తెలుగు ప్రాంతమైన ఆంధ్రలో సిపిఐ అత్యధిక స్థానాలు పొందింది. సిపిఐ మొదటిసారి అధికారంలోకి వచ్చే అవకాశం కలిగింది. కానీ కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలను కలుపుకోని రాజగోపాలచారి ముఖ్యమంత్రిగా అధికారంలోకి రావడం జరిగింది. 1953లో పొట్టి శ్రీరాములు త్యాగంతో ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన తరువాత ఎక్కువ స్థానాలు కలిగిన సిపిఐకి అధికారం పొందే అవకాశం మరోసారి వచ్చింది. కానీ పి.వి.జి.రాజు నాయకత్వంలోని సోషలిస్టు పార్టీ, ఎన్.జి.రంగా నాయకత్వంలోని కృషికార్ లోక్‌పార్టీ, ప్రకాశం పంతులు గారి నాయకత్వంలోని ప్రజాపార్టీలు కలిసి కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి రాకుండా చేయడంలో విజయవంతమైనాయి. ప్రకాశం పంతులుగారిని ముఖ్యమంత్రిగా ఆ పార్టీలు ఎన్నుకున్నాయి. తెలంగాణ ఉద్య మ ప్రభావం రెండు రాష్ట్రాల ఎన్నికలలో ఎంతగా ఉన్నదో అర్థమవుతున్నది. రెండు తెలుగు మాట్లాడే ప్రాంతాలలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చే అవకాశం ఆనాడే కలిగింది. అలాగే నల్లగొండ లోక్‌సభ స్థానంలో రావి నారాయణరెడ్డి గారికి నాడు భారతదేశవ్యాప్తంగా అమితమైన ఆదరణ కలిగిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకంటే ఎక్కువ మెజారిటీ లభించడం ద్వారా తెలంగాణ ప్రజలు కమ్యూనిస్టులను ఎంతగా ఆదరించారో అర్థం చేసుకోవచ్చు.

### విలీన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉండి, దాని విచ్ఛిత్తితో కర్నాటకలోభాగమైన కల్యాణ కర్నాటక, మరత్వాడా ప్రాంతాలలో సెప్టెంబర్ 17న హైదరాబాద్ విలీన దినోత్సవాలను ప్రభుత్వాలే ఎప్పటి నుండో నిర్వహిస్తున్నాయి. తెలంగాణా విలీనాన్ని అధికారికంగా జరపడం లేదని సమైక్య రాష్ట్రంలోని ప్రభుత్వాలను దుమ్మెత్తిపోసిన అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ 2021 సంవత్సరం నుండి సమైక్యతా దినోత్సవం పేరుతో తెలంగాణ వీర చరిత్రను కనుమరుగయ్యేలా చేశారు. ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వమైనా విలీన దినోత్సవాన్ని అధికారికంగా కచ్చితంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉన్నది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'ప్రజాపాలన దినోత్సవం'గా అన్ని నియోజకవర్గాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో జరుపుతామని ప్రకటించారు. ఇది కొంతమేరకు స్వాగతించవలసిన విషయమే అయినప్పటికి సాయుధ పోరాటానికి తగిన గౌరవం ఈ ప్రకటనలో లేదని అనిపిస్తుంది. సాయుధ పోరాటంతో తెలంగాణ విలీన మరియు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆ పేరుతో ధైర్యంగా ఎందుకు జరపలేక పోతున్నారో, అరకొరగా అర్థమనస్సుతో ఎందుకు జరుపుతున్నారో సమాధానం చెప్పాలి. ఆనాడు ఖాసీం రజ్వీ నాయకుడుగా ఉన్న ఈనాటి ఎం.ఐ.ఎం. నేతలకు ఆగ్రహం కలుగుతుందనా? లేక మరేదైనా కారణం ఉన్నదా అనే సమాధానం చెప్పాలి. దీన్ని అసరాగా తీసుకొని ఈనాటి బిజెపి మరియు ఆర్‌ఎస్‌ఎస్‌లు ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య ఘర్షణలుగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తూ తాము రాజకీయంగా తెలంగాణలో బలపడటానికి ఈ ఘటనను ఉపయోగించుకుంటున్నాయి. ఆనాటి తెలంగాణ పోరాటంలో, అలాగే దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎటువంటి పాత్ర లేని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు తెలంగాణ పోరాటంలో తమ పాత్ర లేదని ఒప్పుకుంటూనే గత పోరాటాన్ని స్మరించుకోవడం తప్పుకాదని విచిత్ర వాదనలు తీసుకొస్తున్నారు. గత పోరాటాలను, త్యాగాలను న్యాయబద్ధంగా స్వీకరిస్తే తప్పులేదు. కానీ రాజకీయ కుట్రతో పోరాట స్వరూపాన్ని వక్రీకరించి లబ్ధిపొందడానికి ప్రయత్నం చేయడమే పెద్ద తప్పు మరియు ఘోరమైన నేరం. ప్రారంభంలో పేర్కొన్నట్లుగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం పేద, బడుగు, బలహీనవర్గాలు సమిష్టిగా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ఫ్యూడల్ ప్రభువుల అణిచివేతలకు, దోపిడీలపై జరిపిన పోరాటం. ఈ పోరాటంలో హిందువులు, ముస్లింలు అన్నదమ్ములవలె పాల్గొన్నారు. ఈ పోరాటానికి మతం రంగు పులమడమంటే రానున్న తరాలకు తెలంగాణ వీర చరిత్రను అందకుండా చేసే కుట్ర ఇందులో దాగివున్నది. కానీ ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ఉచ్చులో పడకుండా తెలంగాణ ప్రజల పోరాటాలకు, సాంస్కృతిక, సామాజిక ఉద్యమాలకు ప్రేరణ ఇచ్చిన ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట ఫలితమైన విలీన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి. తెలంగాణ సాయుధ పోరాట గాథలు స్ఫురించేలా, అసువులు బాసిన వీరుల, కమ్యూనిస్టుయోధుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకంగా, ధైర్యం గా, అధికారికంగా విలీన దినోత్సవాన్ని జరపాలి. (తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న కమ్యూనిస్టు యోధులను అప్పటి కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారత కమ్యూనిస్టు పార్టీ డిప్యూటి ప్రధాన కార్యదర్శిగా ఉన్న నలమల్ల గిరిప్రసాద్ ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి వేలాది మందికి పెన్షన్ సౌకర్యం కల్పించిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను.) తెలంగాణ పోరాట చరిత్రను రాష్ట్ర పాఠ్యాంశాల్లో, అలాగే చిత్తశుద్ధి ఉంటే బిజెపి కూడా కేంద్ర పాఠ్యాంశాలలోను చేర్చాలి. సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన త్రిమూర్తులు రావినారాయణరెడ్డి, బద్ధం ఎల్లారెడ్డి, మఖ్దూంమొహియుద్దీన్‌ల విగ్రహాలను ట్యాంక్ బండ్‌పై ఒకే చోట ఏర్పాటు చేయాలి. దొడ్డి కొమరయ్య, షేక్ బందగీ, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ లాంటి యోధుల విగ్రహాలను ముఖ్య కూడలిలో ఏర్పాటు చేయాలి. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకంటే అత్యధిక మెజార్టీ సాధించి, ఆయన కోరిక మేరకు పార్లమెంట్ భవనంలోకి మొదటడుగు వేసిన రావి నారాయణ విగ్రహాన్ని పార్లమెంట్‌లో పెట్టాలి. పోరాట కేంద్రాలను భావితరాలవారికి స్మృతి చిహ్నంగా మార్చాలి. విలీన దినోత్సవాన్ని అధికారికంగా జరిపితే దొరలు, దొరతనం ఉన్న పెద్దలు కొంత మంది రాజకీయ నాయకులు మినహా హిందువు అయినా, ముస్లిం అయినా యావత్ తెలంగాణ సమాజం పులకించే హృదయాలతో హర్షిస్తారు. గర్వంగా ఆస్వాదిస్తారు.

ఆనాటి కమ్యూనిస్టుల త్యాగాలు పోరాటాలు లేకుండా విలీనం జరిగేదా? ఆనాటి విలీనం లేకుండా నేటి తెలంగాణ రూపం ఎలా వుండేదో!



# తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**శాసనసభలో సిపిఐ పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు డిమాండ్**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ భారతదేశంలో విలీనమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 'తెలంగాణ విలీన దినోత్సవం'గా నిర్వహించాలని సిపిఐ శాసనసభా పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల్లో ఇదే సందర్భాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నప్పుడు తెలంగాణలో ఎందుకు భయపడాల్సి వస్తోందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని గుర్తించడం అంటే ఒక రాజకీయ పార్టీని గౌరవించడం కాదని, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రజల త్యాగాలను గౌరవించడంగా చూడాలని అన్నారు. ఆనాటి పోరాటంలో అమరులైన అన్ని వర్గాల ప్రజల త్యాగాలను చరిత్రలో సముచితంగా నమోదు చేయాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని శాసనసభలో బుధవారం సాంబశివరావు ప్రస్తావించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ-ముస్లిం ఘర్షణగా కాకుండా భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, పేదలపై అణచివేతకు వ్యతిరేకంగా కొనసాగిన ప్రజా పోరాటంగా చూడాలని కోరారు. తెలంగాణ పోరాటానికి పిలుపునిచ్చిన ముగ్గురిలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్ కూడా ఉన్నారని గుర్తు చేశారు. ఈ పోరాటంలో ప్రముఖ పాత్రికేయుడు షోయబుల్లా ఖాన్, షేక్ బందగీ తదితరులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఈ పోరాటంలో హిందువులతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లింలు కూడా ప్రాణాలు కోల్పోయారని, ఈ పోరాటాన్ని రెండు మతాల మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరించడం సరైందికాదన్నారు. 'దున్నేవాడిదే భూమి' అనే నినాదంతో పేదలు, రైతులు సాగించిన పోరాటంగా దానిని గుర్తించాలని కోరారు. భూస్వాములకు, పేదలకు మధ్య జరిగిన పోరాటంగా, వెట్టి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంగా, ప్రజల హక్కుల కోసం సాగిన పోరాటంగా చరిత్రలో దానిని స్థానాన్ని గుర్తించాలని అన్నారు. సెప్టెంబర్ 17న అధికారిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన వారి చరిత్రను కూడా ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, నల్లమల గిరిప్రసాద్, బొమ్మగాని ధర్మభిక్షం కొమరం భీమ్‌లాంటి ఎందరో త్యాగాలను తెలంగాణ చరిత్రలో భాగంగా గుర్తించాలని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రభావం తెలంగాణ సాంస్కృతిక, సాహిత్య ఉద్యమాలపై కూడా ఉందని అన్నారు. దాశరథి, సుద్దాల హనుమంతు, గద్దర్, గోరేటి వెంకన్న, అందెశ్రీ, జయరాజ్, సుద్దాల అశోక్ తదితర కవులు, కళాకారులు తెలంగాణ ప్రజా ఉద్యమాలకు తమ రచనలు, కళారూపాల ద్వారా ఊతమిచ్చారని గుర్తు చేశారు.

# మైనారిటీ విద్యార్థులకు మెరుగైన శిక్షణ, కాంట్రాక్టు సిబ్బంది భర్తీ

**మంత్రి అజారుద్దీన్ ప్రకటన**



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలోని మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధి, పోటీ పరీక్షల శిక్షణ కోసం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్టడీ సర్కిళ్లు, కెరీర్ గైడెన్స్ సెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ తెలిపారు. శాసనసభలో ఎంఐఎం సభ్యుడు కౌసర్ మొహియుద్దీన్, బిజెపి సభ్యుడు పాల్వాయి హరీశ్ బాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. మైనారిటీ విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల్లో మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా సివిల్ సర్వీసెస్‌కు 100 మంది విద్యార్థులకు కోచింగ్ అందిస్తున్నామని, ఏఈ (అసిస్టెంట్ ఇంజినీర్) తదితర పరీక్షలకు 153 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. హైదరాబాద్లో 16 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సభ్యులు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, మంత్రి అజారుద్దీన్ హామీ ఇచ్చారు. మైనారిటీ గురుకుల పాఠశాలల్లో రెగ్యులర్ సిబ్బంది నియామక ప్రక్రియను త్వరలో చేపడతామన్నారు. అలాగే వెనుకబడిన జిల్లాల్లోని పరిస్థితులను పరిశీలించేందుకు తనకు వీలైన సమయంలో ఆయా జిల్లాల్లో పర్యటించి అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోని బాలుర వసతి పాఠశాలల్లో సిబ్బంది సమస్య ఉందని, బాలుర పాఠశాల 1లో కేవలం తొమ్మిది మంది రెగ్యులర్ సిబ్బంది ఉండగా, 19 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారని హరీశ్‌బాబు తెలిపారు. బాలుర పాఠశాల2లో కూడా ఇదే పరిస్థితి ఉందని, ఒక రెగ్యులర్ ఉద్యోగికి ఇద్దరు ఔట్సోర్సింగ్ సిబ్బంది ఉన్న పరిస్థితి నెలకొందని సభ దృష్టికి తీసుకొచ్చారు. మైనారిటీ విద్యా సంస్థల్లో పరిపాలన, పర్యవేక్షణ మెరుగుపడేందుకు రెగ్యులర్ సిబ్బంది నియామకాలు చేపట్టాలని సభ్యులు కోరారు. ముఖ్యంగా వెనుకబడిన జిల్లాల్లో ఉన్న విద్యా సంస్థల పరిస్థితిని పరిశీలించేందుకు మంత్రి స్వయంగా పర్యటించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంగా కాగజ్ నగర్‌లో గత ప్రభుత్వం నిర్మించిన ఐటిఐ భవనం ప్రస్తుతం ఖాళీగా ఉందని సభ్యులు ప్రస్తావించారు. ఆ భవనాన్ని అధునాతన సాంకేతిక కేంద్రంగా మార్చి మైనారిటీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**అసెంబ్లీ మీడియా పాయింట్**

## అసెంబ్లీకి రాకుండా తప్పించుకునేందుకు కారణాలు వెతుక్కొంటున్నారు

**బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై విప్ వేముల విమర్శ**

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు 22ఎ చర్చపై అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఉండేందుకు కారణాలు వెతుక్కొంటున్నారని ప్రభుత్వ విప్ వేముల వీరేశం విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బుధవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు జబర్దస్ కార్యక్రమం మాదిరిగా మాక్ అసెంబ్లీ పెట్టి 22ఎ పై మాట్లాడలేదన్నారు. ఆ మాక్ అసెంబ్లీలో కూడా స్పీకర్ దళితుడే ఉన్నందున కెసిఆర్ మాక్ అసెంబ్లీకి కూడా హాజరుకాలేదన్నారు.

**22ఎపై అవాస్తవ ప్రచారం : విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు 22ఎపై అవాస్తవ ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. ధరణితో జరిగిన తప్పులను ప్రభుత్వం సరిదిద్దే ప్రయత్నం చేస్తుంటే నిందలు వేయడం ఆశ్చర్యంగా ఉన్నదన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బుధవారం ఆయన మాట్లాడుతూ హైకోర్టు సూచన మేరకు కొన్ని ప్రైవేట్ భూములు నిషేధిత జాబితాలో పెట్టామన్నారు. కోటి ఎకరాల భూమిని 22ఎలో పెట్టామనడం అవాస్తవమన్నారు. కేవలం 3.60 లక్షల ఎకరాల కోర్టు కేసులు, వివాదాలున్న భూములను మాత్రమే నిషేధిత జాబితాలో పెట్టామని స్పష్టంచేశారు.

**అసెంబ్లీ నిర్వహణ తీరుపై అసంతృప్తి : ఎమ్మెల్యే ఏలేటి**

తెలంగాణ అసెంబ్లీ నడిపే తీరుపై చాలా అసంతృప్తిగాఉన్నామని బిజెపి శాసనసభా పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బుధవారం ఆయన మాట్లాడుతూ మూడున్నర గంట లు మాట్లాడిన ముఖ్యమంత్రి గత ప్రభుత్వం చేసిన అక్రమాలపై చర్యలు ఎం దుకు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొడితే దానిపై ఎందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు.

# ఉద్యాన సాగుకు ప్రభుత్వం ఊతం

- ఉద్యాన రంగ అభివృద్ధికి రూ.1,000 కోట్ల కార్యాచరణ
- 2 లక్షల ఎకరాల్లో కొత్తగా పంటలు
- ఆయిల్‌పామ్‌కు ఎకరానికి రూ.46,250 వరకు ప్రోత్సాహకాలు : మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు, పంటల వైవిధ్యీకరణలో భాగంగా ఉద్యాన పంటల సాగును ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై సభ్యులు ఆది నారాయణ జారే, బి.మనోహర్ రెడ్డి, గండ్ర సత్యానారాయణ రావు, చిక్కుడు వంశీ కృష్ణ, వేముల వీరేశం, కసిరెడ్డి నారాయణ రెడ్డి అడిగిన ప్రశ్నలకు ఆయన మంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో 2026–27 ఆర్థిక సంవత్సరంలో వివిధ పథకాల కింద అదనంగా 2 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఉద్యాన రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానిస్తూ ఈ ఏడాది రూ.1,000 కోట్లతో సమగ్ర కార్యాచరణను అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులను పండ్లు, కూరగాయలు, ఆయిల్‌పామ్ వైపు మళ్లించేందుకు విస్తృత అవగాహన, శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పంటల సాగుకు అవసరమైన మొక్కలు, ఎరువులు, మల్చింగ్, షేడ్నెట్, ఫామ్ పండ్లు, శీతల గిడ్డంగులు, శాశ్వత పందిళ్లు, బిందు, తుంపర సేద్యం పరికరాలను నిబంధనల ప్రకారం 40 శాతం నుంచి 90 శాతం వరకు రాయితీపై అందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మొక్కలు, కోత అనంతర నిర్వహణకు రూ.150 కోట్లు, బిందుతుంపర సేద్యానికి రూ.243 కోట్లు, ఆయిల్‌ఫామ్ అభివృద్ధికి రూ.261 కోట్లు కేటాయించామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు ఉచితంగా ఫామ్‌పండ్లు తవ్వుకోవచ్చని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 88,282 మంది రైతులు 3.20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని తుమ్మల తెలిపారు. మొక్కలు, డ్రిప్, మొదటి నాలుగేళ్లకు ఎరువులు, అంతర పంటల సాగు కోసం ఎకరానికి రూ.46,250 వరకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని తెలిపారు. ఆయిల్‌ఫామ్‌కు మార్కెటింగ్ ఇబ్బందులు ఉండవని, కోతుల బెడద కూడా తగ్గుతుందన్నారు. ఆయిల్‌పామ్ చట్టం1993 ప్రకారం ఫ్యాక్టరీ జోన్ కేటాయించిన కంపెనీలు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే గెలలను కొనుగోలు చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం టన్నుకు రూ.24,025 ధర అందుతోందని మంత్రి తెలిపారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్‌కు కనీస హామీ ధర ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం అశ్వారావుపేట, అప్పారావుపేట, నర్మెట్ట, అంజనాపురంలలో 4 ఆయిల్‌పామ్ మిల్లులు పనిచేస్తుండగా, కల్లూరుగూడెం, ఇంచెర్ల, పెద్దరాతు, రేగొండ, చిన్నపాక, యాచారం, శంకరంరెడ్డిపల్లి ప్రాంతాల్లో మరో ఆరు మిల్లుల నిర్మాణం వేగంగా జరుగుతోందని, వచ్చే ఏడాదికి ఇవి అందుబాటులోకి వస్తాయన్నారు.

# ఆర్‌డిఒ, తహసీల్దార్ కార్యాలయాలకు కొత్త భవనాలు

**రూ.640 కోట్లతో నిర్మాణాలు : మంత్రి పొంగులేటి**




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలోని తహసీల్దార్ (ఎంఆర్‌ఒ), రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డిఒ) కార్యాలయాలకు కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శాసనసభలో సభ్యులు కాంగ్రెస్ డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, కాలే యాదయ్య, డాక్టర్ సంజీవ్, బిజెపి సభ్యులు రాకేష్ రెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయ్ హరీశ్ బాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అనేక చోట్ల రెవెన్యూ కార్యాలయాలు అద్దె భవనాల్లో, శిథిలావస్థకు చేరిన భవనాల్లో కొనసాగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ కార్యాలయాల పరిస్థితిని సమీక్షించి, వాటిని గౌరవప్రదంగా ఉండేలా ఆధునిక భవనాలు నిర్మించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం సుమారు రూ.640 కోట్లతో నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే రెండు విడతల్లో పలు కార్యాలయాల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చామని, కొన్ని చోట్ల టెండర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఎంఆర్‌ఒ, ఆర్‌డిఒ కార్యాలయాలను ఒకే సముదాయంలో నిర్మిస్తే ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని పలువురు ఎమ్మెల్యేలు చేసిన విజ్ఞప్తులను ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో సమగ్రంగా కార్యాలయాల నిర్మాణం చేపడతామని చెప్పారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్ బాబు, శంకర్, నాగరాజు, యాదయ్య, సంజీవరెడ్డి తదితర సభ్యులు తమ నియోజకవర్గాల్లో ఎంఆర్‌ఒ, ఆర్‌డిఒ కార్యాలయాల ఏర్పాటుపై సభలో ప్రస్తావించారు. ఆయా ప్రాంతాల్లో అవసరాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కొన్ని ప్రాంతాల్లో అసైన్‌మెంట్ భూముల సమస్యలు ఉన్నాయని, వాటిని పరిశీలించి పరిష్కారం చూపుతామన్నారు. కాలాపూర్‌కు సంబంధించి ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి, కార్యాలయాల ఏర్పాటుపై వచ్చిన ప్రతిపాదనను కూడా మరోసారి పరిశీలిస్తామని రామ్మోహన్ రెడ్డికి హామీ ఇచ్చారు. ఎంఆర్‌ఒ, ఆర్‌డిఒ కార్యాలయాలతో పాటు ఎంపిడిఒ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల నిర్మాణాల అంశాన్ని కూడా సభ్యులు లేవనెత్తారన్నారు. ఒకే ప్రాంగణంలో అన్ని శాఖల కార్యాలయాలు ఏర్పాటు చేయడం కంటే, అందుబాటులో ఉన్న భూమి, అవసరాలను బట్టి ఆయా శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కారం చూపుతామని తెలిపారు. రాకేష్ రెడ్డి ప్రస్తావించిన ప్రాంతంలో ఎంఆర్‌ఒ, ఆర్‌డిఒ కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన ప్రతిచోటా కార్యాలయాల నిర్మాణం చేపడతామని, సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ భవనం అసంపూర్తిగా ఉండటంపై ఎమ్మెల్యే పాయల్ శంకర్ అడిగిన ప్రశ్నకు స్పందించిన, కలెక్టరేట్ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# '22ఎ', రెవెన్యూ వ్యవస్థపై వాడీవేడి చర్చ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** శాసనసభలో నిషేధిత భూముల చట్టం 22ఎ, రెవెన్యూ వ్యవస్థపై బుధవారం తీవ్రస్థాయిలో వాడీవేడీ చర్చ జరిగింది. బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, ఆది శ్రీనివాస్, నవీన్ యాదవ్, రాంచంద్ర నాయక్ ఈ అంశంపై సభలో తమ అభిప్రాయాలను వినిపించారు.

**ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను బహిర్గతం చేయాలి : ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



రాష్ట్రంలో 22ఎ అంశం, ధరణి వ్యవహారంలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం వెంటనే ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను బహిర్గతం చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఫోరెన్సిక్ ఆడిట్‌లో లక్షల ఎకరాల భూముల బదిలీలు, వేల కోట్ల రూపాయల ప్రభుత్వ నష్టం బయటపడినట్లు ప్రభుత్వం స్వయంగా పేర్కొన్నప్పటికీ ఇప్పటి వరకు బాధ్యులపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. 23 లక్షల ఎకరాల భూములు వేలాది లావాదేవీల ద్వారా బదిలీ అయినట్లు ప్రభుత్వం చెప్పిందని, అవి ఎవరి పేర్లపై బదిలీ అయ్యాయో వెల్లడించి, అక్రమ రిజిస్ట్రేషన్‌లను రద్దు చేసి, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు. 64 లక్షల లావాదేవీల వల్ల రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల రూపాయల నష్టం జరిగిందనే అంశంపైనా ఇప్పటి వరకు ఎలాంటి విచారణ కమిటీ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. ఫీనిక్స్ టెక్ జోన్‌కు సంబంధించిన భూములు, టిఎస్‌ఐఐసి పరిధిలోని పరిశ్రమల భూములను డీనోటిఫై చేసి నివాస అవసరాలకు మార్చిన వ్యవహారంపై కూడా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పరిశ్రమల కోసం కేటాయించిన భూములు రాత్రికి రాత్రే రెసిడెన్షియల్ జోన్‌గా మారడం వెనుక ప్రభుత్వంలో ఉన్న కీలక వ్యక్తుల పాత్రపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పుప్పాలగూడ, ఇతర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ తిరస్కరించిన భూములకు తర్వాత అనుమతులు ఎలా లభించాయో ప్రభుత్వం వివరణ ఇవ్వాలన్నారు. ప్రస్తుతం 22ఎ జాబితాలో ఉన్న సాధారణ ప్రజల కాలనీలు, అపార్ట్‌మెంట్‌ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు.

**గంగుల, ఎర్రబల్లి , సబితలు భూములు కబ్జా : ఎమ్మెల్యే కె.శంకర్**

శాసనసభలో 22ఎ అంశంపై జరిగిన చర్చలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కె.శంకర్ బిఆర్ఎస్ నాయకులపై భూ అక్రమాలకు సంబంధించిన తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో పనిచేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు 50 నుంచి 500 ఎకరాల వరకు ఆక్రమించారని ఆరోపించారు. కొత్త రెవెన్యూ చట్టం తీసుకువచ్చి వీరి నుంచి భూములను రికవర్ చేయాలని, అప్పుడే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందన్నా రు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వగ్రామమైన తిమ్మాపూర్‌లో భూదాన్ ఉద్యమం కింద సుమారు 70 ఎకరాల భూమిని రైతులు దానం చేశారని తెలిపారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ఆ భూదాన్ భూముల్లో భాగమైన సుమారు 30 ఎకరాలను ధరణిలో నమోదు చేసి కొందరు వ్యక్తు ల పేర్లకు పట్టాలు మంజూరు చేశారని ఆరోపించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆ భూములను మళ్లీ 22ఎ జాబితాలో చేర్చి రక్షణ చర్యలు చేపట్టిందని చెప్పారు. అక్కడ ప్రాతినిధ్యం వహించిన స్థానిక మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డికి ఈ 30 ఎకరాల ఆక్రమణతో సంబంధం ఉందో లేదో అసెంబ్లీ వేదికగా స్పష్టం చేయాలన్నారు. శంషాబాద్ మండలం బాద్రుగూడ పరిధిలోని (సర్వే నెంబర్లు 28, 62) సుమారు 650 ఎకరా ల ప్రభుత్వ లావానీ భూమిని మాజీ మంత్రులు గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులు కలిసి ఆక్రమించుకున్నారని ఆరోపించారు. 1956 సేత్వార్ ప్రకారం లాతీఫ్ ఉన్నీసా బేగం పేరిట ఉన్న ఈ భూములకు 2006లో సివిల్ కోర్టు డిక్లరేషన్ రాగా, అనంతరం ధరణి లోపాలను ఆసరాగా చేసుకుని సెటిల్‌మెంట్‌లు చేస్తూ రూ.కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కాజేసారన్నారు. గనులే కాకుండా బిఆర్ఎస్ నేతలు భూములను కూడా మింగేశారని విమర్శించారు. మోయినాబాద్ మండలం అజీజ్ నగర్ (సర్వే నంబర్ 177/3) లోని 3.5 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఆక్రమించి జిఒ నెంబర్ 111 నిబంధనలకు విరుద్ధంగా ఫామ్ హౌస్ నిర్మించుకున్నార ని శంకర్ ఆరోపించారు. ఆ ఫామ్ హౌస్ అసాంఘిక కార్యక్రమాలకు, డ్రగ్స్ పార్టీలకు అడ్డాగా మారిందని, ఇటీవల స్పెషల్‌స్క్వాడ్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్న విషయాన్ని గుర్తుచేశా రు.

**మాక్ అసెంబ్లీలు పెట్టి నాటకాలాడుతున్నారు : వేముల**



ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ సభకు రా కుండా తప్పించుకోవడానికే మాక్ అసెంబ్లీల పేరుతో నాటకాలాడుతోందని కాంగ్రె స్ ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో 18 లక్షల ఎకరాల భూముల సమస్యను పరిష్కరించకుండా జటిలం చేశారని మండిపడ్డారు. ఎల్.బి.నగర్, లయోలా కాలేజ్ భూములు, కాచిగూడలోని వారసులు లేని ఆస్తులను దారద త్తం చేసి ధరణి పోర్టల్ ద్వారా అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. విఆర్‌ఏ వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు.

**3.60 లక్షల ఎకరాలు మాత్రమే నిషేధిత జాబితాలో ఉన్నాయి:ఆది శ్రీనివాస్**

22ఎ అంశంపై ప్రతిపక్షాలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయ ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోటి ఎకరాల భూములను 22ఎలో పెట్టారనడం పూర్తిగా అసత్యమని, కేవలం కోర్టు కేసులు, తీవ్ర వివాదాలు ఉన్న 3.60 లక్షల ఎకరాల భూములను మాత్రమే నిషేధిత జాబితాలో ఉందని స్పష్టం చేశారు. ధరణి పేరు తో గత ప్రభుత్వం దోచుకునే ప్రయత్నం చేసిందని, అధికారుల తప్పిదాల వల్ల జరిగిన పొరపాట్లను తమ ప్రభుత్వం సరిదిద్దుతోందని తెలిపారు.

**నకిలీ పట్టా భూమిని జూనియర్ ఎన్‌టిఆర్‌కు అంటగట్టారు : నవీన్**



22ఎ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ప్రతిపక్షాలు కుట్రపూరితంగా ప్రయత్నిస్తున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం ఈదుల నాగులపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూములకు నకిలీ పట్టాలు సృష్టించి, దాదాపు 150 ఎకరాలను ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్‌టిఆర్‌తో పాటు మరికొంత మందికి అంటగట్టారని శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ భారీ అక్రమ వ్యవహారంపై తక్షణమే పూర్తిస్థాయి విచారణ జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక భూ సంస్కరణలను గుర్తుచేశారు. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపేలా కాంగ్రెస్ పార్టీ అనేక సామాజిక, భూ సంస్కరణలు తీసుకువచ్చిందని, భూమి లేని పేదలకు భూములు పంచి లక్షలాది కుటుంబాలకు భరోసాతో పాటు ఉజ్వల భవిష్యత్తును ఇచ్చిందన్నారు. పరిశ్రమలు, కంపెనీలు, భారీ సంస్థలకు భూములు కేటాయించి, ఆ భూమిని దేశ నిర్మాణానికి ఉపయోగించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి భూమి అంటే కేవలం రిజిస్ట్రేషన్ కాగితం మాత్రమే కాదని, అది పేదవాడి భవిష్యత్తు, రైతు హక్కు, దేశ అభివృద్ధికి సూచిక అని నవీన్ యాదవ్ అన్నారు.

# ఆర్‌టిసిని ఆర్థికంగా దెబ్బతీయొద్దు

**● బకాయిలు వెంటనే చెల్లించాలి ● శాసనసభలో బిజెఎల్‌పి ఉపనేత పాయల్ శంకర్**



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఉచిత పథకాల అమలు పేరుతో వాటిని నిర్వహిస్తున్న సంస్థల ను ఆర్థికంగా బలహీనపరిచే పరిస్థితి రాకూడదని బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శాసనసభలో ఆర్‌టిసి అంశంపై మాట్లాడిన ఆయన, ప్రభుత్వం ఇచ్చిన హామీల ను అమలు చేయడం మంచిదే అయినప్పటికీ, ఆ భారం సంస్థల మనుగడను దెబ్బతీయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో విద్యుత్ సంస్థలతో పాటు ఆర్‌టిసి కూడా ప్రజలకు ఎంతో కీలకమైన సేవలు అందిస్తున్న సం స్థ అని అన్నారు. మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం క ల్పించడం సంతోషకరమేనని, అయితే ఆర్‌టిసి ఆర్థిక పరిస్థితిని కూడా ప్రభు త్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. దేశంలోని ప్రజా రవాణా వ్యవస్థల్లో తెలంగాణ ఆర్‌టిసికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇలాంటి గొప్ప రవాణా వ్య వస్థను ప్రభుత్వం కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. గతంలో ప్రభుత్వ కార్యక్రమాలు, సభలు, సమావేశాల కోసం ఆర్‌టిసి బస్సులను పెద్ద సంఖ్యలో వినియోగించుకున్నప్పటికీ, వాటికి చెల్లించాల్సిన అద్దెల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రిటైర్డ్ అయిన ఆర్‌టిసి కార్మికుల కు దాదాపు రూ.1000 కోట్ల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉందని ఆయన తెలిపారు. ఏడు, ఎనిమిదేళ్లుగా ఈ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆర్‌టిసిలో పనిచేసిన వారికి రావాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి ఆర్‌టిసికి రావాల్సిన నిధులను కూడా తక్షణమే మంజూరు చేయాలని కోరారు.

# ఆర్మూర్ ప్రజాసమస్యలపై స్పందించకుంటే రాజీనామాకు సిద్ధం

**శాసనసభలో బిజెపి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి**



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆర్మూర్ నియోజకవర్గంలోని తీవ్రమైన ప్రజాసమస్యలపై ప్రభు త్వం నిర్లక్ష్యం వహిస్తే తన పదవికి రాజీనామా చేయడానికి కూడా వెనుకాడబోనని బిజెపి సభ్యుడు రాకేష్ రెడ్డి శాసనసభలో ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభ సభాపతిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ ప్రాంత సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూ పుతుందన్నారు. పరిగి, కొ డంగల్ వంటి ప్రాంతాలకు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు, నిధులు వస్తున్నందుకు సంతోషమేనని, అయితే వంద సంవత్సరా ల చరిత్ర కలిగిన ఆర్మూర్ ప్రాంతాన్ని మాత్రం తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నారని రాకేష్ రెడ్డి ఆరోపించారు. నిజాం సాగర్ నీళ్లతో సస్యశ్యామలంగా వెలిగిన ఆర్మూర్ నేడు తీవ్ర కరువుతో అల్లాడుతోందని సభ దృష్టికి తీసుకెళ్లారు. ఇతర ప్రాంతాలకు ఇచ్చే మాదిరిగానే ఆర్మూర్ నియోజకవర్గానికి కూడా రూ. 27 కోట్లతో కూడిన ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ కాంప్లెక్స్‌ను తక్షణమే మంజూరు చే యాలని విజ్ఞప్తి చేశారు. సభ ముగిసే సమయానికి తనకు మరొక పది నిమిషాల వ్యవధి ఇవ్వాలని, ఆర్మూర్ ప్రజల నిరసనను తెలియజేస్తూ ఈ రోజే తన రాజీనామా లేఖను సమర్పించడానికి కూడా సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించారు.

# అవినీతిపై ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులా?

**'సిఎం' చెబుతున్నవి కొత్తవేమీ కాదు**

**బిఆర్ఎస్ ఎల్‌పి ఉప నాయకుడు తన్నీరు హరీశ్‌రావు**



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అవినీతిపై ప్రశ్నిస్తే కెసిఆర్‌పైన, తమపైన సిఎం వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్నారని, తమ ఆస్తులన్నీ ఎన్నికల అఫిడవిట్ లో స్పష్టంగా ప్రకటించామని, 'సిఎం' చెబుతున్నవి కొత్తవేమీ కాదని బిఆర్ఎస్ ఎల్‌పి ఉప నాయకుడు తన్నీరు హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్‌పైన అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 22 ఎ నిషేధిత జాబితాలో ఉన్న భూములను తొలగించేందుకు కమిటీ వేసి, మార్గదర్శకాలు విడుదల చేస్తామని సిఎం చెబుతున్నారు తప్ప, వీటికి స్పష్టమైన పరిష్కారం చూపలేదని బిఆర్ఎస్ఎల్‌పి ఉప నాయకుడు తన్నీరు హరీశ్‌రావు అన్నారు.కలెక్టర్లు దబా దబా సంతకాలు పెట్టి , 1999 నాటి పాత జాబితాను అప్‌లోడ్ చేశారని చెబుతున్న సీఎం, ఆ తప్పు చేసిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం విక్రయించిన హెచ్‌ఎండిఎ , యుఎల్‌సి భూములను కూడా నిషేధిత జాబితాలో పెట్టడం వల్లనే ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిందని స్వయంగా సిఎం ఒప్పుకున్నారని, ప్రజలకు క్షమాపణలు చెప్పి,ఈ సమస్యలను ఎప్పటి వరకు పరిష్కరిస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలు, ఆరు గ్యారంటీల అమలుపై బిఆర్ఎస్ ప్రశ్నిస్తుంటే, సిఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కుట్రపూరితంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసిందని ఆరోపించారు.

తెలంగాణ ప్రభుత్వం
**పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం**
జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్, పి.ఐ.యు, ఖమ్మం
e- ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
NIT No 15/2026-27 dt: 15.09.2026
ఈ దిగువసంతకందారుచే MPLADS పథకము కింద మంజూరైన 01 అభివృద్ధి పనికు గాను అంచనా విలువ రూ.6.00 లక్షలు ఆన్‌లైన్ టెండర్స్ రిజిస్టర్డ్ కాంట్రాక్టర్స్ నుండి పిలువబడుతున్నవి.
ఇతర వివరములు https://tender.telangana.gov.in/ నందు ది:17.09.2026 నుండి లభించును.
సం/- DISTRICT P.R. ENGINEER
PIU KHAMMAM
DIPR R.O. No. : 10121-PP/CL/ADVT/2026-27, Date: 16-09-2026

**మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ : మల్కాజ్‌గిరి జోన్**

| NIT No. | పని పేరు | అంచనా విలువ | బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ & సమయం / బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేదీ & సమయం | అధికారి పేరు & చిరునామా |
|---|---|---|---|---|
| NIT No. 68/ EE-I/MKJZ/ MMC/2026-27 | నిర్వహణ పనులు ఇతరాలు-7 | రూ. 262.00 లక్షలు | 16.09.2026 ఉ.11.00గం.ల నుండి, 23.09.2026 ఉ.11.00గం.ల వరకు | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-1, మల్కాజ్‌గిరి జోన్, ఎంఎంసి. |

మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ http://www.tender.telangana.gov.in లో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-1, మల్కాజ్‌గిరి జోన్, ఎంఎంసి.
DIPR R.O. No. : 10047-PP/CL/ADVT/2026-27, Date: 16-09-2026

**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
అమీన్‌పూర్ సర్కిల్-47, శేరిలింగంపల్లి జోన్. eec47.ghmc@gmail.com
షార్ట్ టెండర్ నోటీసు నెం. Engg-29/CMC/AMPR-C-47/2026-27, తేది: 16.09.2026

| Sl. No. | NIT No. | పని పేరు / పనుల సంఖ్య | అంచనా విలువ / ఇసివి రూ.లక్షలలో | డౌన్‌లోడ్ ప్రారంభ తేది | బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం | ఇ.ఇ పేరు & చిరునామా |
|---|---|---|---|---|---|---|
| 1 | Engg-29/ CMC/AMPR-C-47/2026-27, Dated: 16.09.2026 | 01- మల్లికార్జున భ్రమరాంభ టెంపుల్ ప్రక్కన సిసి ప్లాట్‌ఫారం ఏర్పాటు | 17.00 | 17.09.2026 ఉ.10.30 గం.లకు | 21.09.2026 ఉ.10.30 గం.ల వరకు | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అమీన్‌పూర్ సర్కిల్-47, ఫోన్ నెం. 8008103600 & 7995007417 |
| | | మొత్తం రూ.లక్షలలో | 17.00 | | | |

మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ https://www.tender.telangana.gov.in లో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అమీన్‌పూర్ సర్కిల్-47, ఎస్ఎల్‌పి జోన్, సిఎంసి.
DIPR R.O. No. : 10080-PP/CL/ADVT/2026-27, Date: 16-09-2026



## ప్రభుత్వ విద్యపై మక్కువ చూపండి

● సర్పంచ్ పూనెం కృష్ణ

**ప్రజాపక్షం/భద్రాచలం :** తల్లిదండ్రులు ప్రభుత్వవిద్యపై మక్కువ చూపాలని సర్పంచ్ పూనెం కృష్ణ సూచించారు. తాతగుడి సెంటర్లో నూతనంగా ప్రారంభమైన ప్రీ ప్రైమరీ పాఠశాల్లో విద్యార్థులకు ఏక రూపదుస్తులు బెల్టులు, టైలు పుస్తకాలను ఎంఇఓ బెక్కంటి శ్రీనివాస్‌రావుతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల వసతులతో ఉచిత విద్యను అందిస్తోందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులు చదువులు చెబుతున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీ తమ దృష్టికి వచ్చిందని, ప్రైవేటు మోజులో పడి చక్కటి నాణ్యమైన ప్రభుత్వ విద్యను విస్మరిస్తున్నారని తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకుని మీ పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దు కోవాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ ప్రస్తుతానికి పిల్లలు తక్కువగానే ఉన్నారని శనివారం నాటికి 30 మంది విద్యార్థుల వరకు పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాన్సన్ పాపయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/పెనుబల్లి :** పెనుబల్లి మండల పరిధిలో ఉన్న మోడల్ స్కూల్‌ని ఎండిఓ వీరస్వామి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎండిఎం రికార్డ్స్ వంట సామాగ్రి వంటలు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ పాటించటం, శుభ్రత రుచి ఇవన్నీ చక్కగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్‌ని, ఇన్చార్జిలకు పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి కూర్చొని భోజనం చేశారు. విద్యార్థులు కింద కూర్చొని భోజనం చేస్తున్నామని కిచెన్ షెడ్డు, డైనింగ్ హాలు శాంక్షన్ ఏర్పాటు చేయవలసిందిగా ఎండిఓ వీరస్వామిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టీబి రూపస్, మిడ్ డే మీ ఇన్చార్జిలు రాంబాబు, దావూద్ పాషా, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు చిరస్మరణీయం




● సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు సలిగంటి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నేటి దోపిడీ విధానాలపై రాజీలేని ఉద్యమాలు నిర్మించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం సిపిఐ రామవరం బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రామవరం సెంటర్లో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు అమరవీరు స్థూపం వద్ద ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ పాలనను భూ స్వామ్య గడీల అరాచకాలను ఎదురించి సమ్యూనిస్టుల నాయకత్వంలో పేద ప్రజలు సాగించిన వీరోచిత పోరాటం ప్రపంచ చరిత్రలో అపూర్వమైందన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, జి.వీరస్వామి, ఎస్‌కే ఫహీమ్‌దాదా, జిల్లా సమితి సభ్యులు భూక్య శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, ఏరియా నాయకులు మర్రి గోపి, తూముల శ్రీనివాస్, మండల రాజేశ్వరరావు, పెయ్యల రంగారావు, నగేష్, సింగాల రమేష్, అంకూస్, కార్పొరేటర్ కూరపాటి సుధాకర్, సర్పంచ్ వాడే రాములు, మాటేటి గోపాల్, డబ్బేటి గురుమూర్తి, ఖయ్యూమ్, బరిగెల భూపేష్, గుత్తుల శ్రీనివాస్, అల్లకొండ సాయిలు, సురేందేని రామారావు, తొగరు నరేందర్, జలీల్, శంకర్, ఈశ్వరయ్య, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఓటు హక్కు కల్పించాలి

● పినపాక నియోజకవర్గ ఈఆర్‌ఓ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్



**ప్రజాపక్షం/మణుగూరు :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్‌ఐఆర్) ప్రక్రియలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు చేపట్టాలని పినపాక నియోజకవర్గ ఈఆర్‌ఓ మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సంబంధిత తహశీల్దార్లకు ఆదేశించారు. బుధవారం మణుగూరులోని సమితి సింగారం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియ ఓటర్ల నమోదు కేంద్రాన్ని ఆయన పరిశీలించిన అనంతరం మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో సర్ ఓటర్ నమోదు ప్రక్రియపై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు నోటీసుల జారీ, నోటీసుల పంపిణీ, విచారణల నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న కేసులు, అవసరమైన ధ్రువపత్రాల పరిశీలన, క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు చేపడుతున్న కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్షించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, అనర్హులైన వారి పేర్లు ఓటర్ల జాబితాలో కొనసాగకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల మేరకు సమగ్ర పరిశీలన నిర్వహించాలని ఆయన సూచించారు. అర్హులైన ఓటర్లకు ఓటు హక్కు నిరాకరించబడకుండా చూడటంతో పాటు, అర్హత లేని వ్యక్తుల పేర్లు ఓటర్ల జాబితాలో కొనసాగకుండా నిబంధనల మేరకు చర్యలు చేపట్టడమే ఎస్‌ఐఆర్ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, ఎలక్షన్ డ్యూటీలు అనూష, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా 'సర్' ప్రక్రియ

● హియరింగ్ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఎస్‌ఐఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, మ్యాపింగ్ కానీ అనామలిస్ జాబితాలో ఉన్న వారందరికి నోటీసులు జారీ, డాక్యుమెంట్స్ అప్‌లోడ్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఖమ్మం బస్‌డిపో రోడ్డు పాత డిఆర్‌డిఏ కార్యాలయం పరిధిలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికారులు నిర్వహిస్తున్న విధులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనామలిస్, మ్యాపింగ్ కానీ ఓటర్ల వివరాలను బిఎల్‌వోలు యాప్‌లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ప్రత్యక్షంగా హియరింగ్‌కు హాజరైన ఓటర్లతో ఎదురైన సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీల్లో హియరింగ్‌కు హాజరై బిఎల్‌వోలకు అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాలన్నారు. ఎస్‌ఐఆర్ ప్రక్రియపై బిఎల్‌వోలు సరైన ప్రణాళికతో విధులు నిర్వహించాలన్నారు. కుల ధృవీకరణ పత్రాలు అవసరమైన వారికి మంజూరు చేసేలా ఇప్పటికే రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు గల్లంతు కాకుండా తప్పులు లేని పారదర్శకమైన సమగ్ర ఓటరు జాబితాను రూపొందించాలనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం ఈ ప్రక్రియ చేపట్టిందన్నారు. నిర్దేశించిన గడువు లోగా ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బిఎల్‌వోలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



**ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్**

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ సీలును పరిశీలించి రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి ఈవిఎం, వివి ప్యాట్లు ఉన్న గదిలోపల పరిశీలించి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు. అలారం, ఫైర్ సేఫ్టీ పరికరాలను పరిశీలించారు. సిసి కెమెరాల పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎంఏ రాజు, ఆర్అండ్‌బి డిఈ లఖన్ నాయక్, ఎన్నికల డిటి అన్సారీ, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఒకరి మరణ వార్త విని.. మరొకరు

● భార్యాభర్తల ఆత్మహత్య

● తల్లిదండ్రులు మరణించడంతో అనాథలైన పిల్లలు




**ప్రజాపక్షం/కొణిజర్ల :** ఒకరి మరణ వార్త విని మరొకరు ఆత్మహత్యకు పాల్పడడంతో ఇద్దరు పిల్లలు అనాథలైన విషాద ఘటన కొణిజర్ల మండలం అమ్మపాలెంలో చోటు చేసుకుంది. హరిప్రసాద్, సునీత దంపతుల మధ్య స్వల్ప అభిప్రాయ బేధాలు ఇద్దరిని బలిగొన్నాయి. హరిప్రసాద్ బుధవారం ఖమ్మం సమీపంలోని సాగర్ కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హరిప్రసాద్ కాలువలో దూకాడన్న విషయం తెలుసుకున్న పోలీసులు, స్థానికులు గాలింపు చర్యలు ప్రారంభించారు. గాలింపు జరుగుతుండగా భర్త కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని తెలుసుకున్న హరిప్రసాద్ సతీమణి సునీత తీవ్ర మనస్తాపానికి గురై ఉరిపెట్టుకుని బలవన్మరణానికి పాల్పడింది. వారి పిల్లలు భార్గవి, మనోజ్‌లు అనాథలయ్యారు. కొణిజర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్షణికావేశంలో జరిగిన ఈ ఘటన అమ్మపాలెం గ్రామంలో విషాదాన్ని నింపింది.

## సర్ విచారణకు హాజరు కండి

● తహసీల్దార్ రవికుమార్



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఓటర్ సవరణలో భాగంగా జగుతున్న పరిశీలనలో నోటీసులు అందిన వారు తమ పేర్లను, తమ కుటుంబీకుల పేర్లు సరిగా ఉన్నాయో లేదు పరిశీలించుకోవాలని, ఇందుకోసం జరిగే విచారణకు హాజరై సహకరించాలని తహసీల్దార్, ఏఇఆర్‌ఓ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ నోటీసులు అందుకున్న ఓటర్లు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని నిర్ణీత తేది నాడు జరిగే విచారణకు విధిగా హాజరు కావాలని, నిర్ధారణ కోసం తమ వద్ద ఉన్న 10 మెమో, పాస్‌బుక్, పాన్‌కార్డు, నివాస ధృవీకరణ పత్రం, అటవీ హక్కుల పత్రాలలో అందుబాటులో ఉన్న వాటిని సమర్పించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఎల్‌ఏలు ఈ విషయపై ప్రజలకు అవగాహన కల్పించి ఎస్‌ఐఆర్ 2026 కార్యక్రమం విజయవంతానికి సహకరించాలన్నారు.

## సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించాలి

● సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు

**ప్రజాపక్షం/ఏన్కూరు :** భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతు పోరాటం చరిత్రలో గొప్ప పోరాటమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత్‌రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని మేడపల్లి గ్రామంలో తాటి సత్యం, తాటి సీతమ్మ స్థూపాల వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తొలిత స్థూపాల వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ జెండాని ఆవిష్కరించారు. ఈసందర్భంగా హేమంత్‌రావు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, జమీందార్లు, జగిర్దర్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం 5వేల గ్రామాలను, 10వేల ఎకరాల భూమి పంచిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణను విముక్తి చేసి భారతదేశంలో విలీనం చేయడంలో అనేక కమ్యూనిస్టుల ప్రాణత్యాగాలతో జరిగిందని, అలాంటి గొప్ప పోరాటాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. నల్లమల గిరి ప్రసాద్ దళంలో పని చేసిన తాటి సత్యం, తాటి సీతమ్మ ధన్యజీవులన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్య



వర్గ సభ్యుడు యర్రా బాబు, మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, జిల్లా సమితి సభ్యులు అమరనేని వీరభద్రం, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బానోత్ రాంబాబు, మండల నాయకులు మదినేని రమేష్, గ్రామ సర్పంచ్ బండ్ల స్వాతి, కృష్ణారావు, తిరుపతమ్మ, సూరమ్మతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విపత్తులను ఆపదమిత్రులు సమర్థవంతంగా ఎదుర్కోవాలి

● కలెక్టర్ అంకిత్

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** విత్తులు సంభవించిన సమయంలో తక్షణమే స్పందించి ప్రాణ ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో ఆపద మిత్రులు కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ 6వ బెటాలియన్ తెలంగాణ స్పెషల్ పోలీస్ ఆధ్వర్యంలో యువ ఆపదమిత్రుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బంది ఆయనకు గౌరవ వందనం సమర్పించిన అనంతరం ఆయన జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భౌగోళిక వాతావరణ పరిస్థితుల వైవిధ్యం కారణంగా దేశంలో వివిధ రకాల విపత్తులు సంభవించే అవకాశం ఉందని, జిల్లాలో గోదావరి వరదలు, ఆకస్మిక వరదలు నీటి ముప్పు అటవీ అగ్నిప్రమాదాలు పారిశ్రామిక ప్రమాదాలు తదితర విపత్తులు సంభవించే అవకాశం ఉందన్నారు. అధికారిక సహాయక బృందానికి సంఘటనా స్థలానికి చేరుకునే లోపు స్థానికంగా శిక్షణ పొందిన ఆపద మిత్రులు తక్షణ సహాయ చర్యలు చేపట్టడం ద్వారా ప్రాణ నష్టాన్ని తగ్గించుకోవచ్చన్నారు. విపత్తుల సమయంలో శారీరధారుద్యంతో పాటు మానసిక అప్రమత్తత సమయస్ఫూర్తి



పరిస్థితిని వేగంగా అంచనావేసే సామర్థ్యం సరైన నిర్మయం తీసుకునే నైపుణ్యం ఎంతో కీలకమని తెలిపారు. శిక్షణలో భాగగా ప్రామాణిక నిర్వహణ విధానాలు సమాచార ప్రసారం రెస్క్యూ పరికరాలు వినియోగం బృంద సమన్వయం వంటి అంశాలను పూర్తిగా నేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. అనతరం శిక్షణా కిట్లను తొలివిడతగా 120 మందికి బెటాలియన్ కమాండెంట్ పిసివి రమణతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ శ్రీధర్ రాజా అసిస్టెంట్ కమాండెంట్ మరియదాస్ లక్ష్మీదేవిపల్లి తహశిల్దార్ శిరీష ఎంపిడిఓ సుచిత్ర పోలీస్, రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖల అధికారులు శిక్షకులు అపదమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యాశాఖను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం



● ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్

**ప్రజాపక్షం/మణుగూరు :** మణుగూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో వీలినం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని, పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణుగూరు పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు తరగతులు బహిష్కరించి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్య అనేది పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించే ఒక ప్రత్యేక వ్యవస్థ అని పేర్కొన్నారు. దీనిని శక్తి శాఖలో కలపటం వలన విద్య వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని ప్రభుత్వ కళాశాలలు ప్రైవేట్ పరం అయితే పేద మధ్య తరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో కూడిన డిప్లొమా విద్య అందకుండా పోతుందని అజిత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయడం సరికాదని తక్షణమే ఈ ఆలోచనను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జి.యువరాజ్, కృష్ణ సాయి, అజయ్, వంశీ, మహేష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపై గర్జించిన 'ఆదివాసీ బెబ్బులి' గంగులు

దగాపడ్డ నేల విముక్తి కోసం వెట్టిచాకిరీ సంకెళ్లను తెంచేందుకు భూమికోసం భుక్తికోసం ఉవ్వెత్తున ఎగిసిపడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ విప్లవ చరిత్రలో ఓ అరుదైన ఘట్టం. నిజాం నవాబుల నిరంకుశత్వం, దేశ్‌ముఖ్‌ల అణచివేత రజాకార్ల నెత్తుటి దాహానికి వ్యతిరేకంగా పల్లెపల్లెనా జనం ఆయుధాలు చేతపట్టి గర్జించారు. ప్రముఖుల పోరాటాలే కాక మారుమూల గిరిజనగూడెల నుంచి ప్రాణాలర్పించిన పోరాటయోధుల త్యాగాలు కూడా ఈ గడ్డను పుణీతం చేశాయి. అలాంటి చారిత్రక వీరుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మంపేట మండలం జమేదార్‌బంజర్ గ్రామానికి చెందిన గిరిజన యోధుడు 'ఆదివాసీ బెబ్బులి' అమరుడు సోయం గంగులు ఒకరు. ఒక సాధారణ ఆదివాసీ కుటుంబంలో జన్మించిన గంగులు యవ్వనంలో వేలేరుపాడు మండలం పేరంటాళ్లపల్లి ప్రాంతంలో ఉంటూ ప్రజల సమస్యలపై చైతన్యం తెచ్చారు. గిరిజనులపై భూ స్వాములు పెత్తందార్లు సాగిస్తున్న వెట్టి దౌర్జన్యాలను చూసి సహించలేక పోరాటబాట పట్టారు. 1948 మార్చిలో పాల్వంచ ప్రాంత కమ్యూనిస్టు దళంలో చేరిన ఆయన అనతి కాలంలోనే పాల్వంచ అటవీ ప్రాంతాన్ని కమ్యూనిస్టులకు తిరుగులేని విప్లవ స్థావరంగా మార్చడంలో అత్యంత కీలక భూమిక పోషించారు. అటవీ సంపదపై ఆదివాసీల హక్కుల కోసం నడుంకట్టి గెరిల్లా పోరాటానికి బాటలు వేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు దిగ్గజం నల్లమల గిరి ప్రసాద్ నాయకత్వంలోని గెరిల్లా దళంలో సోయం గంగులు అత్యంత కీలక బాధ్యతలు నిర్వహించారు. గిరి ప్రసాద్ వ్యూహరచనలకు అనుగుణంగా మన్యం అటవీ మార్గాల్లో గంగులు దళాలను సమర్థవంతంగా నడిపిస్తూ రజాకార్ల దాడులను ఎక్కడికక్కడ తిప్పికొట్టారు. అటవీ ప్రాంత భౌగోళిక పరిస్థితులపై గంగులుకు ఉన్న పట్టు గిరిప్రసాద్ దళానికి కొండంత రక్షణ కవచంలా నిలిచింది. రజాకార్లు నిజాం సైన్యాల కదలికలను ముందే పసిగట్టి గెరిల్లా దాడులతో శత్రువుల గుండెల్లో సింహ స్వప్నమయ్యారు. గిరి ప్రసాద్ నేతృత్వంలో ప్రజలను సమీకరిస్తూ భూస్వాముల గడీలపై దాడులు నిర్వహించి పేదలకు ధాన్యాన్ని పంచడంలోనూ, పార్టీ క్రమశిక్షణతో కూడిన పోరాటాన్ని నడపడంలోనూ గంగులు ముందు వరుసలతో నిలిచారు. గంగులను మట్టుపెడితేనే తప్ప అటవీ ప్రాంతంలో ఉద్యమాన్ని అణిచివేయలేమని భావించిన భూస్వాములు పెత్తందార్లు ఆయన సమీప బంధువునే కోవర్టుగా మార్చి కుట్ర పన్నారు. జీలుగుమిల్లి అటవీ ప్రాంతంలో స్పృహ కోల్పోయిన స్థితిలోఉన్న గంగులును శత్రు బలగాలు బంధించి చిత్రహింసలకు గురిచేశాయి. ప్రాణాలు పోతున్న క్షణాల్లోనూ పార్టీ రహస్యాలను నోరువిప్పి చెప్పకుండా నిలిచిన ఆ ధీరుడిని 1951 మే 12న సత్తుపల్లి సమీపంలోని రుద్రాక్షపల్లి గ్రామం వద్ద రావిచెట్టుకు కట్టేసి తుపాకీతో కాల్చి చంపారు. ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి అమరత్వం పొందిన ఆ వీరుడి జ్ఞాపకార్థం జమేదార్ బంజర్‌లో నేటికీ సగర్వంగా నిలిచి ఉన్న స్మారక స్థూపం నాటి పోరాట ధీరత్వాన్ని నిత్యం గుర్తు చేస్తూనే ఉంది. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవం, సాయుధపోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా మరుగునపడిన ఇలాంటి వీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి చారిత్రక బాధ్యత. సోయం గంగులు అంటే కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు పీడనపై ఆదివాసీ బిడ్డలు ఎక్కుపెట్టిన విప్లవబాణం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సాయుధ పోరాట 'కోయ బెబ్బులి'గా ఆయన చేసిన త్యాగం రాజీలేని పోరాట స్ఫూర్తి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుంది.



సోయం గంగులు (ఫైల్)

– ఎస్‌కే సాబీర్ పాషా
సిపిఐ జిల్లా కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం
9866343978



## రైతుల కోసం వాగు దాటిన అదనపు కలెక్టర్

● బైక్‌పై ప్రయాణించి పొలాల్లో రీ సర్వే పరిశీలన

**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** రైతుల భూముల రీ సర్వే ప్రక్రియను పరిశీలించేందుకు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ వినూత్నంగా క్షేత్రస్థాయికి వెళ్లారు. నర్సాపురం రెవెన్యూ గ్రామంలో వాగులో వరద నీరు ప్రవహిస్తుండటంతో కారు దిగి రైతు భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి ద్విచక్ర వాహనంపై వాగు దాటి పొలాలకు చేరుకున్నారు. తహసీల్దార్ స్వర్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న రీ సర్వేను పరిశీలించిన ఆయన రైతుల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దులను స్పష్టంగా గుర్తించి, నిబంధనల ప్రకారం భూములను సంబంధిత రెవెన్యూ గ్రామాల్లో నమోదు చేయాలని సర్వేయర్లను ఆదేశించారు. రైతులతో సమన్వయం చేసుకుంటూ సర్వేను వేగంగా పూర్తి చేయాలని, సర్వేయర్లు ప్రతి రోజూ రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏడి శ్రీనివాసరావు, ఆర్ఐ సోడే రత్తయ్య, జీపీఓ బాలకృష్ణ, సర్వేయర్లు ప్రియాంక, రాజేశ్వరి, పల్లవి, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ముందుకు తీసుకెళ్లాలి



**ప్రజాపక్షం/బోనకల్ :** భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన యోధుల త్యాగాలను నేటి తరానికి తెలియచేస్తూ వారి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బోనకల్ మండలంలోని మోటమర్రి, ఆళ్లపాడు గ్రామాల్లో సాయుధ పోరాట యోధుల స్థూపాలకు పూలమాలలు వేసి బుధవారం ఘనంగా నివాళులర్పించారు. మోటమర్రి గ్రామంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బుంగ వీరయ్య స్థూపం వద్ద సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి యోధులు భూమి, భక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మరీదు నాగేశ్వరరావు, రెడ్డిమల్ల నాగయ్య, వంగాల గోపి, బుంగ నరసింహా, బెజవాడ పుల్లయ్య తదితరులు స్థూపాలకు నివాళులర్పించారు.

## అమరుల ఆశయాలు కొనసాగిద్దాం

● ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి



**ప్రజాపక్షం/ములకలపల్లి :** అమరుల ఆశయాలను కొనసాగిద్దామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. బుధవారం సీపీఐ ములకలపల్లి మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ కార్యక్రమం చేపట్టారు. సీపీఐ మండల కార్యదర్శి ఎండి యూసఫ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్మించడమే నిజమైన నివాళి అన్నారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నకరికంటి పుల్లారావు, బైరు సాయిబాబు, ముఖ్యర వెంకన్న, తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## యూపిఐ లావాదేవీలపై ఛార్జీలు సామాన్య ప్రజలపై దాడి: వలి ఉల్లా ఖాద్రి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** యుపిఐ లావాదేవీలపై ఛార్జీలు విధించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశంలోని సామాన్య ప్రజలపై ఆర్థిక దాడి అని ఎఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి తీవ్రంగా ఖండించారు. నోట్ల రద్దు (డీమానిటైజేషన్) పేరుతో దేశ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన కేంద్ర ప్రభుత్వం, అనంతరం డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తూ యుపిఐ వినియోగాన్ని విస్తృతంగా ప్రాచుర్యం చేసిందని, దేశంలో యుపిఐ వినియోగం పెరగడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, బిజెపి ప్రభుత్వం గొప్ప విజయంగా ప్రచారం చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. అదే ప్రభుత్వం యుపిఐ లావాదేవీలపై ఛార్జీలు విధించడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. ప్రభుత్వం ఈ ఛార్జీలు వ్యాపారుల ఖాతాలకు మాత్రమే వర్తిస్తాయని చెబుతున్నప్పటికీ, చివరికి ఆ భారం వినియోగదారులపైనే పడుతుందని, ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో యుపిఐపై అదనపు ఛార్జీలు విధించడం అమానుషమని డాక్టర్ ఖాద్రి అన్నారు. ఎఐవైఎఫ్ తరఫున కేంద్ర బిజెపిప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, దేశ ప్రజలకు యుపిఐ సేవలను పూర్తిగా ఉచితంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే డిజిటల్ చెల్లింపులపై ఎలాంటి అదనపు భారం మోపకుండా ప్రజలకు అనుకూలమైన విధానాలను అమలు చేయాలని కోరారు.

## నేడు జిల్లా స్థాయి సైన్స్ సెమినార్

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ఎన్‌సిఇఆర్‌టి ఆదేశాల ప్రకారం విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, పరిశోధనా దృక్పథాన్ని మరియు భవిష్యత్ సవాళ్లపై అవగాహనను పెంపొందించే ఉద్దేశంతో జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ – 2026 కార్యక్రమాన్ని 8,9,10 తరగతుల విద్యార్థులకు గురువారం స్థానిక మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖాధికారి మండల శ్రీరాములు తెలిపారు. ఈ సెమినార్‌కు "ఇండియాస్ ఎనర్జీ బాస్కెట్2047 ప్రోస్పెక్ట్స్ అండ్ చాలెంజెస్" అనే అంశాన్ని ప్రధాన ఇతివృత్తంగా నిర్ణయించారు. 2047 నాటికి భారతదేశ ఇంధన అవసరాలు, పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి, సౌర, పవన, జల, అణు, బయో ఎనర్జీ, హైడ్రోజన్ వంటి ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అవకాశాలు, అలాగే ఇంధన రంగంలో ఎదురయ్యే సవాళ్లపై విద్యార్థులు తమ ఆలోచనలు, విశ్లేషణలను సెమినార్‌లో ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు. గూగుల్ ఫాం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ ఆఫీసర్‌ను సంప్రదించాల్సిందిగా ఇన్‌చార్జి డిఇఒ తెలిపారు.

## ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రోత్సహించాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్‌లో నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. బుధవారం మండలంలోని కేసిరెడ్డిపల్లి, బోనకొల్లూరు గ్రామాలలో కలెక్టర్ పర్యటించి వివిధ పంటల క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో పంటల సాగు విధానాలు, దిగుబడులు, నీటి వినియోగం, తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి అంబికా సోని, మండల వ్యవసాయాధికారి దివ్య, అధికారులు అజయ్, కర్ణాకర్, సర్పంచ్ రవి కుమార్, ఉప సర్పంచ్ రాజు, పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి స్థలం కేటాయించాలి



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలంలో తెలంగాణ సాయుధ పోరాటం వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) విగ్రహ ప్రతిష్టాపనకు మండల కేంద్రంలో స్థలం కేటాంచాలని రజక సంఘం మండల అధ్యక్షుడు నూతలకంటి రాజు అధ్యర్యంలో బుధవారం మండల తహసీల్దార్ తోట రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం రజక సంఘ సభ్యులు మాట్లాడుతూ, పలు మార్లు విగ్రహం విషయంలో ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం ఇచ్చాము. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఐలమ్మ విగ్రహానికి స్థలం మంజూరు చెయ్యాలని తెలంగాణ ప్రజా ప్రభుత్వాన్ని మంగపేట రజక సంఘం తరుపున విన్నవించుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో రజక మంగపేట మండల అధ్యక్షుడు నూతలకంటి రాజు, మండల కార్యదర్శి గణేష్, రాచకొండ తాటి రమణ, చలమయ్య, లింగమూర్తి, మహిళా అధ్యక్షురాలు పుణ్యం, నాగలక్ష్మి, రమాదేవి, రాధిక రజక కులస్తులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నిబంధనలను ఉల్లంఘించి అధిక శబ్దంతో డీజేలు నిర్వహించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి సిఐ చెన్నూరి శ్రీనివాస్ హెచ్చరించారు. భూపాలపల్లి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు భూపాలపల్లి పట్టణ సిఐ డిజె ఆపరేటర్లతో కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలు,పోలీసుల సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించి అధిక శబ్దంతో డిజెలు నిర్వహించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు డిజె ఆపరేటర్లు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు , ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని పట్టణ చెన్నూరి శ్రీనివాస్ కోరారు.

## గ్యాస్ ఏజెన్సీ పునరుద్ధరణ ... బిఆర్ఎస్ విజయం

**ప్రజాపక్షం/మహాదేవపూర్;** గ్యాస్ ఏజెన్సీ పునరుద్దరణ బిఆర్ఎస్ పార్టీ విజయమని బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కేదారి గీతాబాయి బుధవారం పేర్కొన్నారు.గ్యాస్ ఏజెన్సీ ఎత్తివేతకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ నియోజకవర్గ బాధ్యులు పుట్ట మధు ఆదేశాల మేరకు చేపట్టిన ఆందోళనలు ఫలించాయని తెలిపారు.ఈ సందర్భంగా వార్తా కథనాలు ప్రచురించడం పట్ల పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మండల నాయకులు మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,అలీం ఖాన్,మహేష్ ఉన్నారు.


# సామాన్యుల నడ్డి విరిచేలా యుపిఐ చార్జీల భారం




సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

యూపిఐ చెల్లింపుల చార్జీలపై హనుమకొండలో సిపిఐ నిరసన

**ప్రజాపక్షం/హనుమకొండ :** సామాన్యుల నడ్డి విరిచేలా కేంద్ర ప్రభుత్వం యుపిఐ చెల్లింపులపై చార్జీల భారం మోపు చున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. బుధవారం హనుమకొండ కాళోజీ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న యుపిఐ చెల్లింపులపై చార్జీలకు వ్యతిరేకంగా నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుపిఐచెల్లింపులపై చార్జీల బాదుడు మానుకోవాలని, కేంద్ర ప్రభు త్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, సామాన్యులపై భారం మోపుతు న్న బిజెపి ప్రభుత్వ వైఖరి నశించాలని ప్లకార్డులతో సిపిఐ కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో డిజిటల్ ఇండియా నినాదంతో అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఇప్పుడు సామాన్య ప్రజలు, మధ్యతరగతి వర్గాలు, చిన్న వ్యాపారుల నడ్డి విరిచేలా యుపిఐ లావాదేవీలపై పరోక్షంగా ఛార్జీల భారాన్ని మోపేందుకు సిద్ధమైందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న మోదీ ప్రభుత్వం, తాజాగా రూ. 2,000 మించిన యుపిఐ లావాదేవీలపై ఛార్జీలు వసూలు చేసేందుకు మార్గం సుగమం చేయడం అత్యంత దుర్మార్గం అని, రోజువారీ చిన్న వ్యాపారాలు, కిరాణా షాపుల్లో జరిగే లావాదేవీలపై ఈ



నిబంధనలు తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు అత్యంత సులువుగా వాడే డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థను సంక్లిష్టం చేసి, కార్పొరేట్ సంస్థలకు, విదేశీ పేమెంట్ గేట్‌వేలకు లబ్ధి చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. యుపిఐని డిజిటల్ ఇండియాకు ప్రతీకగా ప్రధాని మోదీ పదేపదే ప్రాజెక్ట్ చేశారని, అయితే విదేశీ ఒత్తిళ్ల కారణంగా దాని స్వయంప్రతిపత్తిని వదులుకోవడం మన డిజిటల్ సార్వభౌమత్వానికే ఒక మచ్చ అని, ఇది చివరికి విదేశీ చెల్లింపు కార్పొరేషన్ల వాణిజ్య ప్రయోజనాలకు సేవ చేస్తూ, వ్యాపారులపై, వినియోగదారులపై భారాన్ని మోపుతుందన్నారు. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫోన్‌పే, ఆల్ఫాబెట్ యాజమాన్యంలోని గూగుల్‌పే లు సంయుక్తంగా దాదాపు 80 శాతం యుపిఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్నాయని,మోదీ ప్రభుత్వం ఇప్పటికే భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో సింహభాగాన్ని ఈ సంస్థలకు కట్టబెట్టిందని,ప్రజా డిజిటల్ మౌలిక సదుపాయాలను భారీగా వినియోగిస్తున్నందుకు, వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తున్న ఈ దిగ్గజ కార్పొరేషన్లతో రుసుములు చెల్లించేలా చేయాల్సింది పోయి, ప్రభుత్వం వ్యాపారులపై, వినియోగదారులపై భారం మోపాలని ఎంచుకుందని తెలిపారు. సాధారణ, పరస్పర అనుసంధాన, తక్కువ ఖర్చుతో కూడిన చెల్లింపులను అందించడానికి యుపిఐని పబ్లిక్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా నిర్మించారని,విదేశీ కార్పొరేట్ ప్రయోజనాల కోసం దీనిని బలహీనపరచకూడదని సూచించారు. మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకమైన ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని యుపిఐని ఉచితంగా కొనసాగించాలని, యుపిఐ లావాదేవీలపై విధించాలనుకుంటున్న అన్ని రకాల ఛార్జీల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డిజిటల్ లావాదేవీలను పూర్తిగా ఉచితంగా కొనసాగించాలని, సామాన్యులకు ఎలాంటి ఆర్థిక భారం పడకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం తన మూర్ఖపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, జిల్లా నాయకులు ఎన్. అశోక్ స్టాలిన్, మునిగాల భిక్షపతి, ఏదునూరి వెంకట్రాజం, నేదునూరి రాజమౌళి, బత్తిని సదానందం, కండె నర్సయ్య, గుంటి రాజేందర్, యాళ్ళ సంజయ్, అలకుంట యాకయ్య, నోముల కిషోర్, దొమ్మటి ప్రవీణ్, మదాసి యాకుబ్, పూజారి అమృతయ్య, కోడపాక బాబు, కంచర్ల కుమారస్వామి, శిరీష, రజిత తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట
## నిజమైన వారసులు కమ్యూనిస్టులే

సిపిఐ మండల కార్యదర్శి తండా సందీప్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ మండల కార్యదర్శి తండా సందీప్ అన్నారు. మహబూబాబాద్ మండల కేంద్రంలోని రెడ్యాల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్మారక స్తూపాలకు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తండా సందీప్ మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగినటువంటి మహోత్తరమైన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని అన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్దం మహానుద్దిన్, నాయకత్వన రజాకార్ల దేశ్ముఖ్లా దొరలు భూస్వాములు ఆగడాలపై బాంచన్ అన్న చేతులకు బంధుకులు పట్టించి నాలుగువేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పంచిపెట్టిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విలీన దినోత్సవం అధికారింగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని అన్నారు. చరిత్రను వక్రీకరించడం బిజెపికి కొత్తేమి కాదని అన్నారు. బిజెపి మతోన్మాద కుల రాజకీయాలు దేశంలో పెంచి పోషిస్తున్నాయని దేశ ప్రజలందరూ సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొని బిజెపి సర్కార్‌ను బొంద పెట్టడం ఖాయమని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులైనటువంటి అల్లి వెంకయ్య, వెలిశాల రాధాకృష్ణ, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బానోతు లింగ నాయక్ ఎడెల్లి కృష్ణ, అల్లి వేణు, అల్లి యాకయ్య, సుమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎంశ్రీ పాఠశాలల్లో అభివృద్ధి పనులు

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జిల్లాలోని పిఎంశ్రీ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని 19 పిఎంశ్రీ పాఠశాలల్లో ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ 30వ తేదీ వరకు విడుదలైన నిధులకు సంబంధించిన ఖర్చుల వివరాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలలకు విడుదలైన నిధులు, ఇప్పటివరకు చేసిన ఖర్చు, వివిధ ఇంటర్వెన్షన్ల కింద చేపట్టిన పనుల వివరాలను ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ పిఎంశ్రీ పాఠశాలల్లో ఆయా ఇంటర్వెన్షన్ల కింద కేటాయించిన నిధులను



అభివృద్ధి పనులకు నిర్ణీత గడువులోగా వినియోగించాలన్నారు.ప్రతి ఇంటర్వెన్షన్‌కు కేటాయించిన బడ్జెట్‌ను సరై న సమయంలో వినియోగించడంతో పాటు, చేపట్టి న పనులు, చేసిన ఖర్చులకు సంబంధించిన పూర్తి వివరాలను నివేదికలను సమర్పించాలని పిఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ మన్మోహన్, కమ్యూనిటీ మొబైలైజింగ్ కోఆర్డినేటర్ సుమాదేవి, లింగ సమానత్వ కోఆర్డినేటర్ సునీత, పిఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

పాఠశాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్

**ప్రజాపక్షం /జనగామ :** ప్రభుత్వం విద్యారంగానికి అంత్య ంత ప్రాధాన్యత ఇస్తున్నందున తదనుగుణంగా విద్యార్థుల కు గుణాత్మకమైన విద్యను అందించి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం జిల్లా కేం ద్రంలోని కోర్టు ఎదురుగా గల జెడ్‌పిహెచ్‌ఎస్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలోని తరగతి గదులు, డిజిటల్ తరగతి గ దులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం వి ద్యార్థులతో నేరుగా మాట్లాడి, హిందీ, సైన్స్ వంటి సబ్జెక్టులలో వారి అభ్యాసనా సామర్థ్యాన్ని పరీక్షించారు. డిజిటల్ బోర్డుపై సామాన్య శాస్త్రానికి సంబంధించిన అం శాలను స్వయంగా బోధిస్తూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధ ంగా వివరించారు. ఈతనిఖీలో జిసిడిఒగౌసియాబేగం, ఎంఇఒ ప్రకా ష్, ప్రధానోపాధ్యాయురాలు హాలియాతో పాటు ఉపాధ్యాయు లు పాల్గొన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు శిబిరంలో అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆ దేశించారు. బాలికల పాఠశాలలో సమగ్ర శిక్ష, భారత కృత్రి మ అవయవాల తయారీ సంస్థ సంయుక్తంగా సహాయ ఉపకరణాల గుర్తింపు నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అంగవైకల్యంతో శిబిరానికి వచ్చిన వారికి సరైన వైద్య పరీక్ష లు నిర్వహించాలని వైద్యులకు సూచించారు. పిల్లలకుఉన్నస మస్యల ను డా క్టర్‌మండల విద్యాశాఖ అధి కారి ప్ర కా ష్,సిఎంఒనాగరాజుతోపాటువైద్యులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యలను కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రీప్రైమరీ పాఠశాలలను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్య, మౌలిక వసతులను పరిశీలించారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాహనాలు ఏర్పాటు చేసుకుని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థుల ప్రవేశాలను దాదాపు 50 శాతం పెంచడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగేలా ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలలోని సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్ వసతులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. వారి చదువు, భవిష్యత్తు లక్ష్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులు ఐఎఎస్, ఐపిఎస్, వైద్యులు, ఇంజనీర్లు కావాలనే తమ ఆకాంక్షలను వెల్లడించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ప్రీప్రైమరీ పాఠశాలలో చిన్నారులకు అందిస్తున్న అభ్యాసన పద్ధతులు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పా ఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ మరుగుదొడ్లను కూడా పరిశీలించారు.



**మొక్క నాటిన కలెక్టర్**

పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పాఠశాలకు కిచెన్ షెడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు రుచికరంగా, నాణ్యంగా భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ లలిత, సర్పంచ్ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మించండి

మంత్రి తుమ్మలను కోరిన ఎమ్మెల్యే కడియం

**ప్రజాపక్షం/హనుమకొండ :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో పామ్ ఆయిల్ సాగు చేసే రై తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, కావున వెంటనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒ క పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పా టు చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టే షన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ శాసనసభ స మావేశాల్లో భాగంగా వ్యవసాయ రంగంపై జరిగిన చర్చలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు, పంట మార్పిడిపై రైతులకు కల్పిస్తున్న అవగాహన వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు వరి, పత్తి వంటి పంటలకు బ దులుగా పామ్ ఆయిల్ సాగు వైపు ఎక్కువ గా మొగ్గు చూపుతున్నారని కడియం శ్రీహరి తెలిపారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో అధిక స్థాయిలో పంట సాగవుతోందని, రాబోయే రోజుల్లో సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. అయితే పామ్ ఆ యిల్ గెలలు నరికిన వెంటనే, అంటే 24 గం టల్లోపు ఫ్యాక్టరీకి తరలించి ప్రాసెసింగ్ చే యాల్సి ఉంటుందని, సమయం దాటితే పం ట నాణ్యత తగ్గి రైతులకు నష్టం జరుగుతుందని గుర్తుచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లోనే ఫ్యాక్టరీ ఉంటే రైతులకు రవాణా ఖర్చు లు తగ్గుతాయని వివరించారు. ఉమ్మడి వర ంగల్ జిల్లాలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వ ల్ల రైతులకు ప్రయోజనం కలగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూ డా లభిస్తాయని కడియం శ్రీహరి పేర్కొన్నా రు. కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉమ్మడి వరంగల్ జిల్లాకు పామ్ ఆయిల్ ప్రా సెసింగ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని మం త్రిని కోరారు.

## యాప్‌లు వద్దు...షాపుల్లోనే యూరియా

మంగళవారిపేటలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా

**ప్రజాపక్షం/ఖానాపురం:** యాప్ విధానాన్ని రద్దు చేసి ఎరువుల దుకాణాల ద్వారానే నేరుగా యూరియా విక్రయించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారిపేటలో భారీ రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, రైతులు ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. యాప్ విధానం, సాంకేతిక సమస్యల పేరుతో రైతులను అధికారుల, ఎరువుల దుకాణాల చుట్టు తిప్పుతూ యూరియా అందకుండా చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. రైతుల సమస్యలకు ప్రభుత్వం తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి



మాధవరెడ్డి తీరుపై బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాశరావు, ఏఎంసి చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎం వెంకట నర్సయ్య, ప్రజా ప్రతినిధులు బాధావత్ కిషన్, గొంది నాగేశ్వరరావు, భూక్య వెంకన్నతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరు

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/పరకాల :** తెలంగాణలో నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ సాయుధ పో రాట చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరని భా రత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి త క్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పరకాల పట్టణంలోని అమరదామంలో తెలంగాణ సా యుధ రైతాంగ పోరాట వీరులను స్మరించుకునే కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఈ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ దోపిడీకి, పీడనకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణలో వీరోచితమైన పోరాటాన్ని నిర్వహించిందన్నారు. తెలంగాణలోని 4వేల గ్రామాలను విముక్తి చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకి చెందుతుందన్నారు. నాడు తెలంగాణ ప్రత్యే క దేశంగా గుర్తించబడి నిజాం పాలనలో దోపిడీకి దౌర్జన్యాలకు గు రైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో వేలాది ఎకరాల భూ ములను పంచిన చరిత్ర భా ర త కమ్యూనిస్టు పార్టీకి చెందుతుందని ఆయన తెలిపా రు. గ్రామాలలో స్వేచ్ఛ కోస ం, వెట్టి చాకిరీ విముక్తి కో స ం జరిగిన పోరాటంతో సం బంధం లే ని భారతీయ జనతా పార్టీ ఈరో జు ఉద్యమా న్ని త న సొంతం చేసుకోవాలని తీవ్రం గా ప్రయత్నిస్తుందని శ్రీనివాసరావు మండిపడ్డారు. తెలంగాణ వి మోచన కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడంలో బిఆర్ఎ స్, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేశాయని, తప్పకుండా అధికారిక ంగా నిర్వహించాలని సి పిఐ జి ల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి,జిల్లా సిపిఎం కార్యద ర్శి ప్రభాకర్ రెడ్డి అ న్నారు. తెలంగాణ సాయుధ రై తా ంగ పోరాట చరిత్రను నేటి తరానికి తెలపడం చారిత్రక అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆదరి శ్రీనివాస్, జిల్లా స హాయ కార్యదర్శి తోట భిక్షపతి,పరకాల మండల కార్యదర్శి దుప్పటి సాంబయ్య, సిపిఎం జిల్లా కా ర్యదర్శి వర్గ సభ్యు డు బొట్ల చక్రపాణి, సిపిఐ నా య కురాలు ఉమా, ఉభ య వామపక్ష పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్యే

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం, రూ.8 కోట్లతో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/కరీంనగర్ :** పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఉదయం ఆకలితో తరగతి గదులకు రాకుండా.. వారికి నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించి ఆకలిని తరిమి అక్షరానికి అండగా నిలవడమే స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. కరీంనగర్ మార్కెట్‌యార్డులో తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఇంప్లిమెంటేషన్ పార్ట్‌నర్‌గా కలిసి సుమారు రూ.8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన భారీ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి ప్రారంభించారు. మధ్యతరగతి కుటుంబాలకు, ముఖ్యంగా ఉదయమే ఉపాధి కోసం వెళ్లే తల్లిదండ్రులకు ఆర్థికంగా, సమయపరంగా ఉపశమనం కల్పిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు వంట, ఆహార నిర్వహణ బాధ్యతల నుంచి విముక్తి పొంది బోధనపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కరీంనగర్‌లో సుమారు రూ.8 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సెంట్రలైజ్డ్ కిచెన్‌కు రోజుకు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే సామర్థ్యం ఉందని మంత్రి తెలిపారు. 17 మండలాల్లోని 669 ప్రభుత్వ పాఠశాలలు, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఈ బ్రేక్‌ఫాస్ట్ సేవలు అందుతాయని చెప్పారు. మొత్తం 49,025 మంది విద్యార్థులు ప్రతిరోజూ ప్రయోజనం పొందుతారని వివరించారు. కరీంనగర్, హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాల విద్యార్థులకు ఈ కిచెన్ ద్వారా అల్పాహారం అందుతుందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా హుస్నాబాద్‌లో 16,544 మంది, మానకొండూర్‌లో 8,645 మంది, చొప్పదండిలో 7,481 మంది, కరీంనగర్‌లో 16,355 మంది విద్యార్థులు లబ్ధి పొందుతారని చెప్పారు. వాటి పనితీరును స్వయంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులకు ఒకే విధమైన నాణ్యతతో, పరిశుభ్రంగా అల్పాహారం అందించడమే కేంద్రీకృత వంటశాలల ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఆహార భద్రత, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఐఎస్‌ఓ స్థాయి ప్రమాణాలను పాటించేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. థర్మల్ ఇన్సులేటెడ్ వాహనాల ద్వారా పాఠశాలలకు సకాలంలో అల్పాహారం చేరవేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఇష్టమైన, సాధారణంగా ఇళ్లలో తినే ఆహార పదార్థాలతో మెనూ రూపొందించామని, మెనూ రూపకల్పనలో ఎన్ఐఎన్ సహకారం తీసుకున్నామని చెప్పారు. స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంలో ఇంప్లిమెంటేషన్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తున్న హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సీఎస్సార్ నిధుల కింద సంస్థకు సహకరిస్తోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించే కార్యక్రమంలో భాగస్వామిగా నిలిచినందుకు తెలంగాణ ప్రభుత్వం తరఫున ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి విజిలెన్స్ విచారణ పూర్తయిందని, కళాశాలలకు రావాల్సిన బకాయిలను విడుదల చేస్తున్నామని మంత్రి తెలిపారు.

### విద్యార్థులతో కలిసి అల్పాహారం

సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించి వారితో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. అనంతరం కిచెన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి వాటి పనితీరు, ఆహార తయారీ, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, డిఇఓ చైతన్య జైనీ, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కౌంటియా దాస స్వామీజీ, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.చారిత్రా

## హరిపురం గ్రామ బస్టాండ్ వద్ద నిలిచిన నీటి సమస్య పరిష్కారం




**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామ బస్టాండ్ వద్ద నిలువగా నిలిచిన నీటితో ప్రజలు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై 'ప్రజాపక్షం' దినపత్రికలో ఇటీవలే ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. సమస్య తీవ్రతను తెలియజేస్తూ వచ్చిన వార్తపై గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి సానుకూలంగా స్పందించారు. వార్త ప్రచురితమైన కొద్ది రోజులకే స్పందించిన సర్పంచ్ మెంగని సమత తిరుపతి, బస్టాండ్ ప్రాంతాన్ని పరిశీలించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. నీరు నిలిచే స్థలంలో తక్షణమే నూతన సీసీ రోడ్డును వేయించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. ఎన్నో ఏండ్లుగా ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు తొలగిపోయాయి. సర్పంచికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో కాలంగా వేధిస్తున్న రోడ్డు సమస్యను పరిష్కరించినందుకు గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతికి, అలాగే ప్రజా సమస్యను వెలుగులోకి తెచ్చి అధికారులను కదిలించిన 'ప్రజాపక్షం' పత్రిక యాజమాన్యానికి, మండల విలేకరికి గ్రామ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## పకడ్బందీగా రీ సర్వే పనులు

జిల్లా అదనపు కలెక్టర్ లత



**ప్రజాపక్షం/ఎండపల్లి :** రీ సర్వే పనులను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ లత అధికారులను ఆదేశించారు.బుధవారం వెల్గటూర్ మండలం లోని జగదేవ్ పేట్ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే, ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది,ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది,పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు.మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. నడికుడగ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్,ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

అభినందించిన 'ఆల్ఫోర్స్' అధినేత నరేందర్ రెడ్డి




**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఖోఖో పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక అయ్యారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు.బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో విద్యార్థులకు నిష్ణాతులైన అధ్యాపకులచే నిత్య శిక్షణ ఇస్తున్నామని దీంతో విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు.పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో జి. సాయి కీర్తన,పి.హర్షిత లిద్దరూ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. నేటి నుంచి హైదరాబాదులోని సరూర్ నగర్ స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం,తదితరులు పాల్గొన్నారు.


## గోదావరి పుష్కరాల పనులు పరిశీలన

అదనపు కలెక్టర్ రాజ గౌడ్



**ప్రజాపక్షం/ఎండపల్లి :** వెల్గటూర్ మండలం కోటిలింగాలలోని శ్రీ కోటేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ బుధవారం సందర్శించి, గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ఆలయ పరిసరాల్లో కొనసాగుతున్న అభివృద్ధి, మౌలిక వసతుల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ ప్రాంతంలో కొనసాగుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పుష్కర ఘాట్లు, విద్యుత్ స్తంభాలు,రహదారులు, పార్కింగ్ తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి పుష్కరాల సందర్భంగా పుణ్య స్నానాలకు రానున్న విఐపి, భక్తులకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయ అధికారులు ఉన్నారు.

## గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థినికి గోల్డ్ మెడల్



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** గతవారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం హైదరాబాద్ తెలంగాణ ఇంటర్ డిస్టిక్ కరాటే ఛాంపియన్షిప్ 2026 తెలంగాణ బిఎస్ఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలో పెద్దపెల్లి జిల్లా గాయత్రీ జూనియర్ కళాశాల ఏసిఇ గ్రూప్ చెందిన వెలుతురు నిహారిక గోల్డ్ మెడల్స్ సాధించి తన ప్రతిభ కనబరిచింది. అక్టోబర్ లో జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు స్థానం సంపాదించుకుంది ఈ సందర్భంగా గాయత్రీ కళాశాల యాజమాన్యం నిహారికను అభినందిస్తూ జాతీయ స్థాయిలో గోల్డ్ సాధించాలని కళాశాలకు మన జిల్లాకు గొప్ప పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అందుకు విద్యాసంస్థ తరఫున సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు.

## ప్రజలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

ఐహెచ్ఆర్‌సి స్టేట్ ప్రెసిడెంట్ అంజాద్ ఖాన్, సెక్రటరీ జమీల్ అహ్మద్

**ప్రజాపక్షం/సిద్దిపేట :** ప్రజలు తమకు ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఐహెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు అంజద్ ఖాన్, సెక్రటరీ జమీల్ అహ్మద్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రం లో ఐహెచ్ఆర్సీ జిల్లా కార్యాలయాన్ని సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఫరీదుద్దీన్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ప్రజలు ఉన్న హక్కులు, వారి బాధ్యతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తమన్నారు. జిల్లాలో ఎక్కడైన సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సమస్యను అధికారుల దృష్టికి తీసుకెల్లి సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తామన్నారు. కార్యలయం స్థాపించాడమే కాకుండా ప్రజా సేవకు ముందుంటేనే జీవితాలు సార్థకం అవుతాయాన్నారు. సమావేశం లో సభ్యులు అబ్రర్ హుస్సేన్, ఖమర్ పాషా, అమీర్, అదనాన్ పాషా, నహీద్, షకీల్ కమ్రాన్, హబీబ్, పాల్గొన్నారు.




## చారిత్రక 'బైరాన్‌పల్లి'ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** తెలంగాణ సాయుధ పోరాట స్మృతి చిహ్నాలు బైరాన్‌పల్లి గుండ్రాంపల్లి లాంటి పోరాటాల ఖిల్లాలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి, పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కోరారు. తెలంగాణ సాయుధ పోరాట 78వ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం బైరాన్‌పల్లి గ్రామ నెత్తుటి చరిత్రలో అమరులైన వీరులకు, అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ ఆద్వర్యంలో సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ , పార్టీ నాయకులతో పూల మాల వేసి నివాలు అర్పించారు.తెలంగాణ ఉద్యమకారులకు పోరాట స్ఫూర్తి బైరాన్‌పల్లి నెత్తుటి చరిత్ర అని, నిజాం నిరకుషత్వం ధన, మాన, ప్రాణ దోపిడీలను ఎదురించి 118 మంది ప్రాణాలొడ్డిన బైరాన్‌పల్లి పోరాట చరిత్రను భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లికించదగ్గ గొప్ప చారిత్రాత్మక చరిత్ర అని పేర్కోన్నారు. బైరాన్‌పల్లి చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఇందు కోసం గతంలో అనేక పర్యాయాలు జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభాపక్ష నేత చాడ వెంకట్‌రెడ్డి స్వయంగా లేటర్ల ద్వార కోరినట్లు గుర్తు చేశారు. ఇప్పటికైనా బైరాన్‌పల్లి గుండ్రాంపల్లి లాంటి పోరాటాల ఖిల్లాలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని అందె అశోక్ డిమాండ్ చేశారు. భారత దేశానికి పోరాటాలలో ఓనమాలు నేర్పింది సిపిఐ దని. నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం సాగి స్తూ ప్రతిక్షణం ప్రజలపక్షం వైపు సిపిఐ నిలుస్తుందని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కిష్టపురం లక్ష్మ న్‌లు అన్నారు. 1946 జులై 4న తోలి అమరుడు దొడ్డి కోమురయ్య నుం డి అనేక మంది యోదులు తమ ప్రాణాలను సైతం నిజాం పాలనపై చాట రేట తేల్చుకొవడానికే తెలంగాణ సాయుధ పోరాటం సాగించారని గుర్తె చేశా రు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు 4500 మంది నెలకొరిగారని 10 లక్షల ఎకరాలు భూములను పేదలకు పంచి, మూడువేల గ్రామాలను నిజాం కబంద హస్తాల నుండి విముక్తి చేసి ప్రజలకు స్వేచ్ఛ వాయువులను అంధించిన ఘనత కమ్యూనిస్టు పార్టీ సిపిఐదేనని వారు అన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, బైరాన్‌పల్లి శాఖ కార్యదర్శి ఆరుగొండ మల్లేష్, నర్సయ్య, ప్రేమ్ కుమార్, ధూల్మిట్ట మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహాచారి, ప్రజాసంఘాల నాయకులు, పలు నాయకులు, కార్యకర్తలు పాల్గోంన్నారు.

## 30లోగా డిజిటల్ పంటల సర్వే పూర్తి చేయాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో డిజిటల్ పంటల సర్వేను వేగవంతం చేసి,సెప్టెంబర్ 30లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో డిజిటల్ పంటల సర్వేపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న డిజిటల్ పంటల సర్వే పురోగతి, రైతుల సాగు వివరాల ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డిజిటల్ పంటల సర్వేను నిర్వహించాలని సూచించారు. ప్రతి రైతు సాగు చేస్తున్న పంట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సెప్టెంబర్ 30లోగా పూర్తిచేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.సన్న రకం ధాన్యం సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం అందించే బోనస్ పొందేందుకు డిజిటల్ పంటల సర్వే వివరాలు కీలకమని తెలిపారు. డిజిటల్ పంటల సర్వే పూర్తికాకపోవడం వల్ల సన్న రకం ధాన్యం సాగు చేస్తున్న ఏ ఒక్క రైతు కూడా బోనస్ కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రైతుకు సంబంధించిన పంట వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా పర్యవేక్షించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో ఏఈఓలు, వ్యవసాయ అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ డిజిటల్ పంటల సర్వేను నిర్వహించాలని ఆదేశించారు. రైతుల నుంచి అవసరమైన వివరాలను సేకరించి, సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మండలాల వారీగా సర్వే పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా జాప్యం ఉంటే వెంటనే గుర్తించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎంపిక చేయబడిన వాలంటీర్లను పర్యవేక్షిస్తూ,ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా డిజిటల్ పంటల సర్వేను పూర్తి చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.

## గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి

జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** గిరిజనుల సంక్షేమం,మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లో కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో సిఫారసులకు తావులేకుండా అర్హులైన ఎస్‌టి కుటుంబాలకు ఇళ్లు ఇవ్వాలన్నారు. 7.9 లక్షల జనాభాలో 12 వేల మంది ఎస్‌టిలు ఉన్నారని, ఎరుకల, లంబాడా సామాజిక వర్గాల వారని తెలిపారు. ఎస్‌టిలకు 204 ఇళ్లు మంజూరు కాగా 46 పూర్తయ్యాయన్నారు. నంది మేడారం గ్రామంలో 2,310 ఇళ్లకు పీఎం సూర్య ఘర్ కింద సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఎస్‌టి కమిషన్ డైరెక్టర్ పి.కళ్యాణ్ రెడ్డి, అదనపు కలెక్టర్లు గిరిజన అభివృద్ధి అధికారి సంగీత,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి పేర్కొన్నారు.పట్టణంలోని 22, 23, 24వ వార్డులను మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ సందర్శించి, ఆయా వార్డుల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.వార్డుల్లో రోడ్లు, వీధుల పరిశుభ్రతతో పాటు ఇంటింటి చెత్త సేకరణ కార్మికుల పని తీరును చైర్‌పర్సన్ పరిశీలించారు. చెత్త సేకరణ ప్రతి ఇంటి నుంచి క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ప్రజలకు పరిశుభ్రమైన,ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత అని, ప్రతి వార్డులో పారిశుధ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, పారిశుధ్య కార్మికులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ పట్టణ పరిశుభ్రతకు మరింత కృషి చేయాలి అని చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు.కమిషనర్ సత్య ప్రణవ్, మానపురి పవిత్ర మహేష్,లక్ష్మి వార్డు అధికారులు, జవాన్లు సిబ్బంది ఉన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

యూనియన్ జిల్లా.. ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మ ణ్






**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న జూన్, జూలై, ఆగస్టు బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మ ణ్ డిమాండ్ చేశారు. సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులకు రూ.10 వేలు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వంట కార్మికులను రాజకీయ మరే ఇతర కారణాలతో తొలగించవద్దని, ప్రతి విద్యార్థికి 25 రూపాయల మెస్ ఛార్జీలు చెల్లించి, కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, బాలరాజు, లక్ష్మి , జుబేదా, మమత, నరసవ్వ, బాలమణి, రేణుక, పద్మ, మల్లయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

**జగిత్యాల :** సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం రద్దు చేయాలని మధ్యాహ్న భోజన జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న మహేష్ డిమాండ్ చేశారు. సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతో విద్యార్థుల భోజన పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించవద్దని డిమాండ్ చేస్తూ జగిత్యాల కలెక్టరేట్ ఎదుట రాష్ట్ర వ్యాప్త నిరసన దీక్ష కార్యక్రమాన్ని మధ్యాన్నం భోజన పథకం జగిత్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. జూన్ ,జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన పెం డింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు.డిమాండ్లు నెరవేరని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.ముక్రం,సరస్వతి,పద్మశారద, శీను, హనుమంతు,కవిత,రాద,పాల్గొన్నారు.

## భూ భారతి రీ-సర్వేకు పైలట్ ప్రాజెక్టుగా గిరాయిపల్లి గ్రామం

రైతులకు అవగాహన కల్పించిన రెవెన్యూ అధికారులు



**ప్రజాపక్షం/కొండపాక:** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం గిరాయిపల్లి గ్రామాన్ని భూ భారతి రీసర్వేకు పైలట్ ప్రాజెక్టుగా రెవెన్యూ అధికారులు ఎంపిక చేశారు.జిల్లా ఏడీఏ సుదర్శన్ ముఖ్యఅతిథిగా హాజరై తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డితో కలిసి రీసర్వే విధానాన్ని రైతులకు వివరించారు. అధికారులు మాట్లాడుతూ, రీసర్వేలో ముందుగా గ్రామ సరిహద్దులు, చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను గుర్తించి, అనంతరం పట్టా భూముల హద్దులను నిర్ణయించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి రైతుకు ఎల్‌పీఎం (ల్యాండ్ పార్సల్ నంబర్), భూధార్ నంబర్ కేటాయించడంతో పాటు ఒకే భూమికి సంబంధించిన అన్ని వివరాలను ఒకచోట చేర్చి, భూమి నాలుగు వైపుల హద్దులను ఖచ్చితంగా కొలిచి నమోదు చేస్తామని చెప్పారు. గిరాయిపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం పట్ల సర్పంచ్ కాసపురం సంజీవరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.రీసర్వే కోసం గ్రామానికి వచ్చే అధికారులకు గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని, రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ గిరాయిపల్లిని భూ సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. మండల ఆర్ఐ రామరాజు, జీపీఓ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి స్నేహప్రియ, ఏఈఓ సుస్మిత, వివిధ శాఖల అధికారులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూరగాయల సాగుతో అధిక దిగుబడి

జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి మండలంలోని వివిధ కూరగాయల సాగు క్షేత్రాలను జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ బుధవారం రోజున సందర్శించి, కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులు, అ ధిక దిగుబడులు, ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న వివిధ రాయితీ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు.కూరగాయల సాగులో ఆధార కర్ర ల ఏర్పాటుకు ఉద్యాన శాఖ ద్వారా హెక్టారుకు రూ.10,000 వరకు రా యితీ, శాశ్వత పందిళ్ల నిర్మాణానికి హెక్టారుకు రూ.1.00 లక్ష వరకు రా యితీ అందిస్తున్నట్లు తెలిపారు.మల్చింగ్ షీట్‌కు హెక్టారుకు రూ.20,000 వరకు రాయితీతో పాటు టమాటా,మిరప,వంకాయ, క్యాబేజీ,కాలీఫ్లవర్, క్యాప్సికమ్ తదితర కూరగాయల నాణ్యమైన నాట్లను ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. పంటల అంతర కృషి పనుల కోసం మినీ ట్రాక్టర్లు, పవర్ స్ప్రేయర్లు వంటి వ్యవసాయ యంత్రాలను 50 శాతం రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు.

ఫారం-6

(ప్రాథమిక ప్రకటన)

(తెలంగాణ సవరణ చట్టం 2016 లోని చాప్టర్ III ఎ లోని 10 ఎ అనుసరించి) (చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు) (నిబంధన 6/12 చూడుము)

**తెలంగాణ ప్రభుత్వం**
**రెవిన్యూ (భూసేకరణ) శాఖ**

గెజిట్ నెం. 35/2026 — తేదీ: 11.09.2026

జిల్లా కలెక్టర్ యదాద్రి భువనగిరి
ఫైల్ నెం. G/2665/2026 — తేదీ: 09.09.2026

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (L.A)
యదాద్రి భువనగిరి ఫైల్ నెం. B/41/2026, — తేదీ: 09.09.2026

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువన గిరి జిల్లా చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామములో విస్తీర్ణం ఎ. **5.25 గుంటల** భూమి ప్రజా ప్రయోజనార్థం పిల్లాయిపల్లి కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం. 108, I &CAD(LA.R&R/A2) Department, Date: 31.10.2017 ద్వారా పిల్లాయిపల్లి కాలువ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాది కల్పన పారదర్శకత మరియు) - న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం 2013 లోని చాప్టర్-11 (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు చాప్టర్-III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

ఇట్టి పునరావాసం మరియు పునరుపాది కల్పనకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), యాదాద్రి భువనగిరి గారిని కార్యనిర్వాహకునిగా (అడ్మినిస్ట్రేటర్) గా నియమించనైనది.

కావున, పైన తెలిపిన పిల్లాయిపల్లి కాలువ నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామములో విస్తీర్ణం ఎ. **5.25 గుంటల** భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

**జిల్లా: యాదాద్రి భువనగిరి మండలం: చౌటుప్పల్ గ్రామం: చిన్న కొండూరు**

| క్ర. సం. | సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు | తండ్రి / భర్త పేరు | అనుభవదారు పేరు | తండ్రి / భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | చెట్లు / కట్టడములు | ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1111 పట్టా / ఖుష్కీ 0.04 | మర్రి మహేందర్ రెడ్డి | రాంరెడ్డి | మర్రి మహేందర్ రెడ్డి | రాంరెడ్డి | 0-02 | – | – |
| | | రామిడి మల్లారెడ్డి | ఎల్లారెడ్డి | | | | | |
| | | రామిడి జంగారెడ్డి | వీరారెడ్డి | | | | | |
| | | బి సుగున్ | బొడ్డుల రామ్ మూర్తి | | | | | |
| | | నిమ్మల చంద్రారెడ్డి | బుచ్చిరెడ్డి | | | | | |
| | | గూడూరు వెంకట్ రెడ్డి | నర్సిరెడ్డి | | | | | |
| | | గూడూరు యాదిరెడ్డి | బుచ్చి రెడ్డి | సరి భూపాల్ రెడ్డి | నర్సిరెడి | 0-02 | – | – |
| | | రామిడి మల్లారెడ్డి | సత్తిరెడ్డి | | | | | |
| | | గూడూరు తిరుమల్ రెడ్డి | నర్సిరెడ్డి | | | | | |
| | | రామిడి మల్లారెడ్డి | సత్తిరెడ్డి | | | | | |
| | | గూడూరు లక్ష్మారెడ్డి | బుచ్చిరెడ్డి | | | | | |
| | | తీగల ఎల్లారెడ్డి | రాంరెడ్డి | | | | | |
| 2 | 1109 పట్టా / ఖుష్కీ 0.09 | మర్రి మహేందర్ రెడ్డి | రాంరెడ్డి | మర్రి మహేందర్ రెడ్డి | రాంరెడ్డి | 0-0450 | – | – |
| | | మర్రి వైదేహి | మహేందర్ రెడ్డి | సరి భూపాల్ రెడ్డి | నర్సిరెడ్డి | 0-03 | – | – |
| | | | | సరి జగన్ రెడ్డి | నర్సిరెడ్డి | 0-0150 | – | – |
| 3 | 1110 పట్టా / ఖుష్కీ 0.01 | మర్రి వైదేహి | మహేందర్ రెడ్డి | సరి జగన్ రెడ్డి | నర్సిరెడ్డి | 0-0050 | – | – |
| | | మర్రి మహేందర్ రెడ్డి | రాంరెడ్డి | మర్రి మహేందర్ రెడ్డి | రాంరెడ్డి | 0-0050 | – | – |
| 4 | 1108 పట్టా / ఖుష్కీ 0.1050 | బక్క బుచ్చయ్య | రామయ్య | బక్క బుచ్చయ్య | రామయ్య | 00-0550 | – | – |
| | | | | మర్రి శ్యామ్ సుందర్ రెడ్డి | | 00-0250 | – | – |
| | | | | మర్రి మహేందర్ రెడ్డి | రాంరెడ్డి | 00-0250 | – | – |
| 5 | 1105 పట్టా / ఖుష్కీ 0.0650 | చాకలి రామయ్య | మైసయ్య | చాకలి రామయ్య | మైసయ్య | 00-0650 | – | – |
| | | చాకలి జగ్గయ్య | సాయిలు | చాకలి జగ్గయ్య | సాయిలు | | | |
| | | చాకలి గోపయ్య | గోపయ్య | చాకలి గోపయ్య | గోపయ్య | | | |
| | | చాకలి చిలుకయ్య | లచ్చయ్య | చాకలి చిలుకయ్య | లచ్చయ్య | | | |
| 6 | 1104 పట్టా / ఖుష్కీ 0.03 | దేవరపల్లి రవీందర్ రెడ్డి | లక్ష్మా రెడ్డి | దేవరపల్లి రవీందర్ రెడ్డి | లక్ష్మా రెడ్డి | 00-03 | – | – |
| 7 | 1102 పట్టా / ఖుష్కీ 0.07 | దేవరపల్లి రవీందర్ రెడ్డి | లక్ష్మా రెడ్డి | దేవరపల్లి రవీందర్రెడ్డి | లక్ష్మా రెడ్డి | 00-0250 | – | – |
| | | దేవరపల్లి బుచ్చిరెడ్డి | సత్తి రెడ్డి | దేవరపల్లి బుచ్చిరెడ్డి | సత్తి రెడ్డి | 00-01 | – | – |
| | | దేవరకొండ పద్మయ్య | యల్లయ్య | దొంతర బోయిన దశరథ | - | 00-01 | – | – |
| | | దేవరకొండ పెంటయ్య | బ్రహ్మయ్య | | | | | |
| | | దేవరపల్లి గోవేర్దన్ రెడ్డి | గంగారెడ్డి | దొంతర బోయిన యాదయ్య | - | 00-01 | – | – |
| | | పిసాటి సత్తమ్మ | పాండు రెడ్డి | | | | | |
| | | సూరి జగన్ రెడ్డి | నర్సిరెడ్డి | | | | | |
| | | సూరి భూపాల్ రెడ్డి | నర్సిరెడ్డి | గుర్తించ బడలేదు | గుర్తించ బడలేదు | 00-0150 | – | – |
| | | సూరి మోహన్ రెడ్డి | వెంకట్ రెడ్డి | | | | | |
| | | సూరి యాదిరెడ్డి | వెంకట్ రెడ్డి | | | | | |
| 8 | పట్టా / ఖుష్కీ 0.01 | దేవరపల్లి రవీందర్ రెడ్డి | లక్ష్మారెడ్డి | దేవరపల్లి రవీందర్ రెడ్డి | లక్ష్మారెడ్డి | 0-01 | – | – |
| 9 | 1098 పట్టా / ఖుష్కీ 0.0625 0 | దొంతర బోయిన మల్లయ్య | సర్వయ్య | గుర్తించ బడలేదు | గుర్తించ బడలేదు | 00-0150 | – | – |
| | | | | పలుసం రాములు | | 00-0050 | – | – |
| | | | | దొంతర బోయిన రామయ్య | సర్వ య్య | 00-0050 | – | – |
| 10 | 1097 పట్టా / ఖుష్కీ 0.0250 | దొంతర బోయిన సర్వయ్య | ఎల్లయ్య | గుర్తించబడ లేదు | గుర్తించ బడ లేదు | 00-0250 | – | – |
| | | దొంతర బోయిన వెంకయ్య | గోపయ్య | | | | | |
| | | దొంతర బోయిన వెంకటేశం | రామయ్య | | | | | |
| | | సామ నిర్మల | సామ యాదిరెడ్డి | | | | | |
| | | దేవరపల్లి రామ చంద్రారెడ్డి | సత్తిరెడ్డి | | | | | |
| | | దేవరపల్లి ఉమ | దేవరపల్లి యాదిరెడ్డి | | | | | |
| | | దొంతర బోయిన రామయ్య | సర్వయ్య | | | | | |
| | | దేవరపల్లి రవీందర్ రెడ్డి | లక్ష్మా రెడ్డి | | | | | |
| | | దొరబోయిన రామచంద్రం | రామయ్య | | | | | |
| | | దేవరపల్లి అలివేలు | బాల్ రెడ్డి | | | | | |
| | | దేవరకొండ శంకరయ్య | పుల్లయ్య | | | | | |
| | | దొంతర బోయిన యాదయ్య | మల్లయ్య | | | | | |
| | | దొంతర బోయిన దశరథ | గోపయ్య | | | | | |
| | | దేవరకొండ రాఘవయ్య | పుల్లయ్య | | | | | |
| | | దొంతర బోయిన నర్సింహ్మా | మల్లయ్య | | | | | |
| 11 | 1099 పట్టా / ఖుష్కీ 0.06 | దొంతర బోయిన వెంకటేశం | రామయ్య | పలుసం రాములు | - | 00-0150 | – | – |
| | | దొంతర బోయిన సర్వయ్య | ఎల్లయ్య | దొంతరబోయిన యాదయ్య | మల్లయ్య | 00-01 | – | – |
| | | దొంతర బోయిన రామచంద్రం | రామయ్య | దొంతరబోయిన వెంకయ్య | గోపయ్య | 00-01 | – | – |
| | | దొంతర బోయిన లక్ష్మ య్య | యల్లయ్య | దొంతరబోయిన దశరథ | గోపయ్య | 00-01 | – | – |
| | | దొంతర బోయిన యాదయ్య | మల్లయ్య | దొంతర బోయిన రామయ్య | సర్వయ్య | 00-0150 | – | – |
| | | దొంతర బోయిన వెంకయ్య | గోపయ్య | | | | | |
| | | దొంతర బోయిన దశరథ | గోపయ్య | | | | | |
| | | దొంతర బోయిన రామయ్య | సర్వయ్య | | | | | |
| 12 | 1100 పట్టా / ఖుష్కీ 0.0150 | దొంతర బోయిన దశరథ | గోపయ్య | దొంతరబోయిన దశరద | గోపయ్య | 00-005 | – | – |
| | | దొంతర బోయిన యాదయ్య | మల్లయ్య | దొంతరబోయిన యాదయ్య | మల్లయ్య | 00-005 | – | – |
| | | దొంతర బోయిన వెంకయ్య | గోపయ్య | దొంతరబోయిన వెంకయ్య | గోపయ్య | 00-005 | – | – |
| 13 | 1084 పట్టా / ఖుష్కీ 0.0150 | దేవరకొండ విజయలక్ష్మి భర్త శంకర చారి | దేవరకొండ శంకరా చారి | దేవరకొండ సత్యనారాయణ | నర్సింహా | 0-0150 | – | – |
| | | దేవరకొండ వీరయ్యాచారి | వీరాచారి | | | | | |
| | | దేవరకొండ రాము | వీరాచారి | | | | | |
| | | పల్సం కమలమ్మ | జెన్నయ్య | | | | | |
| | | పల్సం అనసూయ | మల్లేశం | | | | | |
| | | పల్సం రాజు | జెన్నయ్య | | | | | |
| | | దేవరకొండ విష్ణుయ్య | ఎల్లయ్య | | | | | |
| | | దేవరకొండ సుధాకర్ | శివ రాములు | | | | | |
| | | పలుసం మల్లయ్య | అప్పయ్య | | | | | |
| 14 | 1083 పట్టా / ఖుష్కీ 0.10 | దేవరకొండ సత్య నారాయణ | నర్సింహ | దేవరకొండ సత్యనారాయణ | నర్సింహ | 00-0450 | – | – |
| | | దేవరకొండ నర్సింహ్మా | రామ స్వామి | | | | | |
| | | దేవరకొండ సుదాకర్ | శివ రాములు | | | | | |
| | | దెవరకొండ విశ్వనాధం | శరభయ్య | సుధాకర్ | నర సింహ | 00-04 | – | – |
| | | దేవరకొండ నర్సింహ్మా | శరభయ్య | | | | | |
| | | దేవరకొండ వీరయ్య | చంద్రయ్య | | | | | |
| | | దేవరకొండ వీరయ్యాచారి | వీరాచారి | | | | | |
| | | దేవరకొండ విష్ణుయ్య | ఎల్లయ్య | దేవరకొండ విష్ణుయ్య | ఎల్లయ్య | 00-0150 | – | – |
| 15 | 1082 పట్టా / ఖుష్కీ 0.0950 | దేవరకొండ విష్ణుయ్య | ఎల్లయ్య | దేవరకొండ విష్ణుయ్య | ఎల్లయ్య | 00-04 | – | – |
| | | దేవరకొండ విజయలక్ష్మి | శంకర చారి | దేవరకొండ విజయలక్ష్మి | శంకర చారి | 00-02750 | – | – |
| | | దేవరకొండ సత్య నారాయణ | నర్సింహా | దేవరకొండ యల్లయ్య | - | 00-02750 | – | – |
| | | దేవరకొండ వీరయ్య | చంద్రయ్య | | | | | |
| | | దేవరకొండ వీరయ్యాచారి | వీరాచారి | | | | | |
| | | దేవరకొండ నర్సింహ్మా | రామస్వామి | | | | | |
| 16 | 1081 పట్టా / ఖుష్కీ 0.0650 | దేవరకొండ విష్ణుయ్య | ఎల్లయ్య | దేవరకొండ విష్ణుయ్య | ఎల్లయ్య | 0-0650 | – | – |
| 17 | 1079 పట్టా / ఖుష్కీ 0.01 | దేవరకొండ విశ్వనాదం | శరభయ్య | పారాపల్లి బాల లింగం | - | 0-0150 | – | – |
| | | | | దేవరకొండ నర్సింహా చారి | వీరా చారి | 0-0075 | – | – |
| | | దేవరకొండ నర్సింహ్మా | శరభయ్య | దేవరకొండ రమేష్ | వీరా చారి | 0-0075 | – | – |
| 18 | 1078 పట్టా / ఖుష్కీ 0.0150 | దేవరకొండ బిక్షపతి | కనకయ్య | పారాపల్లి బాల లింగం | - | 0-005 | – | – |
| | | పారెపల్లి లక్ష్మి నర్సమ్మ | బాల్ లింగం | | | | | |
| | | దేవరకోండ కుమార చారి | దేవరకొండ వీరయ్య | దేవరకొండ బ్రహ్మాచారి | బుచ్చి రాములు | 0-0025 | – | – |
| | | దేవరకొండ రామచంద్రం | దేవరకొండ వీరయ్య | దేవరకొండ నరేందర్ | బుచ్చి రాములు | 0-0025 | – | – |
| | | దేవరకొండ రాములమ్మ | దేవరకొండ బ్రహ్మాచారి | దేవరకొండ వీరాచారి | వెంక య్య | 0-0025 | – | – |
| | | దేవరకోండ నర్సింహ్మా | పాపయ్య | దేవరకొండ పద్మాచారి | వెంక య్య | 0-00250 | – | – |
| 19 | 1073 పట్టా / ఖుష్కీ 0.0450 | దేవరకొండ కళమ్మ | వీరాచారి | దేవరకొండ కళమ్మ | వీరా చారి | 00-01 | – | – |
| | | దేవరకొండ విష్ణుయ్య | ఎల్లయ్య | దేవరకొండ విష్ణుయ్య | ఎల్లయ్య | 00-01 | – | – |
| | | భీమగొని రమణమ్మ | శ్రీరాములు | నరసింహ చారి | చెరువ య్య | 00-01 | – | – |
| | | అనుగు నిర్మల | అనుగు నర్సిరెడ్డి | | | | | |
| | | దేవరకొండ వీరయ్య | రంగయ్య | బాల లింగం | రాజ య్య | 00-0150 | – | – |
| 20 | 1070 పట్టా / ఖుష్కీ 0.11 | పారాపల్లి లక్ష్మి నర్సమ్మ | బాల లింగం | పారాపల్లి లక్ష్మి నర్సమ్మ | బాల లింగం | 00-05 | – | – |
| | | పులిమామిడి శ్రీలత | నర్సింహ | పులిమామిడి శ్రీలత | నర్సిం హ | 00-03 | – | – |
| | | శ్రీరామోజు వసంత | విష్ణు చారి | శ్రీరామోజు వసంత | విష్ణు చారి | 00-03 | – | – |
| 21 | 1069 పట్టా / ఖుష్కీ 0.07 | అనుగు నిర్మల | నర్సిరెడ్డి | అనుగు నిర్మల | నర్సిరెడ్డి | 00-0350 | – | – |
| | | దేవరకొండ సత్యనారాయన చారి | లక్ష్మీ నర్సయ్య | శ్రీరామోజు విష్ణుచారి | విష్ణు చారి | 00-0350 | – | – |
| | | దేవరకొండ శ్రీనివాస చారి | లక్ష్మీ నరసింహ | | | | | |
| 22 | 1067 పట్టా / ఖుష్కీ 0.03 | శ్రీ రామోజు వసంత | విష్ణు చారి | శ్రీ రామోజు వసంత | సాయి లు | 00-03 | – | – |
| 23 | 1256 పట్టా / ఖుష్కీ 0.11 | పలుసం మల్లయ్య | అప్పయ్య | పలుసం అచ్చయ్య | - | 00-02 | – | – |
| | | పలుసం నర్సింహ్మా | పల్సం ముత్యాలు | పలుసం జంగయ్య | - | 00-02 | – | – |
| | | పలుసం మల్లేషం | పల్సం ముత్యాలు | పలుసం యాదయ్య | - | 00-02 | – | – |
| | | కాటేపల్లి సత్తమ్మ | కాటెపల్లి నర్సింహ | | | | | |
| | | పలుసం లక్ష్మ మ్మ | శ్రీరాములు | కాటేపల్లి యాదయ్య | - | 00-0250 | – | – |
| | | పల్సం కమలమ్మ | జెన్నయ్య | | | | | |
| | | పలుసం వెంకటేష్ | ఏల్సం ముత్యాలు | కాటిపల్లి జంగయ్య | - | 00-0250 | – | – |
| | | పల్సం ఉశయ్య | అచ్చయ్య | | | | | |
| 24 | 1294 పట్టా / ఖుష్కీ 0.12 | యెడ్ల పద్మారెడ్డి | మల్లారెడ్డి | గుండె బోయిన మల్లయ్య | సాయి లు | 00-12 | – | – |
| | | ఎలిమినేటి ప్రభావతి | బుచ్చి రెడ్డి | | | | | |
| | | ఎలిమినేటి బుచ్చిరెడ్డి | చిన్న యాదిరెడ్డి | | | | | |
| | | జక్కి దీపిక | J దినేనదర్ రెడ్డి | | | | | |
| | | గుండె బోయిన రాజు | మల్లేశం | | | | | |
| | | ఎడ్ల ముత్యం రెడ్డి | మల్లారెడ్డి | | | | | |
| 25 | 1287 పట్టా / ఖుష్కీ 2.10 | గుండె బోయిన మల్లయ్య | చిన్న సాయిలు | గుండె బోయిన మల్లయ్య | సాయి లు | 00-12 | – | – |
| | | జక్కిడి మల్లారెడ్డి | పాపిరెడ్డి | జక్కిడి మల్లారెడ్డి | పాపిరెడ్డి | 00-0575 | – | – |
| | | జక్కిడి కలమ్మ | బుచ్చి రెడ్డి | జక్కిడి కలమ్మ | బుచ్చిరెడ్డి | 00-0575 | – | – |
| | | జక్కిడి యశోద | మల్లారెడ్డి | జక్కిడి యశోద | మల్లారెడ్డి | 00-0575 | – | – |
| | | కొడె రాములు | బీరయ్య | కొడె రాములు | బీరయ్య | 00-05 | – | – |
| | | ఉదరి ఆండాలు | సుక్కయ్య | ఉదరి ఆండాలు | వెంకయ్య | 00-05 | – | – |
| | | ఉదరి యాదయ్య | వెంకయ్య | ఉదరి యాదయ్య | చంద్ర య్య | 00-03 | – | – |
| | | ఉదరి సత్తయ్య | చంద్రయ్య | ఉదరి సత్తయ్య | చంద్రయ్య | 00-025 | – | – |
| | | ఉదరి కిష్టయ్య | చంద్రయ్య | ఉదరి కిష్టయ్య | రాజయ్య | 00-02 | – | – |
| | | ఉదరి ముత్తయ్య | రాజయ్య | ఉదరి ముత్తయ్య | రాజయ్య | 00-025 | – | – |
| | | ఉదరి యాదయ్య | రాజయ్య | ఉదరి యాదయ్య | రాజయ్య | 00-025 | – | – |
| | | పలుసం యాదయ్య | రాజయ్య | పలుసం యాదయ్య | రాజయ్య | 00-0175 | – | – |
| | | కాటేపల్లి యాదయ్య | రాజయ్య | కాటేపల్లి యాదయ్య | రాజయ్య | 00-0175 | – | – |
| | | కాటేపల్లి జంగయ్య | సత్తయ్య | కాటేపల్లి జంగయ్య | సత్తయ్య | 00-0175 | – | – |
| | | పారేపల్లి బాలలింగం | రాజయ్య | పారేపల్లి బాల లింగం | రాజయ్య | 00-07 | – | – |
| | | సజీవ సీతయ్య | సంజీవ మల్లయ్య | యెష బోయిన కిష్టయ్య | బుచ్చ య్య | 00-07 | – | – |
| | | సంజీవ యాదయ్య | గండయ్య | బత్తుల యాదయ్య | బంగారి | 00-045 | – | – |
| | | సంజీవ అంజమ్మ | పాపయ్య | పలుసం అచ్చయ్య | | 00-0175 | – | – |
| | | సామ నిర్మల | సామ యాదిరెడ్డి | పలుసం జంగయ్య | | 00-0175 | – | – |
| | | తోట ఇస్తారి | వెంకయ్య | దేవరకొండ పద్మాచారి | వెంకయ్య | 00-04 | – | – |
| | | చెక్క గాలమ్మ | చంద్రయ్య | శ్రీ రామోజు వసంత | విష్ణు చారి | 0.03 | – | – |
| | | కాయితి యాదయ్య | కాయితి మల్లయ్య | | | | | |
| | | కాయితి జంగయ్య | కాయితి మల్లయ్య | | | | | |
| | | కాయిల్ మద్దు | వెంకటేష్ | | | | | |
| | | కాటపల్లి అశోక్ | సత్తెయ్య | | | | | |
| | | సజీవ దశరధ | నర్సింహా | | | | | |
| | | పలుసం లింగయ్య | ఎల్లయ్య | | | | | |
| | | చిలుముల అనసూయ | పద్మారెడ్డి | | | | | |
| | | చిలుముల అండాలు | నర్సిరెడ్డి | | | | | |
| | | సంజీవ లక్ష్మ మ్మ | మల్లయ్య | | | | | |
| | | పారమల్ల లక్ష్మ య్య | నర్సయ్య | | | | | |
| | | పూసలి యాదయ్య | బంగార య్య | | | | | |
| | | గుండె బోయిన రాజు | మల్లేశం | | | | | |
| | | పోలెబోయిన ఎల్లమ్మ | నర్సింహ్మా | | | | | |
| | | అంకురి మల్లయ్య | సాయిలు | | | | | |
| | | అంకురి వెంకట్ | సాయిలు | | | | | |
| | | ఉదరి యాదమ్మ | కిష్టయ్య | | | | | |
| | | గుండెబోయిన సత్తమ్మ | లక్ష్మ య్య | | | | | |
| | | సంజీవ పద్మ | బుచ్చయ్య | | | | | |
| | | పలుసం ఎట్టయ్య | బాలయ్య | | | | | |
| | | అంకూరి యాదయ్య | సాయిలు | | | | | |
| | | సంజీవ నర్సయ్య | మైసయ్య | | | | | |
| | | సంజీవ రమేష్ | గండయ్య | | | | | |
| | | కాటెపల్లి నర్సింహా | సత్తయ్య | | | | | |
| | | కాటెపల్లి కమలమ్మ | సత్తయ్య | | | | | |
| | | సంజీవ అంజమ్మ | పాపయ్య | | | | | |
| | | సంజీవ కిష్టమ్మ | భీమయ్య | | | | | |
| | | బత్తుల గోపమ్మ | రామస్వామి | | | | | |
| | | సంజీవ లక్ష్మ య్య | గండయ్య | | | | | |
| | | తోట యెల్లయ్య | వీరయ్య | | | | | |
| | | తోట లింగస్వామి | చంద్రయ్య | | | | | |
| | | సంజీవ ముత్యయ్య | లక్ష్మ య్య | | | | | |
| | | గుండెబోయిన సత్తమ్మ | రాములు | | | | | |
| | | పలుసం యాదయ్య | రాములు | | | | | |
| | | పలుసం వెంకటేశం | పాపిరెడ్డి | | | | | |
| | | ఒక్కిడి రామచంద్రారెడ్డి | బుచ్చయ్య | | | | | |
| | | పుసలి బుచ్చయ్య | సాయిలు | | | | | |
| | | అంకురి నర్సయ్య | | | | | | |
| | | | | | మొత్తం | 5-25 | | |

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపన ( తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) పారదర్శకత మరియు పరిహారాన్ని కొరకు హక్కు చట్టం ద్వారా సవరించబడిన విధముగా భూసేకరణ పునరావాస మరియు పునస్థాపన (తెలంగాణ సవరణ) చట్టం 2013 (కేంద్ర చట్టం 30/2013)లో సక్రమ పరిహారం మరియు పారదర్శకత హక్కు యొక్క సెక్షన్ 11 (1) యొక్క నిబంధనల క్రింద ఇందుకు సంబంధించిన వారందరికి ఈ ప్రకటన చేయబడినది.

భూమి యొక్క ప్లాన్ జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే.), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో ఏదైనా పని దినములలో పరిశీలించు కొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు సరియైన ప్రభుత్వము సదరు చట్టం యొక్క సెక్షన్ 12 లో తెలిపిన మరియు నిర్దేశిత విధంగా వారి పనిని సరిగా చేపట్టుట కొరకు అవసరమైన అన్నీ ఇతర చట్టాలను చేయుటకు & భూమి లోనికి ప్రవేశించుటకు మరియు సరిగా చేయుటకు యేదేని భూమి యొక్క ఎత్తు పల్లాలు తీసుకొనుటకు సబ్ సాయిల్ త్రవ్వుటకు లేదా బోర్ వేయుటకు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే.) ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా అధికారి మరియు అతని సిబ్బందికి పై చట్టం ద్వారా అధికారం సంక్రమించనైనది.

సెక్షన్ 11(4) క్రింద కలెక్టర్ యొక్క ముందస్తు ఆమోదాలు లేకుండా లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి యొక్క ఏదేని లావాదేవీలు అనగా అమ్మకాలు / కొనుగోలు మొదలైనవి లేదా అటువంటి భూములపై ఏవేని రుణభారములు సృష్టించుటకు కారణమగుట లేదా ఏదేని లావాదేవీ ఏ వ్యక్తి చేయరాదు.

పరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా పరిష్కారం కొరకు ఆసక్తి /ప్రభావితమయే వ్యక్తులందరి నుండి క్లెయింలు మరియు సేకరణకు అభ్యంతరాలు ఏమైనా ఉంటే భూమిలో ఆసక్తి గల వ్యక్తులు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు ప్రకారం ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 60 (అరువది) రోజుల లోపల భూమిలో ఆసక్తి గల వ్యక్తులచే జిల్లా కలెక్టరు/అధీకృత సమక్షములో సమర్పించవచ్చు.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే.), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా

సం/- అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి

సం/- జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి

DIPR RO NO. 878/LA/PP/Advt/Pub/2026-27

# ప్రజా వ్యతిరేక నిర్ణయం

**• యుపిఐ చార్జీలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ప్రతిపక్ష ఎంపిల ఆందోళన**



**న్యూఢిల్లీ :** యుపిఐ లావాదేవీలపై రుసుములు విధిందునకు సంబంధించి మోదీ సర్కార్‌పై ప్రతిపక్ష ఎంపిలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన యుపిఐ చెల్లింపులపై వ్యాపారులకు రుసుము విధించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిపక్ష ఎంపిలు 'ప్రజా వ్యతిరేక' చర్యగా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని పేర్కొంటూ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో వారు ఈ అంశాన్ని లేవనెత్తారు. 2026–27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 7.8 శాతంగా నమోదైన జిడిపి వృద్ధి రేటును లెక్కించడానికి అనుసరించిన విధానంపై కూడా కమిటీ సమావేశంలో కొందరు ప్రతిపక్ష ఎంపిలు ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు ఎంపిలు ఈ అంశాన్ని సమావేశంలో లేవనెత్తారని, కమిటీ తదుపరి సమావేశంలో దీనిపై చర్చించే అవకాశం ఉందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ ఫైనాన్స్ చైర్మన్ భర్తృహరి మహతాబ్ తెలిపారు. బుధవారం నాటి సమావేశం ఎజెండాలో యుపిఐ అంశం భాగం కాదని మహతాబ్ చెప్పారు. 'అయితే, దీనిపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుత కమిటీ పదవీకాలం అక్టోబర్ నెలతో ముగుస్తున్నందున, కొత్త కమిటీ దీనిని పరిశీలిస్తుందని నేను భావిస్తున్నాను' అని ఆయన అన్నారు. వ్యాపారులకు చేసే రూ. 2,000 కంటే ఎక్కువ చెల్లింపులపై రుసుము విధించాలన్న ప్రభుత్వ నిర్ణయం వల్ల దేశంలోని ప్రజలందరూ ప్రభావితమవుతారని కమిటీ సభ్యుడైన ఆర్‌ఎస్‌పి ఎంపి ఎన్.కె. ప్రేమచంద్రన్ అన్నారు. ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేక నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజూ లక్షలాది లావాదేవీలు జరుగుతుంటాయని, రుసుము విధించే నిర్ణయం ఏకపక్షం అని ప్రేమచంద్రన్ చెప్పారు. ఏ పార్లమెంటరీ కమిటీ కార్యకలాపాలైనా గోప్యతతో కూడుకున్నవని, వాటిపై వ్యాఖ్యానించడం సముచితం కాదని కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ అన్నారు. అయితే, యుపిఐ, దానిపై విధించబోయే లావాదేవీల ఛార్జీల విషయంలో దేశవ్యాప్తంగా ఆందోళన, ఆగ్రహం వ్యక్తమవుతున్నందున దేశ ప్రజలను కలవరపెట్టే అంశాలు పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లోనూ ప్రతిబింబిస్తాయని, చర్చకు వస్తాయని అన్నారు. దాదాపు ఆరేళ్లపాటు పూర్తిగా ఉచితంగా ఉన్న యుపిఐ చెల్లింపుల విధానానికి స్వస్తి పలుకుతూ, అక్టోబర్ 15 నుండి వ్యాపారులకు యుపిఐ ద్వారా చేసే రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన లావాదేవీలపై 0.4 శాతం రుసుమును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అదే సమయంలో, సాధారణ వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలు, చిన్న మొత్తాల చెల్లింపులను ఈ రుసుము పరిధి నుండి మినహాయించింది. కాగా,

వర్చువల్ డిజిటల్ అసెట్స్ (విడిఎఎస్) అంశంపై కూడా కమిటీ చర్చించిందని, త్వరలో పార్లమెంటుకు తన నివేదికను సమర్పించే అవకాశం ఉందని మహతాబ్ తెలిపారు. 'గత ఏడాది కాలంలో మేము వరుసగా చర్చలు జరిపాము. నాకు గుర్తున్నంత వరకు, వర్చువల్ డిజిటల్ అసెట్స్‌పై మా మొదటి సమావేశం గత సెప్టెంబర్ 2025లో జరిగింది. ఈ మధ్య కాలంలో, మేము అనేక వర్గాల వారితో సంప్రదింపులు జరిపాము ఇందులో ఆర్‌బిఐ, సిబిడిటి, వర్చువల్ అసెట్స్ వ్యవహారాల్లో వివిధ హోదాల్లో నమోదైన ఇతర సంస్థలు ఉన్నాయి అని ఆయన చెప్పారు. బుధవారం జరిగిన సమావేశంలో సమగ్ర చర్చ జరిగిందని బిజెపి తెలిపారు.

# ట్రంప్ ముందు మోదీ సాష్టాంగ నమస్కారం

**అమెరికాకు భారీ మొత్తంలో డబ్బు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు**

**యుపిఐ చార్జీలపై ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి**

**లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ డిమాండ్**



**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు 'సాష్టాంగ నమస్కారం' చేసి, అమెరికాకు భారీ మొత్తంలో డబ్బు ఇవ్వాలని నిర్ణయించుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. యుపిఐ చెల్లింపులపై రుసుము విధించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 'అమెరికా ముందు సాష్టాంగ నమస్కారం చేయడం ఆపండి, వెన్నెముక తెచ్చుకోండి, నిలబడండి' అని బుధవారం ఎక్స్‌లో రాహుల్‌గాంధీ పోస్టు చేశారు. ప్రభుత్వం మంగళవారం, అక్టోబర్ 15 నుంచి యుపిఐ ద్వారా వ్యాపారులకు చేసే రూ. 2,000 పైబడిన బదిలీలపై 0.4 శాతం రుసుమును ప్రవేశపెట్టింది. అదే సమయంలో, రోజువారీ వ్యక్తిగత లావాదేవీలు, చిన్న చెల్లింపులపై ఎలాంటి ఛార్జీ విధించకుండా స్పష్టంగా మినహాయించింది. దీనిపై రాహుల్‌గాంధీ స్పందిస్తూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీని.. మీరు క్షడమ వైపు మొగ్గు చూపుతారా లేక కుటివైపు మొగ్గు చూపుతారా అని అడిగినప్పుడు, నేను ఎటువైపూ మొగ్గు చూపనని, నిటారుగా నిలబడతాను అని ఆమె సమాధానమిచ్చారన్నారు. అయితే మోదీజీకి పూర్తిగా భిన్నమైన భావన ఉందని, ఆయన డొనాల్డ్ ట్రంప్ ముందు నిటారుగా పడుకుని సాష్టాంగ నమస్కారం చేయాలని నిర్ణయించుకున్నారని ఆరోపించారు. 'ఆయన (మోదీ) యుపిఐపై పన్ను విధించి, అమెరికాకు భారీ మొత్తంలో డబ్బు ఇవ్వడం ద్వారా ప్రతి ఒక్క భారతీయుడిపై పన్ను విధించారు అని ఇందిరా గాంధీ చిత్రపటం ముందు నిలబడి ఉన్న వీడియోలో గాంధీ అన్నారు. 'మోదీజీ, యుపిఐ పన్నును వెనక్కి తీసుకోండి. అది కూడా ఇప్పుడే అని ఆయన ఆ వీడియోతో పాటు పెట్టిన ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు.

# పునరాలోచన ప్రసక్తే లేదు

**యుపిఐ చార్జీలపై కేంద్ర వర్గాల వెల్లడి**

**న్యూఢిల్లీ :** యుపిఐ చెల్లింపులపై రుసులుములు విధించడంపై ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తోంది. రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) లావాదేవీలపై 0.4 శాతం ఎండిఆర్ (మర్చంట్ డిస్కౌంట్ రేట్) ఛార్జీలను విధించే అంశంపై పునరాలోచన చేసే ప్రసక్తే లేదని ప్రభుత్వ వర్గాలు బుధవారం తెలిపాయి.

అక్టోబర్ 15 నుండి అమలు కానున్న ఈ ఛార్జీల ప్రతిపాదనను వెనక్కి తీసుకునే ఆలోచన ఏమైనా ఉందా అని అడిగినప్పుడు, ఒక ఉన్నతాధికారి స్పందిస్తూ.. దీనిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామని, దానిని మార్చే లేదా వెనక్కి తీసుకునే ప్రశ్న లేదని చెప్పారు. యుపిఐ వ్యవస్థ (ఎకోసిస్టమ్) ప్రయోజనాల దృష్ట్యా, దాని భద్రతను బలోపేతం చేసే లక్ష్యంతోనే ఎండిఆర్ ఛార్జీలను విధించాలని నిర్ణయించినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఇతర దేశాల్లో ఉన్న విధానం మాదిరిగానే ఛార్జీలు విధించాలని 2020లో యుపిఐ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పుడే నిర్ణయం తీసుకున్నామని, ఈ కొత్త ఎండిఆర్ విధానం యుపిఐని స్వయంసమర్థవంతంగా మారుస్తుందని ఆ వర్గాలు వివరించాయి. ఈ నిర్ణయంపై వ్యాపారులు, దుకాణదారులు, రాజకీయ పార్టీల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వారు ఈ చర్యను 'మోదీ పన్ను' అని అభివర్ణించారు. కాంగ్రెస్‌తో సహా కొన్ని ప్రతిపక్ష పార్టీలు, అమెరికా ఒత్తిడికి తలొగ్గి ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించాయి.

# అమెరికన్ సామ్రాజ్యవాదానికి తలొగ్గిన కేంద్రం

**• 'నోటా'కు ప్రధాని మోదీ కొత్త అర్థం చెప్పారని కాంగ్రెస్ విమర్శ**



**న్యూఢిల్లీ :** యుపిఐ లావాదేవీలపై కొత్తగా తీసుకొచ్చిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్) రాజకీయ దుమారం రేపుతోంది. కేంద్రం ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదానికి తలొగ్గిందని ప్రతిపక్షం ఆరోపించింది. అంతేకాకుండా ప్రధాని నోటాకు కొత్త నిర్వచనం ఇచ్చారని అదే 'నరేంద్ర ఆన్‌గోయింగ్ ట్రంప్ అప్పీజ్‌మెంట్' అర్థం చెబుతున్నారని వ్యాఖ్యానించింది. ఈ చర్య చాలా నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతుందని ప్రతిపక్షం పేర్కొంది. యుపిఐతో పోటీ పడటానికి అమెరికా కార్డు కంపెనీలకు వీలు కల్పించేందుకే మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్)ను ప్రకటించారా అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ప్రశ్నించారు. భారతదేశంపై 100 శాతం సుంకాలను ప్రతిపాదించే బిల్లుపై గురువారం అమెరికా ప్రతినిధుల సభ ఓటు వేయనుందని రమేశ్ బుధవారం ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ కఠినమైన చట్టాన్ని అమెరికా సెనేట్ ఇప్పటికే ఆమోదించిందని ఆయన గుర్తు చేశారు. ట్రంప్ ప్రభుత్వం భారతీయ వలసదారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటోందని, వారికి వ్యతిరేకంగా కఠినమైన చట్టాలు చేస్తోందని రమేశ్ 'ఎక్స్'లో అన్నారు. హెచ్1బి వీసా ఖర్చులను పెంచారని, ఉద్యోగం లేనప్పుడు అటువంటి వీసా హోల్డర్లను త్వరలోనే దేశం నుండి బహిష్కరించే అవకాశం ఉందని, వీరిలో అధికశాతం ఐటీ నిపుణులే ఉన్నారని ఆయన అన్నారు.'ఇక్కడ, మోదీ ప్రభుత్వం జీరో ఎండిఆర్‌ను తొలగించి, యుపిఐకి ఛార్జీలు విధించాలన్న అమెరికా డిమాండ్‌కు తలొగ్గింది. యుపిఐ ఉచితంగా ఉండటం వల్ల వీసా, మాస్టర్ కార్డ్‌లను వెనక్కి నెట్టివేసిందని ఈ ఏడాది ఆరంభంలోనే యుఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ విమర్శించారు అని రమేష్ అన్నారు. '0.4% ఎండిఆర్ ఎందుకు? డెబిట్ కార్డు ఎండిఆర్ కూడా 0.4% ఉన్నందువల్లేనా? యుపిఐతో పోటీ పడేందుకు యుఎస్ కార్డ్ కంపెనీలకు అవకాశం కల్పించడానికేనా ఇది చేస్తున్నారు?' అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం చెబుతున్నట్లుగా ఇది యుపిఐని సుస్థిరంగా నిలబెడుతుందా అని ఆ కాంగ్రెస్ నాయకుడు ప్రశ్నించారు. మొత్తం యుపిఐ వ్యవస్థను నడపడానికి అయ్యే వార్షిక అంచనా వ్యయం సుమారు రూ. 20,000 కోట్లు అని పేర్కొంటూ, మోదీ ప్రభుత్వానికి ఆరోగ్యకరమైన ప్రజా ఆర్థిక వ్యవస్థను చూపించడానికి గత కొన్నేళ్లుగా ఆర్‌బిఐ కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేస్తున్న దానిలో ఇది 10 శాతం కంటే తక్కువ అని రమేశ్ అన్నారు. రమేశ్ మరో పోస్ట్ చేస్తూ ఎండిఆర్ పాలనను '2017 జిఎస్‌టి పునరావృతం' అని అభివర్ణించారు. ఈ విషయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణదీప్ సుర్జేవాలా కూడా ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అక్టోబర్ 15 నుండి రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన లావాదేవీలపై యుపిఐ లావాదేవీల పన్ను విధించడానికి మార్గం సుగమం చేసినందున, సెప్టెంబర్ 14ను బిజెపి ప్రభుత్వ 'డిజిటల్ విధానపరమైన యూటర్న్' (అకస్మాత్తు మార్పు) 'ద్రోహం, లొంగుబాటు' దినంగా గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ అభిప్రాయాలను సమర్థిస్తూ, టిఎంసి ఎంపి సౌగతా రాయ్ మాట్లాడుతూ, యుపిఐ లావాదేవీలపై రుసుము విధించే ఆలోచనను కాంగ్రెస్ వ్యతిరేకించిందని, ఆ వ్యతిరేకత సమంజసమేనని అన్నారు. ఎందుకంటే దీనివల్ల చాలా రకాల వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉంది. పాట్నాలో, ఆర్‌జెడి ఎంపి మనోజ్ ఝా కూడా ఈ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. 'ఇది వారు స్వయంగా, తమ సొంత విచక్షణతో తీసుకున్న నిర్ణయం కాదు. మనం అమెరికా సామ్రాజ్యవాదం గురించి మాట్లాడేటప్పుడు, ఇది దానికి తలవంచడం లాంటిది. ఇప్పుడు వారు రూ. 2,000 లోపు లావాదేవీల విషయంలో ఒక వివరణ ఇచ్చారు. 'మొదట వారు ప్రజలను డిజిటల్ లావాదేవీల వైపు మళ్లించారు. ఇప్పుడు దీనివల్ల ఎన్ని విషయాలు, ఏయే విధాలుగా ప్రభావితం అవుతాయో చూడండి' అని ఆయన అన్నారు.

# అంతర్జాతీయ ఆయుధీకరణతో మానవాళికి ముప్పు : ఐడిపిడి

**న్యూఢిల్లీ :** అంతరిక్షాన్ని యుద్ధ రంగాలుగా మార్చే చర్య అత్యంత ప్రమాదకరమైనదని, అది మానవాళికి వ్యతిరేకమని ఇండియన్ డాక్టర్స్ ఫర్ పీస్ అండ్ డెవలప్‌మెంట్ (ఐడిపిడి)పేర్కొంది. ఈ మేరకు ఐడిపిడి అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ మిత్రా, ప్రధాన కార్యదర్శి డాక్టర్ షకీల్ ఉర్ రెహ్మాన్ ఒక ప్రకటన విడుదల చేశారు. తాము అంతరిక్షంలో ఆయుధాలను మోహరించినట్లు అమెరికా ఇప్పటికే ధృవీకరించిందని, మానవాళిని తీవ్ర సంక్షోభంలోకి నెట్టే అనేక యుద్ధాలతో ప్రపంచం ఇప్పటికే సతమతమవుతోందని తెలిపారు. అంతరిక్ష అన్వేషణ అనేది ఒక గొప్ప శాస్త్రీయ విజయమని, దానిని మానవాళి శ్రేయస్సు కోసం,వివిధ శాస్త్రీయ ఆవిష్కరణల ప్రయోజనాలను పొందేందుకు ఉపయోగించాలని ఆయన అన్నారు. అంతరిక్షంలో ఆయుధాలను మోహరిస్తే, యుద్ధం జరిగే ప్రమాదం, హానికరమైన పరిణామాలు గణనీయంగా పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతరిక్షంలో తిరిగే ఉపగ్రహాలు నిరంతరం లక్ష్యాలుగా మారే అవకాశం ఉంది, తద్వారా అనేక ప్రయోజనకరమైన కార్యకలాపాలు ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. అంతరిక్ష అన్వేషణ కేవలం శాంతియుత ప్రయోజనాల కోసమే ఉండాలని, భవిష్యత్తులో తీవ్ర ప్రమాదాలకు దారితీసే సైనికీకరణ కోసం కాకూడదని డాక్టర్ అరుణ్ మిత్ర, రెహ్మాన్ పేర్కొన్నారు. ఇది ఆయుధ పోటీని మరింత తీవ్రతరం చేస్తుందని, ఖగోళ వస్తువులను ఆక్రమించుకోవడానికి ఒక విపరీతమైన పోటీని ప్రారంభిస్తుందన్నారు. మానవాళి ప్రయోజనాల కోసం ఉపయోగించాల్సిన నిధులు భారీగా వృథా అవుతాయని, అంతరిక్షం, భూమిపై ఉన్న వ్యవస్థల మధ్య శత్రు సమాచార వ్యవస్థలను (కమ్యూనికేషన్స్) దెబ్బతీయడానికి లేదా జామ్ చేయడానికి, అలాగే వారి సైబర్‌నెట్‌వర్క్‌లపై దాడి చేయడానికి ఇది వీలు కల్పిస్తుందన్నారు. అంతరిక్ష ఆయుధీకరణకు వ్యతిరేకంగా చట్టం చేయాల్సిన తక్షణ అవసరం ఉందని వారన్నారు. 1967 నాటి 'బాహ్య అంతరిక్ష ఒప్పందం' అంతరిక్షంలో అణు ఆయుధాల వినియోగాన్ని నిషేధించిందని, సంప్రదాయ ఆయుధాలను కూడా ఇందులో చేర్చేలా దీనిని సవరించాలని వారు కోరారు. ఈ ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశాన్ని వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. అంతరిక్ష సైనికీకరణకు వ్యతిరేకంగా సమిష్టి గళం వినిపించాలని ప్రపంచ దేశాలకు ,ప్రపంచవ్యాప్తంగా ఉన్న పౌర సమాజ సంస్థలకు విజ్ఞప్తి చేశారు.


# లింగ సమానత్వ సూచీలో 131వ స్థానంలో భారత్

**వరుసగా 16వ సారి తొలి స్థానంలో నిలిచిన ఐస్‌లాండ్**

**న్యూఢిల్లీ :** స్త్రీ, పురుష సమానత్వం విషయంలో భారత్ 131వ స్థానంలో నిలిచింది. గతేడాది ఉన్న ర్యాంకునే మళ్లీ ఇండియా నిలుపుకుంది. లింగ సమానత్వంలో వరుసగా 16వ సారి తొలి స్థానంలో ఐస్‌లాండ్ నిలిచింది. ఫిన్‌లాండ్ నార్వే, నమీబియా, యుకె వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదో స్థానాల్లో నిలిచాయి. ప్రపంచంలోని 148 దేశాల్లో లింగ సమానత్వ స్థితిగతుల సమాచారంతో 'గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్ 2026'ను వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఇఎఫ్) బుధవారం విడుదల చేసింది. 145 దేశాలున్న ఈ సూచికలో భారత్ కంటే దిగువన కేవలం పపువా న్యూ గినియా, కువైట్, ఒమన్, ఖతార్, తజికిస్థాన్, సౌదీ అరేబియా, ఈజిప్ట్, మొరాకో, మాలి, అల్జీరియా, కాంగో వంటి 14 దేశాలు ఉన్నాయి. డబ్ల్యూఇఎఫ్ విడుదల చేసిన సూచికలో చాద్ అత్యల్ప ర్యాంకు (145) పొందిన దేశంగా నిలిచింది. ఇరాన్(144), పాకిస్థాన్ (143) ర్యాంకులతో అట్టడుగు జాబితాలో నిలిచాయి. డబ్ల్యూఇఎఫ్ సూచిక ప్రకారం, 2006లో తొలిసారి తాము తొలిసారి విడుదల చేసిన గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్‌ను, తాజా సూచికతో పోల్చింది వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్. ప్రపంచంలోనే అత్యధిక జనాభా (సుమారు 150 కోట్లు) ఉన్న భారత్‌లో 'ప్యారిటీ స్కోర్' 64.5 శాతంగా ఉంది. ఇది ప్రపంచ సగటు కంటే తక్కువ. గతేడాదితో పోలిస్తే భారత్ 'ప్యారిటీ స్కోర్' కొద్దిగా మెరుగుపడింది. మొత్తంగా 2006 నుంచి ఇప్పటి వరకు భారత్‌లో లింగ సమానత్వం 4.3 శాతం పాయింట్లు పెరిగింది. దీనికి ప్రధాన కారణం విద్యా రంగంలో సాధించిన పురోగతి అని వరల్డ్ ఎకనామిక్ ఫోరం అంచనా వేసింది. ఆర్థిక భాగస్వామ్యం, ఉపాధి అవకాశాల్లో భారత్ 41.2 శాతం ప్యారిటీ స్కోర్‌ను నమోదు చేసింది. వృత్తి, సాంకేతిక రంగ కార్మికులు సాధించిన బలమైన పురోగతి కారణంగా ఆయా రంగాల్లో దేశంలో ప్యారిటీ స్కోర్ 2006లో 26.6 శాతం ఉండగా, 2026 నాటికి అది 49.9 శాతానికి చేరింది. రాజకీయ సాధికారత విభాగంలో దేశ ప్యారిటీ స్కోర్ మునుపటి ఏడాది కంటే 0.7 పాయింట్లు మేర తగ్గింది. భారత ప్రభుత్వంలోని మంత్రి పదవుల్లో మహిళల ప్రాతినిధ్యం 2006లో 2.4 శాతం ఉండగా, అది 2026 నాటికి 5.9 శాతానికి పెరిగింది. 2019లో ఈ విభాగంలో భారత్ అత్యధికంగా 30 శాతం ప్యారిటీ స్కోర్‌ను నమోదు చేసింది. ఆరోగ్య జీవన స్థితిగతుల విభాగంలోనూ ఈ ఏడాది భారత్ మెరుగైన ప్యారిటీ స్కోర్‌ను సాధించింది. 2006 నుంచి తాము పర్యవేక్షిస్తున్న దాదాపు ప్రతి ఆర్థిక వ్యవస్థ లింగ సమానత్వంలో పురోగతి సాధించిందని జెనీవాకు చెందిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తెలిపింది.

# మక్కాపై గురిపెట్టిన హౌతీలు: సౌదీ అలర్ట్

- పలు నగరాలపై పెరిగిన దాడులు
- యాన్‌బూ పోర్టు మూసివేత: పెరిగిన చమురు ధరలు
- ఈజిప్టు సహాయం కోరిన సౌదీ యువరాజు
- ఆరోపణలకు హౌతీల ఖండన



**దుబాయ్:** సౌదీ అరేబియా నౌకలపై హౌతీ ఉగ్రవాద సైన్యాలు దాడులు విస్తృతం చేశాయి.సౌదీ యుద్ధ విమానాన్ని కూల్చివేసి నట్లు హౌతీలు బుధవారం ప్రకటించారు. సౌదీఅరేబియాను లక్ష్యంగా చేసుకుని హౌతీలు తీవ్రమైన దాడులు చేస్తున్నాయి. సౌదీ నౌకలను తిరగనివ్వకుండా ఆ నౌకలను ధ్వంసం చేస్తు న్నాయి. బాబ్ అల్‌మండెబ్ ప్రాంతాన్ని,మోఖా ఓడరేవు,ఎర్ర సముద్ర తీర ప్రాంతాలను హౌతీలు స్వాధీనం చేసుకోవడంతో వారి పోరాట సామర్థ్యం ఇనుమడించింది. ఎర్ర సముద్రంలో చమురు నౌకల రవాణా మార్గాలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతు న్నాయి. ఎర్ర సముద్రతీరంలో యాన్‌బూ ఓడరేవును సౌదీ ప్రభుత్వం మూసివేసింది. దీంతో అక్కడి చమురు ఎగుమతి కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితుల్లో చమురు ధరలు అంతర్జాతీయంగా విపరీతంగా పెరిగాయి. ఈ పెరుగు దల అమెరికాపై అతితీవ్రమైన ప్రభావం చూపించింది. అక్కడ ద్రవ్యోల్బణం గణనీయంగా పెరిగింది. మరోవైపు అన్సరుల్లా హౌతీలు,సౌదీ అరేబియా మద్దతు ఉన్న అంతర్జాతీయ గుర్తింపు పొందిన యెమెన్ ప్రభుత్వ సైన్యాలకు మధ్య పోరాటం ఉద్ధృ తంగా మారింది.యెమెన్ సైన్యాలు తీవ్రంగా ఓడిపోతున్నాయి. యెమెన్ తీర ప్రాంతాలను హౌతీ సైన్యాలు స్వాధీనం చేసుకుం టున్నాయి. ఈ యుద్ధం చివరకు అంతర్యుద్ధంగా మారింది. గతవారంలోనే 500 మంది అంతర్యుద్ధంలో మరణించారు. 80వేలమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ పరిస్థితులపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సామాన్య ప్రజలకు భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.

మక్కాను లక్ష్యంగా చేసుకుని హౌతీలు దాడులు చేస్తున్నారని సౌదీ అరేబియా ప్రభుత్వం ఆరోపించింది.ఈ పరిస్థితుల్లో మక్కానగరంలో మొట్టమొదటిసారి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసి అందరినీ అప్రమత్తం చేశారు.ఐతే మక్కాను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలను హౌతీ ఉగ్ర వాద సైన్యాలు తీవ్రంగా ఖండించాయి. సౌదీ నగరాలపై దాడులు చేస్తున్నట్లు అంగీకరించాయి. ఈశాన్య ఎమెన్‌లో ప్రభుత్వ సైన్యాలతో జరుగుతున్న పోరాట దృశ్యాల వీడియో లను హౌతీలు విడుదల చేశారు. తమ రక్షణకు సహకరించాలని ఈజిప్టు ప్రభుత్వాన్ని సౌదీ అరేబియా కోరింది. సౌదీ యువ రాజు మహ్మద్ బిన్ సల్మాన్ బుధవారం కైరోలో ఈజిప్టు అధ్య క్షుడు అబ్దుల్ అల్‌ఫతా ఎలెసిసితో సమావేశం జరిపారు. సౌదీ అరేబియా భద్రత ఈజిప్టు జాతీయ భద్రతలో అంతర్భాగమని ఈ సందర్భంగా విడుదలైన ప్రకటన ఉద్ఘాటించింది.

### పాకిస్థాన్‌లో లీటరు డీజిల్ రూ.415లు
### స్మార్ట్ లాక్‌డౌన్‌కు ప్రభుత్వం యోచన

హోర్ముజ్ జలసంధిలో,ఎర్ర సముద్రంలో బాబ్ ఎల్ మందేబ్ జలసంధి ద్వారా చమురు,సహజవాయువు నౌకల ణా తీవ్రస్థా యిలో క్షీణించిపోవడంతో ఈ పరిస్థితులను తప్పించుకోవడా నికి స్మార్ట్ లాక్‌డౌన్ అమలు చేసే విషయాన్ని పాకిస్థాన్ ప్రభుత్వం పరిశీలిస్తోంది.పాకిస్థాన్‌లో చమురు అవసరాలపై తీ వ్ర ఆందోళన రేకెత్తింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధర ఆకాశాన్ని అంటిందని,ఈ షాక్‌ను తట్టుకోవడంలో ప్రభుత్వ సామర్థ్యం సరిపోవడంలేదని పాకిస్థాన్ ఇంధనమంత్రి అవేస్ లెఘారీ,వాతావరణ మార్పుల మంత్రి ముసాదిక్ మాలిక్ పత్రి కాగోష్ఠిలో వివరించారు. ప్రభుత్వం ఇంధన ఉపశమన పథకం అమలు చేసే ఆలోచనలో ఉందని, ఈ పథకం కింద మోటారు సైకిళ్ళకు పది రోజులకు ఐదు లీటర్లు,కార్లకు పది రోజులకు పది లీటర్లు ఇచ్చే విషయం ఆలోచిస్తున్నట్లు చెప్పారు. వాణా లకు సంబంధించిన ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు వీలుగా ఒక ప్రణాళిక అమలు చేయడానికి ప్రతిపాదనలపై ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన ఒక సమీక్షా సమా వేశం జరిగింది. ఇందులో ప్రభుత్వ,ప్రైవేటురంగ అధిపతులు పాల్గొన్నారు. ప్రభుత్వం మంగళవారం రాత్రికి రాత్రే విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, పెట్రోలు ధరలను అదనంగా లీట రుకు రూ.4.10 డీజిలు ధరలు లీటరుకు రూ.6.41లకు పెంచింది.దీంతో లీటరు పెట్రోలు ధర రూ.384.34లు,డీజిలు ధర లీటరుకు రూ.415.83కు చేరుకుంది.

## 27 యూరప్ దేశాల్లో టీనేజర్లకు సోషల్ మీడియా నిషేధం

### ఉర్సులా వొండర్‌లేయన్ ప్రతిపాదన



**బ్రస్సెల్స్:** యూరోపియన్ యూనియన్ (ఇ.యు)లోని 27 దేశాల్లో 13 ఏళ్ళ లోపు పిల్లలకు సోషల్ మీడి యాను నిషేధించాలని ఇ.యు కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వోండర్ లేయన్ ప్రతిపాదించారు.అదే విధంగా పెద్ద వయసువారికి కూడా ఈ సోషల్ మీడియా వేదికలను అందుబా టులో ఉంచే విషయంపై నియంత్ర ణలు,పరిమితులు అమలు చేయాల్సి ఉందని యూరోపియన్ యూని యన్ సమావేశంలో చేసిన కీలక ప్రసంగంలో ఆమె బుధవారం ప్రతి పాదించారు. 15 నుండి 18 ఏళ్ళ వయసుగల వారికోసం అత్యంత సుర క్షితమైన సోషల్ మీడియా వేదికల డిజైన్లు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు ఒక్కసారిగా అశ్లీల చిత్రాలను చూడకూడ దని, వాటి అవసరం మనకులేదని, దశలవారీగా పిల్లలకు సోషల్ మీడియాను రక్షణ పద్ధతుల్లో పరిచయం చేయా లని కోరారు. ప్రపంచవ్యాప్తంగా మానవాళిని ఆన్‌లైన్ హాని నుండి కాపాడేందుకు శాయశక్తులా జరుగుతున్న ప్రయత్నాలను ఈ ప్రణాళిక ద్వారా వోండర్ లేయన్ బలపరిచారు.యూరప్ దేశాలు, యూరప్ ఖండం ఎదు ర్కొంటున్న సమస్యలు, సుకురావాల్సిన సంస్కరణలు, సైనిక, వాణిజ్య, వాతావరణ మార్పుల ప్రణాళిక, కృత్రిమ మేధ వినియోగ ఆవశ్యకత,సద్వినియోగం, చైనాతో సంబంధాలు వంటి అనేక విస్తారమైన విషయాల గురించి చర్చించారు. కొత్త ప్రణాళికలను ఆవిష్కరించారు.అమెరి కాతో వాణిజ్య వివాదం నేపథ్యంలో కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఈ సదస్సులో పాల్గొనడం అత్యంత ప్రాము ఖ్యతగల విషయంగా మారింది. కెనడా,బ్రిటన్ వంటి భాగస్వామ్యతగల దేశాలతో కలిసి పనిచేయడానికి ఆమె సుముఖత వ్యక్తం చేశారు. కృత్రిమ మేధస్సు,క్లీన్ ఎనర్జీ,వ్యవసాయం, నీటి భద్రత, యూరప్ వాణిజ్య అవసరా లను ఆమె ప్రముఖంగా ప్రస్తావిం చారు. ప్రపంచదేశాలకంటే చాలా భిన్నంగా యూరప్ ఖండం వాతా వరణ మార్పులకు గురవుతోం దని, తీవ్రస్థాయిలో వేడెక్కిపోతోం దని ఆందోళన వ్యక్తం చేశారు. గడ చిన వేసవికాలంలో చరిత్రలో లేని విధంగాఅధికోష్ణోగ్రతస్థాయిలో నమోదైన వడగాలులవల్ల యూరప్ దేశాలలో 35,000 మందిమరణించారన్నారు. దావా నలం కారణంగా లక్షల ఎకరాలను యూరప్ కోల్పోయిందన్నారు. వాతావరణ మార్పులను తట్టుకునే విధంగా ఒక కొత్త ప్రణాళికను ఆమె ప్రతిపాదించారు. సత్వర ముందస్తు హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధి చేయా లని కోరారు. ఆహార భద్రతను మెరుగుపరుచుకోవా లని,వ్యవసాయానికి నీటి అవసరాలను విస్తరించుకోవా లని,రిస్క్ మేనేజ్‌మెంట్ ఉండాలని,రైతుల సవాళ్ళను పరి ష్కరించాలని వోండర్ లేయన్ అన్నారు. యూరప్‌కు ఎఐ కావాలని, అదొక హ్యూమన్ ఏజెన్సీగా ఉండాలన్నారు. విద్య నుండి ఉపాధి వరకూ నాణ్యతా ప్రమాణాలు పెంచుకోవడానికి ఎఐ కావాలన్నారు. సద్వి నియోగం చేసుకుంటే ఎఐ వల్ల ఎన్నో ప్రయోజనాలున్నా యన్నారు.

# నిజనిర్ధారణ కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. నిజానిర్ధారణ కమిటీ 30 రోజుల్లో విచారించి వాస్తవాలను తేల్చాలని, ఆలస్యం జరిగితే ఇందుకు అధికారులను , మంత్రులపైన కూడా చర్యలు తీసుకుంటామని సిఎం స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్ వద్ద పుసుపు నిళ్లు చల్లి ఏ దళితులనైతే అవమానించారో ఆ దళితులను ఫామ్ హౌస్ వద్ద ఉన్న ప్రభుత్వ భూములకు యజమానులను చేస్తామని ప్రకటించారు.

''రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఎ''కు సంబంధించి శాసనస భలో బుధవారం జరిగిన స్వల్పకాలిక చర్చలో సభ్యులు ప్రస్తావిం చిన అంశాలకు సిఎం రేవంత్ రెడ్డి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో మొత్తం రూ.లక్ష కోట్ల విలువ చేసే భూకుంభకోణం జరిగిందని, దీనిపైన ప్రత్యేక విచారణ కమిటీని (ఎస్ఐటి) వేస్తు న్నట్టు వెల్లడించారు. ఇప్పటి వరకు తాను కవేలం ధరణి పార్ట్ 1 మాత్రమేనని, చెప్పానని, త్వరలోనే మరిన్ని అక్రమాలు బయటపె డతామని వెల్లడిచారు. టీజీఐఐసీ భూముల్లో జరిగిన అక్రమా లను బడ్జెట్ సెషన్‌లో బయటపెడతామన్నారు. తొమ్మిది జిల్లాల పరిధిలోని 24 మండలాల్లో, 31 గ్రామాల్లో కెసిఆర్ కుటుంబానికి సుమారు 440 ఎకరాల భూమి ఉందని , కేసీఆర్ దంపతుల పేరుతో 67 ఎకరాలు, కెటిఆర్ కుటుంబంలో నలుగురి పేరుతో 123 ఎకరాలు ఉన్నాయని ఇందులో కేటీఆర్ పేరుతో 49.5 ఎక రాలు, శైలిమకు 17.5 ఎకరాలు, అలేఖ్యకు 9.38 ఎకరాలు, హిమాన్షుకు 46.3 ఎకరాలు ఉన్నాయని వివరించారు. తన్నీరు హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు, కల్వకుంట్ల కవిత కుటుంబానికి 37 ఎకరాలు, జోగినపల్లి సంతోష్‌రావు కుటుంబా నికి 79 ఎకరాలు, నవీన్‌రావుకు 52 ఎకరాలు, కొండల్‌రావుకు 48 ఎకరాలు ఉన్నాయని వెల్లడించారు. సత్యంరామలింగరాజు కుంభకోణంలో సీజ్‌లో ఉన్న భూముల్లోనే కెటిఆర్ బంధువులకు జన్వాడ ఫామ్‌హౌస్ ఉన్నదని, ఇరిగేషన్ అవసరాల నిమ్మితం సేకరించిన భూమిలో హరీశ్‌రావు ఫామ్‌హౌస్ ఉందని తెలిపారు. ఈ ఫామ్‌హౌస్ కోసమే సిద్దిపేట మున్సిపాలిటీ నిధులతో ఎలాంటి టెండర్లు లేకుండా రహదారి వేశారన్నారు.

**ప్రతి ధర్నా,..నిరసన వెనుక భూదందా:** బిఆర్‌ఎస్ నేతల ప్రతి ధర్నా,నిరసన కార్యక్రమాల వెనుక భూదందా, భూదాహం, అవి నీతి దాగి ఉన్నదని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. బహదూర్ గూడలోని అసైన్డ్ భూములను గంగుల కమలాకర్, ఎర్రబెల్లి, సుధీర్‌రెడ్డి భూములు కొనుగోలో చేశారని, బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌కు భూసేకరణ నిమ్మితం బహదూర్‌గూడకు వెళ్తే అక్కడ ధర్నాలు చేస్తున్నారని, ఇలాంటి బెదిరింపులకు భయపడబోమని స్పష్టం చేశారు. ఈ భూములను వదిలిపెట్టబోమన్నారు. ఈ భూముల విషయంలో విచారణ చేపట్టాలని 'అక్క' ప్రభుత్వానికి లేఖ రాయాలని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిను ఉద్దేశించి వ్యాఖ్యా నించారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి 50 ఎకరాల ఫామ్‌హౌ స్‌లో 11.5 ఎకరాల ఇనాం భూమి ఎలా వచ్చిందని సిఎం ప్రశ్నిం చారు పైలట్ రోహిత్ రెడ్డి కి అజీజ్‌నగర్ లో అసైన్డ్ భూమిలో ఫామ్‌హౌస్‌ను నిర్మించుకున్నారన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సొంత గ్రామం తిమ్మాపూర్‌లో ఉన్న 77 ఎకరాల భూదాన్ భూమిని కూడా ప్రైవేటుపరమైందన్నారు. బిఆర్‌ఎస్‌కు చెందిన దామోదరరావుకు గోల్డెన్ ప్రసాద్ బెంజి కారు ఎందుకు ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎమ్మెల్సీ మల్కం కొమురయ్య కూడా 10 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేశారని, ఇందులో ఒక బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కూడా ఉన్నారని ఆరోపిం చారు.

**'ధరణి పేరిట లక్ష కోట్ల దోపిడీ':** తెలంగాణ ఉద్యమాన్ని, ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని భూ దోపిడీ సాగిందని సీఎం ఆరోపిం చారు. ప్రాజెక్టుల్లో అవినీతి అనంతరం కెసిఆర్ కన్ను ప్రభుత్వ భూములపై పడిందని, ఆ భూములను ఎలా కొల్లగొట్టాలనే ఆలో చన నుంచే ధరణి పుట్టిందని, అదే భూతమై తెలంగాణ సమా జాన్ని పట్టి పీడిస్తోందని మండిపడ్డారు. ధరణిని తా నే రూపొం దించానని కేసీఆర్ చెప్పుకోవడం పచ్చి అబద్ధమని, ధరణిని 2010లో ఒడిశాలో ప్రారంభమైందని,దీనిపైన 2014 లోనే కాగ్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 2018లో ఐఎల్‌ఎఫ్‌ఎస్ సంస్థ ధరణి కాం ట్రాక్టును ద క్కించుకుని, ఆ తర్వాత టెరాసిస్ సంస్థకు విక్రయించిందని, ఆ కంపెనీలో శ్రీధరరాజుకు వాటా ఉందన్నారు. రూ.110 కోట్ల వి లువైన కాంట్రాక్టును రూ.1,400 కోట్ల విలు వ ఎలా చేరిందని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 2.5 కోట్ల ఎకరాల భూ సమాచారాన్ని విదేశీ సంస్థలకు, మాఫియా చేతికి వెళ్లిందన్నారు. 1982లో ప్రవే శపెట్టిన భూకబ్జా నిరోధక చట్టాన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాగానే కెసిఆర్ ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ చట్టాన్ని ఎందుకు రద్దు చేశారో కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రశ్నలకు జవాబు చెప్పాల్సి వస్తుందనే బిఆర్‌ఎస్ సభ నుంచి పారిపోయారని విమర్శించారు. బిఆర్‌ఎస్ నేతలు, దళారీలు వేర్వే రు కాదని, ఇద్దరూ ఒకటేనని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కండువా వేస్తే బిఆర్‌ఎస్ నేత, కండువా తీస్తే దళారీ అని అన్నారు

**భూ, సాయుధ పోరాట వీరులు సర్వం కోల్పోతే..**
**కెసిఆర్‌కు వందల ఎకరాల భూమి ఎలా వచ్చింది..?**

తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు ప్రజా, భూ పోరాటాలు చేపట్టిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ధర్మభిక్షం, గద్దర్ లాంటి వారు సర్వం కోల్పోతే తెలంగాణ ఉద్యమంలో ఉన్న కెసి ఆర్ మాత్రం కోట్లాది రూపాయలను, వందల ఎకరాలను ఎలా కూడగట్టుకున్నారని సిఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. తెలంగాణ ఉద్యమం ముసుగోల వేలాది కోట్లను కొల్లగొట్టారని మండిప డ్డారు.

## ఇరాన్ యుద్ధంతో 38 బి.డాలర్లు పైగా ఖర్చు

**వాషింగ్టన్:** ఇరాన్ యుద్ధంతో అమెరికాకు 38 బిలియన్ డాలర్లు పైగా ఖర్చు జరిగిం దని ఆ దేశ బడ్జెట్ కార్యాలయం బుధవారం ప్రకటించింది.అమెరికా చేస్తున్న యుద్ధం వల్ల ఆగస్టు ఒకటో తేదీ నాటికి రక్షణశా ఖకు 38 బిలియన్ డాలర్లు పైగా ఖర్చైంది,సంఘర్షణ తీవ్రతను బట్టి నెలకు 13 బిలియన్ డాలర్లు లేదాఅంతకంటే ఎక్కువగా ఖర్చు అవుతూనే ఉందని కాంగ్రెస్ బడ్జెట్ ఆఫీసర్ నిష్పక్షపాతంగా విడుదల చేసిన అంచనా నివేదికలో తెలియ జేశారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికం వరకూ ఈ యుద్ధంవల్ల అమెరికాలో ద్రవ్యో ల్బణానికి దారితీస్తుందని,గతంలో అంచనా వేసిన దానికంటే ఈ ద్రవ్యోల్బణం 0.5 శాతం ఎక్కువగానే ఉంటుందని సిబిఓ అంచనాలు తెలియజేశాయి.

# సమగ్ర భూ ఆడిట్

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన చర్చలో సాంబశివరావు పాల్గొన్నారు. సాంబశివరావు మాట్లాడుతూ 22ఎ కింద కోటి ఎకరాల ప్రైవేట్ భూములు ఉన్నాయనేది అసత్య ప్రచారమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం ప్రొహిబిటరీ ఆర్డర్ బుక్‌లో ఉన్న ప్రైవేట్ భూములు సుమారు 3,74,930 ఎకరాలు మాత్రమేనని వివరించారు. అప్పటి ధరణి, ఇప్పుడు భూ భారతి అమలులోకి వచ్చిన తర్వాత రాష్ట్ర మొత్తం భూమి విస్తీర్ణంలో పెద్దగా మార్పు లేదని వివరించారు. ఫారెస్ట్, అసైన్డ్, ప్రభుత్వ భూముల వంటి కేటగిరీలను కలిపి చూపడం వల్లే కోటి ఎకరాల భూమి 22ఎలో ఉన్నట్లు అపోహలు ఏర్పడుతున్నాయని పేర్కొ న్నారు. ఒకే సర్వే నంబర్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ భూములు కలి సివున్న సందర్భాల్లో ధరణి సమయంలో సబ్‌డివిజన్ నంబ ర్లను సరిగ్గా పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల సమస్యలు తలెత్తాయని తెలిపారు. దీనివల్ల ప్రైవేట్ భూములతో పాటు ప్రభుత్వ భూములు కూడా ఒకే రికార్డులో నమోదైన సంద ర్భాలు ఉన్నాయని తెలిపారు. 22ఎ కింద ఉన్న ప్రైవేట్ భూముల సమస్యను ప్రభుత్వం తక్షణమే నిర్ధిష్టమైన కాలపరి మితిని విధించి ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ భూములపై పూర్తి స్పష్టత ఇవ్వా లని కోరారు. భూముల వివరాలను గ్రామాలు, వార్డుల స్థాయిలో బహిరంగంగా అందుబాటులో ఉంచితే ప్రజల్లో ఉన్న అపోహలు చాలా వరకు తొలగిపోతాయని సూచిం చారు. 22ఎ నిబంధనను ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా తీసుకు రాలేదని పేర్కొన్నారు. 22ఎకు సంబంధించిన చట్టపరమైన పరిణామాలు గత ప్రభుత్వాల కాలం నుంచే కొనసాగుతు న్నాయని వివరించారు. 2007లో కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల నేపథ్యంలో సంబంధిత చట్టం వచ్చిందని, అనం తరం 2020లో ధరణి వ్యవస్థలో భాగంగా భూముల రికా ర్డుల నిర్వహణలో మార్పులు చోటుచేసుకున్నాయని తెలి పారు. ధరణి అమలులో సాంకేతిక, పరిపాలనా లోపాల కార ణంగా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, వాటిని సరిదిద్దేం దుకు ప్రస్తుతం భూభారతి వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని పేర్కొన్నారు.

**భూరికార్డులపై సమగ్ర విచారణ జరపాలి**
**అన్ని రకాల భూముల లెక్కలు తేల్చాలి**

రాష్ట్రంలో ఉన్న అన్ని రకాల భూముల లెక్కలను ప్రభుత్వం తేల్చాలని కూనంనేని సాంబశివరావు సూచించారు. భూదాన్ భూములు ఎక్కడ ఉన్నాయి? ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటి రికార్డులు ఎలా మారాయి? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. భూదాన్ భూముల విషయంలో వివాదాలు కొనసాగుతున్నందున ఫోరె న్సిక్ ఆడిట్ ద్వారా భూముల చేతులు మారిన తీరును వెలికి తీయాలని సూచించారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని నిజాం ఆస్థులు, దేవాదాయ భూములపై పూర్తి స్థాయి సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిజాం కాలం నుంచి ఉన్న భూములు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయి? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? అనే వివరాలను ప్రజలకు వెల్లడించాలన్నారు. ఈ భూములను గుర్తించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొస్తే భూమి లేని పేదలకు ఇళ్ల స్థలాలు, ఇతర అవసరాలకు ఉపయోగపడే అవకాశం ఉంటుందని తెలిపారు. చెరువులు, కుంటలు, కాలువల కింద ఉన్న భూముల వివరాలను కూడా సమగ్రం గా పరిశీలించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని చెరు వులు, కుంటలు ఉన్నాయి? వాటి భూములు ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయి? అనే అంశాలపై ఆడిట్ నిర్వహించా లని కోరారు. అసైన్డ్ భూములు పెద్దల చేతుల్లోకి వెళ్లకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్‌ఆర్‌ఎ స్పి, నాగార్జునసాగర్, గోదావరి తదితర ప్రాజెక్టుల కోసం గతంలో రైతుల నుంచి సేకరించిన భూముల్లో ప్రస్తుతం ఎంత భూమి ప్రాజెక్టుల అవసరాలకు వినియోగంలో ఉంది? మిగి లిన భూముల పరిస్థితి ఏమిటి? అనే అంశాలను పరిశీలించా లని కోరారు. భూముల రికార్డుల్లో కనిపించే స్థితికి, వాస్త వంగా జరిగిన లావాదేవీలకు మధ్య వ్యత్యాసాలను గుర్తించేం దుకు ఫోరెన్సిక్ ఆడిట్ అవసరమని పేర్కొన్నారు.

**ఎనిమీ, పరారీ ప్రాపర్టీలను వెలికితీయాలి**

తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీలు, పరారీ ప్రాపర్టీల వివరా లను కూడా ప్రభుత్వం సేకరించాలని సాంబశివరావు సూచిం చారు. తెలంగాణ విలీనం అనంతరం దేశం విడిచి వెళ్లిన వారి భూములు, ఆ ఆస్తుల ప్రస్తుత పరిస్థితిని గుర్తించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల భూములపై కూడా ఆడిట్ చేయాలని, గతంలో ప్రభుత్వరంగ సంస్థలకు తక్కువ ధరలకు కేటాయించిన భూములు ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నాయో పరిశీలించాలని సూచించారు. మూతపడిన ప్రభుత్వ రంగ సంస్థల భూముల పరిస్థితిని కూడా సమ గ్రంగా పరిశీలించి, అవసరమైతే ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిం చాలని కోరారు. 22ఎ సమస్యతో సాదాబైనామాలను ముడి పెట్టకుండా ఈ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. భూమి తమ ఆధీనంలో ఉన్నప్పటికీ చట్టబద్ధమైన హక్కు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు సాదాబైనామాల ద్వారా పరిష్కారం చూపాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో సాదా ఫారాల ఆధారంగా భూములను సాగు చేస్తున్న వారి పరిస్థితిని కూడా పరిశీలించి, అర్హత ఆధా రంగా హక్కులు కల్పించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించా లని కోరారు. భూ రికార్డుల్లో కాస్తు కాలమ్‌ను తొలగించడం వల్ల వాస్తవ సాగుదారుల హక్కులకు సమస్యలు ఏర్పడుతు న్నాయన్నారు. కౌలుదారులకు కార్డులు ఇస్తున్నందున కాస్తు కాలమ్ అవసరం లేదనే వాదన సరైనది కాదని అభిప్రాయప డ్డారు. పాత భూస్వాములు, జమీందార్ల పేర్లలో ఉన్న భూములు అమ్మకాలు జరిగినప్పటికీ పాత యజమానులు మళ్లీ హక్కులు కోరే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొంటూ, సాగుదారుల హక్కులను రక్షించే విధంగా రికా ర్డులను పునర్ వ్యవస్థీకరించాలని కోరారు.

**పేదల ఇళ్ల స్థలాలకు హక్కులు కల్పించాలి**

హైదరాబాద్, రంగారెడ్డి తదితర ప్రాంతాల్లో ఏళ్లుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న పేదలకు వారి అర్హతను పరిశీలించి పట్టాలు లేదా చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని సాంబశివ రావు కోరారు. పేదల ఇళ్లను తొలగించడం ద్వారా సమస్య పరిష్కారం కాదని, వారికి ప్రత్యామ్నాయంగా హక్కు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. భూక బ్జాల వెనుక అధికారుల పాత్రపైనా దృష్టి సారించాలన్నారు. భూకబ్జాదారులు, భూమాఫియాలు కేవలం రాజకీయ అండ తోనే కాకుండా కొన్ని సందర్భాల్లో అధికారుల సహకారంతో అక్రమ భూదందలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తు న్నాయని పేర్కొన్నారు. అవినీతి, భూ లావాదేవీల్లో అక్రమా లను అరికట్టేందుకు కఠిన చర్యలు అవసరమని కోరారు. ప్రజ లకు తమ భూమిపై స్వేచ్ఛగా వెళ్లే హక్కు ఉండాలని, భూవి వాదాలను బలప్రయోగంతో పరిష్కరించే ప్రయత్నాలను అడ్డు కోవాలని సూచించారు. భూ వివాదాల్లో బౌన్సర్లను ఉపయో గించి ప్రజలను బెదిరించే పరిస్థితులు ఉండకూడదని, అలాంటి వారిని మక్కిలి విరగ్గొట్టి లోపల వేయాలని ప్రభు త్వాన్ని కోరారు. రాష్ట్రంలో బౌన్సర్ల వ్యవస్థ కొనసాగడమంటే ప్రభుత్వం విఫమైనట్లేనని కూనంనేని సాంబశివరావు పేర్కొ న్నారు.

## అవార్డు (మొదటి పేజీ తరువాయి)

పేరు సంపాదించుకున్న అనంత్ నాగ్ ఆంగ్ల చిత్రాలలో కూడా నటించారు. కన్నడ, తెలుగు, తమిళ, హిందీ, మరాఠీ భాషల్లో 250కు పైగా చిత్రాలలో నటించిన అనుభవజ్ఞుడైన భారతీయ నటుడు. తెలుగులో ప్రేమలేఖలు (1977) చిత్రంలో నటనకు గాను ఫిలింఫేర్ ఉత్తమ నటుడు అవార్డు లభించింది. రాత్రి (1992), శంఖారావం(2004), భీష్మ(2020)వంటి తెలుగు చిత్రాలలో నటించారు. సెలక్షన్ కమిటీ చేసిన సిఫార్సు మేరకు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు–2024 అత్యున్నత పుర స్కారాన్ని ఇస్తున్నట్లు ప్రకటించడానికి భారత ప్రభుత్వం ఎంతో సంతోషిస్తోంది'' అని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ద్వారా ప్రకటన వెలువడింది.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు అభి నందనలు తెలియజేశారు.''అనేక దశాబ్దాలుగా ఆయన అవి శ్రాంతంగా చిత్రపరిశ్రమలో కృషి చేశారు,సహజ నటన,అద్భు తమైన వైవిధ్యం,ప్రతిభతో భారతీయ చిత్రపరిశ్రమపై, ముఖ్యంగా కన్నడచిత్రరంగంపై చెరగని ముద్రవేశారు, ఆయన నటించిన ప్రతిపాత్రకూ అరుదైన సహజత్వాన్ని జోడించారు,విశిష్ఠ కళాకారుడైన అనంత్‌నాగ్‌కు దాదాసా హెబ్ ఫాల్కే అవార్డు సముచితమైన గౌరవం'' అని ఎక్స్ వేది కగా మోదీ అభినందనలు తెలియజేశారు.

మించినఓట, హంసగీతె, హొసనీరు, అవస్థె, గంగవ్వ గంగా మాయి,నిశాంత్,అంకుర్,మంథన్ టైటిల్స్‌గల హిందీ,కన్నడ చిత్రాలలో తన గొప్ప నటనతో గుర్తింపు పొందారు.రాజకీయ రంగంలో కూడా రాణించారు. ఎంఎల్‌సిగా,ఎంఎల్ ఎగా,బెంగళూరు పట్టణాభివృద్ధిమంత్రిగా బాధ్యతలు నిర్వ హించారు.కర్ణాటక ముఖ్యమంత్రి ఎస్.ఎం.కృష్ణ,బిజెపికి చెందిన ''ముఖ్యమంత్రి చంద్రు''లకు ప్రత్యర్థిగా జనతాదళ్ (సెక్యులర్) పార్టీ తరపున ఎన్నికల బరిలో పోటీపడ్డారు.

# భూసమస్యలకు

(మొదటి పేజీ తరువాయి)

నేతృత్వంలో 'హైపవర్ కమిటీ' ని నియమిస్తామని ప్రకటించారు. ''రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఎ''కు సంబంధించి శాసన సభలో బుధవారం జరిగిన స్వల్పకాలిక చర్చలో సభ్యులు ప్రస్తావించిన అంశాలకు సిఎం రేవంత్ రెడ్డి సమాధానమి చ్చారు. ఏ భూమిని నిషేధిత జాబితాలో చేర్చాలనే అంశంపై నిర్దేశిత విధానాన్ని అనుసరిస్తామని, ఆ అధికారం ఆర్డీవో లేదా సబ్ కలెక్టర్లకు అప్పగిస్తామన్నారు. యూఎల్‌సి భూముల విషయంలో త్వరలో నూతన విధానం తీసుకొస్తా మని, నిషేధిత జాబితాలో చేర్చే ముందు ఈకేవైసీ, ఈమె యిల్, పత్రికా ప్రకటన విధానాన్ని అనుసరిస్తామని, అభ్యంత రాలు తెలిపేందుకు 15 రోజుల గడువు కూడా ఇస్తామని ప్రక టించారు. హైదరాబాద్‌లోని ఎల్ బి నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల్లో ఏళ్ల తరబడి నివసిస్తున్న వారి సమస్యకు పరిష్కారం చూపుతామని, 118 జీఓ సమస్యను పరిష్కరిస్తా మని హామీనిచ్చారు. ప్రభుత్వ భూముల్లోని లేఅవుట్లు, నిర్మా ణాలను క్రమబద్ధీకరిస్తామని, సికింద్రాబాద్ పరిధిలో ఫ్రీహోల్డ్, భూదాన్ భూ సమస్యలను కూడా పరిష్కరిస్తామ న్నారు. సింగరేణి కార్మికుల విషయంలో అధికారిక యూని యన్ సింగరేణి సంస్థతో సంప్రదింపులు చేపట్టాలని కూనం నేని సాంబశివరావుకు సిఎం సూచించారు. ఈ విషయంలో తాము సానుకూలంగా ఉన్నామన్నారు.

**దివానీ, నాన్ దివానీ భూములు**

నిజాం హయాంలో 60 శాతం దివానీ భూములు, 40 శాతం నాన్‌దివానీ భూములుగా ఉండేవని, దివానీ భూములను కొలిచి హద్దులు నిర్ణయించారని, నాన్‌దివానీ భూముల లెక్క సరిగా తెలియదన్నారు. 1908లో తొలిసారి రెవెన్యూ విధానం, 1936లో భూ హక్కుల రికార్డు నిర్వహణ చట్టం వచ్చాయని, 1910 , 1940 మధ్య సర్వే, సెటిల్‌మెంట్ వ్యవస్థ ఏర్పడిందని వివరించారు. 1948 నుంచి 1954 వరకు ఆరేళ్ల 'చేస్సాల్ పహానీ'ని, ఆతర్వాత కాస్రా పహానీ రూపొందించారని సిఎం వివరించారు. ఈ రెండు ఆధారం గానే భూముల చరిత్ర తెలుస్తుందన్నారు. జాగీర్దారీ, ఇనాం భూములు రద్దయిన తర్వాత ప్రభుత్వ భూములుగా మారడం తోనే అసలు సమస్య మొదలైందని, హైదరాబాద్ చుట్టుపక్కల గ్రామ నక్షలు సరిగా లేకపోవడంతో రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి ప్రాంతాల్లో వివాదాలు అధికమయ్యాయని తెలి పారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు 1965లో భూదాన్ చట్టం, 1975లో గిరిజనుల భూముల రక్షణ కోసం 1 ఆఫ్ 70 చట్టం, ల్యాండ్ సీలింగ్ చట్టం, అసైన్డ్ భూముల అమ్మ కాల నిషేధిత చట్టం, 2006లో అటవీ హక్కుల చట్టం తీసుకొ చ్చారని, ఇందిరాగాంధీ హయాంలో 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు, 10 లక్షల ఎకరాల పోడు భూములు పేద లకు పంపిణీ చేశారని సిఎం గుర్తు చేశారు.

కొండలు, గుట్టలను లెక్కించినందుకే భూమి తగ్గింది...

నిజాం సర్కారు హయాంలో 60 శాతం దివానీ భూముల నుంచి వచ్చే ఆదాయంతోనే పాలన అందించారని, అనేక చారిత్రక కట్టడాలను నిర్మించారని, మిగిలిన 4 0 శాతం నాన్ దివానీ భూముల ద్వారా వచ్చే ఆదాయాన్ని నిజాం కుటుంబా నికి వాడుకున్నారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నాడు కొండలను , గుట్టలను చైన్‌లతో లెక్కించారని, కానీ ఆ కొండలు, గుట్టలు పోయిన తర్వాత భూములను లెక్కిస్తే భూమి లెక్కల్లో తేడా వచ్చిందన్నారు.

**నిషేధిత జాబితాలో కేవలం 3,73,920 ఎకరాలే..**

ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తులకు సంబంధించి మొత్తం 1,02,5250 ఎకరాల భూమి 22ఎ నిషేధిత జాబితాలో ఉన్న దని, ఇందులో ప్రైవేటు వ్యక్తులకు సంబంధించింది 3,73,920 ఎకరాల భూమి ఉన్నదని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేవాదాయ, వక్ఫ్, అటవీ శాఖ భూములు నిషేధిత జాబితాలో ఉండాల్సిందేనని,ఇది ఉమ్మడి ఎపి నుంచి నిషేధిత జాబితాలోనే ఉన్నదని వివరించారు. ఈ భూములను కూడా నిషేధిత జాబితా నుంచి తొలగించాలని బిఆర్‌ఎస్, కెసి ఆర్ చెబుతున్నారా? అని ప్రశ్నిం చారు. ఈ భూములను నిషే ధిత జాబితా నుంచి తొలగించాలంటే బిఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభు త్వాకి లేఖ రాయాలని సూచించారు. ప్రభుత్వ భూములపై నిషేధిత జాబితా నుంచి తొలగిస్తే, పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూములలో పేదలు గుడిసేల వేస్తే వాటికి పట్టాలు ఇవ్వాలని నిరంతరం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తారని సిఎం గుర్తు చేశారు. నిజాం నుంచి వచ్చిన ఇనామ్ భూము లను బిహార్ నుంచి వచ్చినవారు కొల్లగొడుతున్నారన్నారు. మైహోమ్ రామేశ్వర్‌రావుకు అసైన్డ్ భూములను కట్టబెట్టారని, సండ్ర వెంకట వీరయ్యకు అటవీభూములను, ఇండో అమెరి కన్ కోటా ఎమ్మెల్యే స్టీఫెన్‌కు రూ.50 కోట్లు విలువ చేసే భూమిని అగ్గువకు నజరానాగా ఇచ్చారని ఆరోపించారు.

**ముందు నుయ్యి... వెనకాల గొయ్యి...**

ప్రైవేటు, ప్రభుత్వం మధ్య జరిగిన లేవుట్ భూమి వివాదంలో హైకోర్ట్ ప్రైవేటుకు అనుకూలంగా తీరుపనిచ్చిందని, ఈ విష యంలో ప్రభుత్వం సుప్రీం కోర్ట్‌ను ఆశ్రయించిందని, 15 సం వత్సరాల తర్వాత ఆ భూమి ప్రభుత్వానిదేనని తీర్పు వెలువ డిందని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ తీర్పు వచ్చే సరికే సదరు ప్రైవేటు వ్యక్తి ఆ భూములను ఇతరులకు విక్రయించా రని, ప్లాట్లు కూడా కట్టుకున్నారని, ఇప్పుడు ప్రభుత్వం ఏం చేయాలని, చర్యలు తీసుకోకపోతే తాము లాలూచిపడిందని ఆరోపిస్తారని, ఒక వేళ చర్యలు తీసుకుంటే, కట్టుకున్న తర్వాత చర్యలు తీసుకుంటారా? అని ప్రభుత్వాన్ని ఆరోపిస్తా రని, ఇలాంటి విషయంలో తన పరిస్థితి ముందు నుయ్యి, వెన కాల గొయ్యి .. తరహా ఉన్నదని, తాను ఏం చేయాలని బాయిలో దుంకాలా? అని సిఎం వ్యాఖ్యానించారు.

**అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూములు :** పాక్షికంగా క్రమబద్ధీక రించిన, క్రమబద్ధీకరించని కాలనీలు.మిగులు భూముల క్రమ బద్ధీకరణ నిమిత్తం త్వరలోనే ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రవే శపెడుతుంది. ఈ పథకం పెండింగ్‌లో ఉన్న పాత దరఖాస్తు లతో పాటు కొత్త దరఖాస్తులన్నింటికీ వర్తిస్తుంది. భూముల రిజిస్ట్రేషన్, క్రమబద్ధీకరణ ప్రక్రియలు రెండూ సమాంత రంగా, ఏకకాలంలో చేపడుతాం.

అధీకృత లేఅవుట్లలోని ప్రభుత్వ భూములు కాంపిటెంట్ అథారిటీచే ఆమోదించిన లేఅవుట్లలో పెండింగ్‌లో ఉన్న రిజి స్ట్రేషన్ల దరఖాస్తులను పరిశీలించి, తగిన పరిష్కారం చూపేం దుకు వారం రోజుల్లోగా ఒక సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ సమస్యను పరిష్కరిస్తాం. ఇలాంటి ఆస్తుల క్రమబద్ధీకరణ త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నూతన పథకాన్ని ప్రవేశ పెడుతుంది.

సింగరేణి బొగ్గు గని ప్రాంతాలు (కోల్ బెల్ట్) సమస్య విష యంలో జిల్లా స్థాయి ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేస్తాం. ఈ కమిటీ పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి నిర్దేశిత అర్హత ప్రమాణాల మేరకు పరిష్కరిస్తుంది.

### 12 అంశాలు ఇవే....

జీవో నెంబర్ 59 సమస్యను కన్వేయన్స్ డీడ్స్ (హక్కు బదిలీ పత్రాలు) జారీ చేసిన 1,22,280 దరఖాస్తులను నిర్దేశిత అర్హ తల ప్రాతిపదికన తుదిగా పరిశీలించి, పరిష్కరించేందుకు ప్రభుత్వం ఒక కమిటీని నియమిస్తుంది. మిగిలిన 18,590 పెండింగ్ దరఖాస్తులు నూతన క్రబద్ధీకరణ విధానం కింద పరిష్కరిస్తాం.

జీవో నెంబర్ 118 (ఎల్‌బి నగర్ నియోజకవర్గం) ప్రకారం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నీ నిర్ణీత గడువులోగా పరిష్క రిస్తాం. పరిష్కారమైన అన్ని కేసులను వెంటనే సెక్షన్ 22 ఎ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం.

అసైన్డ్ భూములన్నీ తెలంగాణ అసైన్డ్ భూముల (బదిలీ నిషేధ) చట్టం 1977 పరిధిలోకి వస్తున్నందున, ఈ అంశంపై సమగ్ర న్యాయ సమీక్ష , విస్తృతస్థాయి సంప్రదింపులు జరిపి నిర్ణయం తీసుకుంటాం.

ఇందిరమ్మ పథకం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ప్రభుత్వ ఖర్చుతో నిర్మించిన ఇండ్ల విషయంలో విస్తృతస్థాయి సంప్రదింపులు నిర్వహిస్తాం.

ఇందిరమ్మ పథకం లబ్ధిదారుని సొంత స్థలంలో ప్రభుత్వ ఖర్చుతో నిర్మించిన ఇండ్లకు ఐదు సంవత్సరాల లాక్‌ఇన్ పీరి యడ్ (లావాదేవీల నియంత్రణ గడువు) ముగిసిన తర్వాత క్రయవిక్రయాలకు అనుమతిని మంజూరు చేస్తాం.

ప్రైవేటు పట్టా భూముల విషయంలో నాలా ఛార్జీలు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములను కలిపి క్రయవిక్రయాలకు అనుమతిస్తాం.

ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు, అనధికార లేఅవుట్లు, కాలనీలను, అనధికారిక లేఅవుట్లను నూతన క్రమబద్ధీకరణ పథకం పరిధిలోకి తీసుకొస్తాం.

సికింద్రాబాద్ పరిధిలోని లీజ్‌హోల్ ఆస్తుల ఫ్రీహోల్ క్రమబద్ధీకరణ

స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికుల అసైన్మెంట్ భూములు, భూదాన్ భూములను, నిరుపేద, బలహీన వర్గాల గృహ నిర్మాణ అవసరాల కోసం భూమిని, ఆర్థిక వనరులను సమీకరించే ఉద్దేశంతో ఈ భూములను సమగ్ర ల్యాండ్ పూలింగ్ విధానం పరిధిలోకి తీసుకొస్తాం. ఈ విధానం ద్వారా సమీకరించిన నిధులను ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గా ల్లోని నిరుపేద లబ్ధిదారులకు బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకాలకు వినియోగిస్తాం.

# నన్ను పక్కన పెట్టడం సరైన నిర్ణయమే

## సంజూ శాంసన్



భారత తుది జట్టు నుంచి తనను తప్పించడం సరైన నిర్ణయమేనని స్టార్ ఓపెనర్ సంజూ శాంసన్ తెలిపాడు. ఐపిఎల్‌లో కెప్టెన్‌గా ఇలాంటి తాను ఎన్నో చూశానని వెల్లడించాడు. అఫ్గానిస్థాన్‌తో మూడు టి20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం జరిగిన రెండో టి20లో సమష్టిగా రాణించిన భారత్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో సంజూ శాంసన్(22 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సర్లతో 57) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగాడు. అయితే టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీని కాదని సంజూ శాంసన్‌ను ఆడించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఐసిసి టి–20 ప్రపంచకప్ 2026లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచిన సంజూ.. ఆ తర్వాత ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలో వరుసగా విఫలమయ్యాడు. దాంతో అతన్ని పక్కనపెట్టి వైభవ్ సూర్యవంశీకి మేనేజ్‌మెంట్ అవకాశం ఇచ్చింది. జింబాబ్వే పర్యటనకు సంజూను దూరంగా ఉంచింది. ఈ అవకాశాన్ని వైభవ్ సద్వినియోగం చేసుకున్నాడు. జింబాబ్వే పర్యటనలో టాప్ స్కోరర్‌గా నిలిచి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు.

**గంభీర్ నాతో మాట్లాడాడు...** 15ఏళ్ల వయసులోనే వైభవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆకట్టుకోవడంతో సంజూ శాంసన్ ప్రదర్శనను జనాలు మర్చిపోయారు. రెండో టీ20 అనంతరం ఇదే విషయాన్ని సంజూ శాంసన్ ముందు ప్రస్తావించగా.. ఇది సహజమేనని అభిప్రాయపడ్డాడు. తనను తప్పించే విషయంలో కెప్టెన్ తప్పేం లేదన్నాడు. అయితే ఓ ఆటగాడిని తప్పించాలనుకున్నప్పుడు సరిగ్గా కమ్యూనికేట్ చేయాలని, ఆ విషయంలో గంభీర్ తనతో సుదీర్ఘంగా మాట్లాడాడని తెలిపాడు. 'కొన్ని వైఫల్యాల తర్వాత విమర్శలు రావడం సహజమే. భారత క్రికెటర్‌గా వైఫల్యాలను తట్టుకోవడం అంత ఈజీ కాదు. కానీ అలాంటి సమయాల్లోనే అనుభవం నాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. వీలైనంత వరకు విమర్శలను పక్కనపెట్టేందుకు ప్రయత్నిస్తా. ప్రతి మ్యాచ్లోనూ ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగి పరుగులు సాధించేందుకు ప్రయత్నిస్తా. విఫలమైతే మళ్లీ విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిసినా.. రిస్క్ తీసుకొని షాట్స్ ఆడుతాను.

**ఓ కెప్టెన్‌గా అర్థం చేసుకోగలను..** జట్టు కెప్టెన్‌గా ఆటగాళ్ల ఎంపిక విషయంలో ఎదురయ్యే సవాళ్లు ఏంటో నాకూ బాగా తెలుసు. ఐపీఎల్లో కెప్టెన్‌గా చేశా. నా పరిధిలో ఉన్న విషయాలపై ఎలా దృష్టి పెట్టాలో నాకు తెలుసు. దేశం కోసం, జట్టు కోసం ఆడుతున్నప్పుడు మ్యాచ్ గెలవడమే మా ఏకైక లక్ష్యం. ఆ తర్వాతే వ్యక్తిగత విషయాలు. ఓ 15 ఏళ్ల కుర్రాడు భారీగా పరుగులు చేసి రెడీగా ఉన్నాడు. అంతకుముందు ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నేను నిలిచా. కానీ ఆ తర్వాత ఆ కుర్రాడు అద్భుతంగా ఆడాడు. ఆ సమయంలో నేను ఓ రెండు మ్యాచ్లో విఫలమయ్యాను. ఆ కుర్రాడిని ఆడించాలని మేనేజ్మెంట్ భావించింది. కెప్టెన్సీ కోణంలో అది సరైన నిర్ణయమే. ఐపీఎల్లోనూ ఇలాంటివి ఎన్నో చూశా. అయితే తప్పించాలనుకునే ప్లేయర్‌గా సరిగ్గా కమ్యూనికేట్ చేయడం ముఖ్యం. ఆ విషయంలో గంభీర్ నాతో సుదీర్ఘంగా మాట్లాడాడు. 'అని సంజూ చెప్పుకొచ్చాడు.


# పాక్ క్రికెటర్‌ను వెనక్కి నెట్టి టాప్‌లో అభిషేక్‌శర్మ



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసిసి) తాజాగా విడుదల చేసిన టి20 ర్యాంకింగ్సలో టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ దుమ్మురేపాడు. అఫ్గాస్థాన్‌తో టీ20 సిరీస్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన అభిషేక్ శర్మ.. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి టాప్2 ర్యాంక్ అందుకున్నాడు. ఈ క్రమంలో పాకిస్థాన్ బ్యాటర్ షాహిబ్జాద ఫర్హాన్‌ను వెనక్కి నెట్టాడు. భారత్‌కు చెందిన ఇషాన్ కిషన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా న్యూఢిల్లీ వేదికగా అఫ్గానిస్థాన్‌లో జరిగిన తొలి రెండు మ్యాచ్లో అభిషేక్ శర్మ 82, 39 పరుగులతో రాణించాడు. దాంతో ఈ సిరీస్‌ను టీమిండియా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది. ఈ ప్రదర్శనతో అభిషేక్ శర్మ.. ఒక స్థానం ఎగబాకి రెండో స్థానంలో నిలిచాడు. ఇషాన్ కిషన్ అగ్రస్థానానికి చేరువయ్యాడు. ప్రస్తుతం ఈఇద్దరి మధ్య వ్యత్యాసం 51 రేటింగ్ పాయింట్స్ మాత్రమే. గతంలో అభిషేక్‌శర్మ టాప్ ర్యాంకులో కొనసాగగా.. ఇషాన్ కిషన్ అద్వితీయమైన బ్యాటింగ్‌తో టాప్ ప్లేస్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో టీ20లో హాఫ్ సెంచరీతో ఫామ్ అందుకున్న సంజూ శాంసన్(57).. నాలుగు స్థానాలు ఎగబాకి 30వ స్థానంలో నిలిచాడు. ఆఖరి టీ20లో అభిషేక్ చెలరేగితే టాప్ ర్యాంక్ అందుకునే అవకాశం ఉంది.

**అభిషేక్ శర్మ విధ్వంసం.. అఫ్గాన్‌పై భారత్ ఘన విజయం!..** ఈ సిరీస్లో బ్యాటింగ్ అవకాశం రాని తిలక్ వర్మ ఒక స్థానం దిగజారి 8వ స్థానంతో సరిపెట్టుకున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో వరుణ్ చక్రవర్తి రెండు స్థానాలు ఎగబాకి ఐదో స్థానంలో నిలిచాడు. జస్ప్రీత్ బుమ్రా ఏకంగా 7 స్థానాలు ఎగబాకి టాప్10 ర్యాంక్ అందుకోగా.. అర్ష్‌దీప్ సింగ్ 11స్థానాలు మెరుగుపర్చుకొని 14వ స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఆల్‌రౌండర్ల ర్యాంకుల్లో హార్దిక్ పాండ్యా రెండు స్థానాలు దిగజారగా.. శివమ్ దూబే 3 స్థానాలు కోల్పోయాడు. భారత్, అఫ్గానిస్థాన్ మధ్య ఆఖరి టీ20 గురువారం జరగనుంది. ఈ నెలాఖరులో ఆసియా గేమ్స్ 2026 కోసం భారత జట్టు జపాన్‌కు వెళ్లనుంది. అక్కడ జపాన్‌తో ఏకైక టీ20 కూడా ఆడనుంది.

## డెనిసోవన్ల జీవితాలను
# వివరిస్తున్న చైనా గుహ






మనుషుల పరిణామ చరిత్రలో డెనిసోవన్లు ఇప్పటికీ అనేక ప్రశ్నలకు సమాధానం ఇవ్వని పురాతన మానవ సమూహం. దక్షిణ సైబీరియాలోని డెనిసోవా గుహలో లభించిన చిన్న ఎముకలోని డిఎన్ఎ ఆధారంగా వీరిని తొలిసారి 16 ఏళ్ల క్రితం గుర్తించారు. ఆ తర్వాత తూర్పు ఆసియాలో కొన్ని డెనిసోవన్ అవశేషాలు లభించినప్పటికీ, వారు ఎలాంటి పనిముట్లు తయారు చేసేవారు, ఏ జంతువులను వేటాడేవారు, ఎలాంటి వాతావరణంలో జీవించేవారు అనే విషయాలపై స్పష్టమైన ఆధారాలు చాలా తక్కువగా ఉన్నాయి. చైనాలోని యున్నాన్ ప్రావిన్స్‌లో ఉన్న బియాన్ఫు గుహ ఈ పరిస్థితిని మార్చే ముఖ్యమైన ఆధారాలను అందించింది. 2019లో అక్కడి కార్మికులు జంతువుల శిలాజాలను గుర్తించడంతో పురావస్తు శాస్త్రవేత్తలు తవ్వకాలు ప్రారంభించారు. 6.6 మీటర్ల లోతు వరకు తవ్వి 18 మట్టి పొరలను గుర్తించారు. వాటిలో పది పొరల్లో మానవులు ఉపయోగించిన వస్తువులు కనిపించాయి. ఈ ప్రాంతంలో లభించిన 64,000కు పైగా ఎముక ముక్కలను పరిశీలించగా, మూడు మానవ అవశేషాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. డిఎన్ఎ దొరకకపోయినా, ఎముకలు, దంతాల్లోని ప్రోటీన్లలో డెనిసోవన్లకు ప్రత్యేకమైన లక్షణాలు కనిపించాయి. అవి 'హోమోసెపియన్' లేదా నియాండర్తల్లకు సంబంధించినవి కావని పరిశోధకులు నిర్ధారించారు. అవశేషాల వయసు సుమారు 1.34 లక్షల నుంచి 1.67 లక్షల సంవత్సరాల మధ్యగా తేలింది. అక్కడి రాతి పనిముట్లు మాత్రం 70,000 నుంచి 1,90,000 సంవత్సరాల మధ్య కాలానికి చెందినవిగా గుర్తించారు. డెనిసోవన్లు తయారు చేసిన 1,366 రాతి వస్తువులు లభించాయి. స్క్రేపర్లు, చాపర్లు, రాతి ముక్కలు వంటి సరళమైన పనిముట్లు వాటిలో ఉన్నాయి. అయితే వేటలో మాత్రం వీరు నైపుణ్యం చూపినట్లు ఆధారాలు చెబుతున్నాయి. జింకలు, బోవిడ్లు, ఖడ్గమృగాలు, హైనాలు, వెదురు ఎలుకలకు చెందిన 1,654 జంతు ఎముకలను పరిశోధకులు గుర్తించారు. అనేక ఎముకలపై మాంసం కోసిన ఆనవాళ్లు కనిపించాయి. జింకలు, బోవిడ్లు వీరి ప్రధాన వేట జంతువులుగా కనిపిస్తున్నాయి. రాతి పనిముట్లు సాధారణంగా ఉండటానికి కారణం వారు ఎముక, కలప, వెదురు పనిముట్లను ఎక్కువగా ఉపయోగించి ఉండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. బియాన్ఫు ప్రాంతంలోని సమశీతోష్ణ వాతావరణం, సమృద్ధిగా లభించిన వన్యప్రాణులు డెనిసోవన్లకు అనుకూలంగా ఉండేవి. సైబీరియా లేదా టిబెట్లో ఎదురైన తీవ్రమైన చలి, తక్కువ ఆక్సిజన్ వంటి పరిస్థితులతో పోలిస్తే ఇది వారి సహజ నివాస ప్రాంతానికి దగ్గరగా ఉండవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ గుహలో లభించిన మానవ అవశేషాలు, పనిముట్లు, జంతు ఎముకలు, పర్యావరణ ఆధారాలు కలిపి డెనిసోవన్ల జీవన విధానాన్ని అర్థం చేసుకోవడానికి అరుదైన అవకాశం కల్పిస్తున్నాయి.

# పురాతన లిఖిత పాఠ్యం..



ఇటలీకి చెందిన పురావస్తు శాస్త్రవేత్త లుయిగి పెర్నియర్ 1908లో కనుగొన్న, క్రీ.పూ. 1850–1600 కాలానికి చెందిన ఫైస్టోస్ డిస్క్‌ను ప్రపంచంలోనే అత్యంత పురాతన లిఖిత పాఠ్యంగా పేర్కొంటారు. క్రీట్‌లోని ఫైస్టోస్ మినోవన్ రాజభవనంలో చెదరని స్థితిలో ఉన్న భూగర్భ 'ఆలయ నిల్వగది'లోని ప్రధాన గదిలో, 'ఆర్కైవ్ చాంబర్'కు చెందిన నిల్వ ప్రాంతాల సమీపంలో ఇది బయటపడింది. ఈ డిస్క్ కాల్చిన మట్టితో తయారైంది. దీని వ్యాసం సుమారు 15 సెంటీమీటర్లు. మినోవన్ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఇలాంటి డిస్క్ మరొకటి లభించలేదు. డిస్క్‌కు రెండు వైపులా 45 రకాల సంకేతాలతో కూడిన లిపి ఉంది. మట్టి తడిగా ఉన్నప్పుడే ముద్రలతో ఈ సంకేతాలను అచ్చు వేశారు. అంచు నుంచి మధ్య భాగం వరకు సర్పిలాకారంలో లిపి సాగుతుంది. ప్రతి సంకేతం ఒక అక్షరాన్ని సూచిస్తుందని భావిస్తున్నారు. పదాలను నిలువు గీతలు వేరు చేస్తాయి. ఈ 45 రకాల సంకేతాల్లో మనుషుల ఆకృతులు, పురుషులు, మహిళలు, చేపలు, పక్షులు, కీటకాలు, పడవలు, నాగళ్లు, ఇతర పనిముట్లు, రోసెట్లు వంటి చిత్రాలు ఉన్నాయి. కొన్ని సంకేతాలు ధ్వనిని సూచించకుండా వస్తువులు లేదా భావాలను సూచించే చిత్రలిపి సంకేతాలుగా కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు ఈ డిస్క్‌లోని పాఠ్యాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేకపోయారు. కొందరు దీనిని పేర్ల జాబితాగా, మరికొందరు ఫైస్టోస్ రాజభవన నిర్మాణానికి సంబంధించిన పాఠ్యంగా భావించారు. అయితే కొన్ని సంకేతాల సమూహాలు 'పల్లవి'లా పదేపదే కనిపిస్తున్నందున, ఇది మతపరమైన స్తోత్రం కావచ్చనే అభిప్రాయానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంది. ఆర్కలోకోరి గుహలో లభించిన గొడ్డలిపై ఇలాంటి సంకేతాలు కనిపించడం వల్ల దీని మూలం క్రీట్ ద్వీపంతో సంబంధం ఉన్నదనే వాదనకు మరింత బలం చేకూరింది.


కోరుట్లలో...


కామారెడ్డిలో...


నాగర్‌కర్నూల్‌లో...


మేడ్చల్...కాప్రాలో...

# తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో భూపోరాటాలు

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
### సిపిఐ ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాల ర్యాలీలు, సభలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో మరిన్ని భూపోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లో సిపిఐ ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎఐటియుసి కొమరయ్య భవన్ నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా బస్టాండ్ వద్ద గల అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అధ్యక్షత వహించగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఏ సంబంధం లేని బిజెపి ఈ ప్రభుత్వాలు చరిత్రను వక్రీకరిస్తుందని శ్రీనివాసరావు విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు మోటపలుకుల రమేష్, జి.సుధాకర్ రెడ్డి, సోతుకు ప్రవీణ్, ఫైండ్ల శాంతి కుమార్, కొరిమి సుగుణ, 24వ వార్డు కౌన్సిలర్ వేముల జ్యోతి, నేరెళ్ల జోసెఫ్, శ్రీకాంత్, అన్నారపు రాజేందర్, ఆసిఫ్ పాషా, తాళ్ల పోశం, రవికుమార్, గోలి లావణ్య, గంప శ్రావణి, గడ్డం స్వరూప, మట్టి నాగమణి, పెద్దమామల సంధ్య, సుభద్ర పాల్గొన్నారు.

**కొణిజర్ల :** తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న గడల సీతారామయ్య పోరాట యోధుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లా కొణిచర్ల మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా గడల సీతారామయ్య స్తూపం వద్ద బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, దొండపాటి రమేష్, పాపగంటి సుదర్శన్, కోటేశ్వరరావు, స్వర్ణ రమేష్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, గడల భాస్కర్, గడల సీతారామయ్య, చల్లా మోహన్‌రావు, ఉప సర్పంచ్ చల్లా నర్సింహారావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు బానోత్ రామయ్య, లేడిబోయిన సైదులు, బాసా వెంకటేశ్వర్లు, విష్ణుమూర్తి, తుప్పతి మల్లికార్జున్, పోట్లపల్లి నర్సింహారావు, గడల చిన్న సూర్యనారాయణ, శ్రీనివాస్, నాగరాజు, బాషా, కృష్ణయ్య, రాములు పాల్గొన్నారు.

**కోరుట్ల :** సెప్టెంబర్ 17న సాయుధ పోరాట దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేణి శంకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా బుధవారం కోరుట్లలో జరిగిన ముగింపు సభలో కలవేణి శంకర్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ తుల రాజేందర్రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, సుతారి రాములు, గణేష్, ములుగురి హనుమంతు, ఎండి.ఉస్మాన్ కిరణ్, శ్రీగాద దేవదాస్, ఏన్నం రాధ, రామిల్ల రాంబాబు, తిప్పర్తి రమేష్, సమీర్, అందే వంశీకృష్ణ, పాల్గొన్నారు.

**కామారెడ్డి :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రం మున్సిపల్ కార్యాలయం ఎదుట కామారెడ్డి పట్టణానికి చెందిన సాయుధ పోరాట యోధుడు పణిహారం రంగాచారికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్.దశరథ్, రాజిరెడ్డి, రాజేశ్వర్, లక్ష్మ ణ్, శ్రీనివాస్, బైరమ్మ, పద్మ, రాజమణి, లక్ష్మి , మైపాల్ శ్రీనివాస్, దేవయ్య, గౌతమ్, నర్సింలు, బాబు రాజారాం, జిరాజు పాల్గొన్నారు

**కాప్రా :** తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట చరిత్రను మతపరమైన కోణంలోకి వక్రీకరించటం, కమ్యూనిస్టుల పాత్రను విస్మరించటం చారిత్రక వాస్తవాలను వక్రీకరించటమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్.బోస్ స్పష్టం చేశారు. ఎఐవైఎఫ్ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో బుధవారం ఇసిఐఎల్‌లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో నారా నర్సింహ, రాజ్‌కుమార్‌ల అధ్యక్షతన తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట చరిత్ర వక్రీకరణ, వాస్తవాలు అన్న అంశంపై జరిగిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, నాయకులు రిషిత, సతీష్ కుమార్, గిరిబాబు, చంద్రశేఖర్, ఎండి బషీర్ అలీ, మహేష్, రాంనారాయణ పాల్గొన్నారు.

**తొర్రూరు :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని వెంకటాపురంలో మొగుళ్ల మల్లయ్య, హరిపిరాల గ్రామంలోని వల్లపు కొమురెల్లి, తొర్రూరు పట్టణ కేంద్రంలోని మన్నూరు వెంకటయ్య, అమ్మాపురం గ్రామంలోని తమ్మెర వెంకట్రాంనర్సయ్య, పబ్బోజు వీరభద్రయ్య, గూడెల్లి ఎల్లయ్య, జలగం సోమయ్య, తంగిరాల ప్రసాదరావు, గాదరబోయిన కొమురయ్య, బొల్లం వెంకయ్య, పంజాల రామస్వామి, కొత్తూరు నర్సయ్య డొంక రాములు, మూడు రాంరెడ్డి, గుంటుక ఐలయ్య, కొలిపాక సోమన్నల స్థూపాలకు పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, నాయకులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, ఓమ బిక్షపతి, తొర్రూరు మండల కార్యదర్శి బందు మహేందర్, గణపురం లక్ష్మ ణ్, పేరబోయిన కిరణ్‌కుమార్, బూరుగు యాదగిరి, వల్లపు వెంకన్న, ముద్దరబోయిన వెంకన్న, వార్డు సభ్యులు యాకయ్య, కోటగిరి యాకాంతం, కృష్ణ, బొల్లు శ్రీను, మంగళపల్లి బిక్షపతి, కిషన్, పంజాల పాపయ్య, నక్కిరెడ్డి సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట హక్కులు కమ్యూనిస్టులవేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మున్ననూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సాయుధ పోరాట యోధుడు రాములు స్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ, ఫయాజ్, నాయకులు మారేడు శివశంకర్, బలుమాల ప్రేమ్ కుమార్, గోపాల్, నరసింహ, డాక్టర్ శ్రీను, పరుశురాములు, జాజాల శ్రీను, శివకృష్ణ, సయ్యద్, మొగిల్ల శ్రీను, సంతోష్, మల్లయ్య, నరసింహ, రామకృష్ణ సి,యాదగిరి, ఎన్.మధు, బాలాజీ, లోకేష్, శ్రీధర్, బద్రు, అతిరాం, ప్రకాష్ పాల్గొన్నారు.

**మునగాల :** సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నాయకులు సారెడ్డి రాఘవరెడ్డి, శ్రీనివాస్, బుర్రి శ్రీనివాస్, చంద్రయ్య, స్టాలిన్, ఉప్పుల యుగేందర్ రెడ్డి, కందిబండ సత్యనారాయణ పాల్గొన్నారు.

**తిమ్మాపూర్ :** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు అనభేరి ప్రభాకర్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, నాయకులు పొనగంటి కేదారి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నాయకులు న్యాలపట్ల రాజు, బోయిని తిరుపతి, సూరం మల్లేశం, పిట్టల శ్రీనివాస్, కాంతాల తిరుపతిరెడ్డి, ముత్త ఎల్లస్వామి, గూడెపు రమేశ్, మర్రి కొమురయ్య, భద్రయ్య, సత్తయ్య, ఐలయ్య, మేకల శ్రీను, రాజయ్య, రమేశ్ పాల్గొన్నారు.

**హాజీపూర్:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సెప్టెంబర్ 17న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మ ణ్, హాజీపూర్ మండల కార్యదర్శి దేవి పోచన్న పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రొంటాల శ్యామ్, జూల మోహన్, జాలిగాపు రాజు, జనగామ బానేష్, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


భూపాలపల్లిలో...


ఖమ్మం... కొణిజర్లలో...


కరీంనగర్...తిమ్మాపూర్‌లో...


తొర్రూరులో...


మంచిర్యాల...హాజీపూర్‌లో...


సూర్యాపేట...మునగాలలో...

ప్రజాపక్షం
Telugu National Daily
ఖమ్మం
గురువారం
17-09-2026
www.prajapaksham.in
LOCAL NEWS స్థానికం LOCAL NEWS



## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం ఒకటవ డివిజన్లోని పానగల్ పచ్చల సోమేశ్వరాలయం లో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు మేయర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా డిజిటలైజ్ చేసి పంపిణీ చేయడం సంతోషకరమైన విషయమని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నల్లగొండ పట్టణంలోని 48 డివిజన్ల పరిధిలో 42,855 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరయ్యాయని, వాటిని ఆయా వార్డుల్లో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో స్మార్ట్ రేషన్ కార్డుల విధానం అమలు చేస్తున్నామని, దీనివల్ల రేషన్ పంపిణీలో పారదర్శకత పెరిగి అవకతవకలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి,తహసిల్దార్ పరుశురాములు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,కార్పొరేటర్ నాగరాజు,వేణుగోపాల్ రెడ్డి,వార్డు ఆఫీసర్ అనిల్,లబ్ధిదారులు పాల్గొన్నారు .

## నిరంతరం ప్రజలకు వైద్య సేవలు

డిఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** సబ్ సెంటర్ పరిధిలోని ప్రజలకు నిరంతరం నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.రాహుల్ ఆదేశించారు. బుధవారం నల్లగొండ మండలంలోని రాములబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కథల్‌గూడ సబ్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సబ్ సెంటర్‌లోని రికార్డులు,రిజిస్టర్లు,మందుల నిల్వ,అందుబాటులో ఉన్న వైద్య సేవలను పరిశీలించారు.విధుల్లో ఉన్న వైద్యాధికారి,సిబ్బందితో మాట్లాడి డీఎంహెచ్ఓ అన్ని రికార్డులు,రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అత్యవసర, ముఖ్యమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సబ్ సెంటర్ పరిధిలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు నిరంతరం అందించాలని సూచించారు.వారి ఆరోగ్య అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ తనిఖీలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నాగేష్,హెచ్ఈఈఓ అంజయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## కార్మికుల కుటుంబాలకు అండగా ఇ-శ్రమ్ ఇన్సూరెన్స్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** వివిధ రంగాల్లో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మిక కుటుంబాలకు అండగా ఇశ్రమ్ ఇన్సూరెన్స్ నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర రీజనల్ డైరెక్టర్ ఎమ్.ఆర్ దేశ్‌పాండే అన్నారు. బుధవారం పట్టణంలోని పద్మశాలి భవన్‌లో జాతీయ కార్మిక విద్యా దినోత్సవం సందర్భంగా ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈశ్రమ్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి 100 మంది కార్మికులకు ఈశ్రమ్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేషనల్ వర్కర్స్ ఎడ్యుకేషన్ డే ను ప్రతి కార్మికుడు పండుగల జరుపుకోవాలని, కార్మికుల హక్కుల చట్టాలను రక్షించుకోవడానికి అవగాహన కల్పించడం కోసం 1958 సంవత్సరం సెప్టెంబర్ 16న కార్మిక విద్యాసంస్థ ఇండోర్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు వివిధ రంగాలలో పనిచేసే కార్మికులందరూ కూడా ఇశ్రమ్ ఇన్సూరెన్స్ కార్డు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ మహేశ్వర్ బాబు, సీనియర్ ఆఫీసర్లు సంశీర్, అభిలాష్, నరసింహ, సర్పంచ్ రాధా నాగరాజు, కౌన్సిలర్ సుష్మమురళి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బంటు చుక్కయ్య, నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య పాల్గొన్నారు.

## 'వెంటాడే కలాలు' జన్మస్థలి కోదాడ

**ప్రజాపక్షం/కోదాడ :** తెలుగు సాహిత్య చరిత్రలో ఒక అధ్యాయంగా నిలిచిన వెంటాడే కలాలు వెనుకబడిన కులాలు సంకలనానికి కోదాడ జన్మస్థలి కావడం గర్వకారణంగా ఉందని పుస్తక సంపాదకుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలురు గౌరీ శంకర్ అన్నారు. ఓనమాలు దిద్దించి నడక నేర్పిన నడిగూడెం, సామాజిక స్పృహనందించిన కోదాడ మట్టిస్ఫూర్తితోనే వెంటాడే కలాలు సంకలనం తీసుకువచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 20న జరిగే బిసి కవుల అలాయ్ బలాయ్ వెంటాడే కలాలు పుస్తక రజతోత్సవ సందర్భంగా కోదాడలో బుధవారం త్రివేణి డిగ్రీ కళాశాలలో రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2001లో పల్లెలు ఛిద్రమై, కులవృత్తులు ధ్వంసమై, బడుగుల బతుకులు అల్లకల్లోలమైపోతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో వెంటాడే కలాలు సంకలనం తీసుకురావడం జరిగిందన్నారు. అనంతరం పుస్తక సంపాదకులు కవి జూలూరు గౌరీశంకర్‌ను త్రివేణి, వాగ్దేవి, రేస్ కళాశాలల చైర్మన్ బాణాల వసంత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామనర్సయ్య, హరికిషన్, పొట్ట జగన్నాథం, షేక్ మీరా, డిఎన్ స్వామి, జివిఎల్‌ఎన్‌రెడ్డి, రాయపూడి చిన్ని, వేముల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టుల పోరాట ఫలితం తెలంగాణకు విముక్తి

సాయుధ పోరాట వారోత్సవాలలో వక్తల ఉద్బోధ

తెలంగాణ సాయుధ పోరాటాల స్ఫూర్తిని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని డిమాండ్




**ప్రజాపక్షం/కోదాడ :** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే తెలంగాణకు విముక్తి లభించిందని ప్రజాచైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య అన్నారు. బుధవారం కోదాడ ఎమ్మెస్ కళాశాలలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎంతో మంది కమ్యూనిస్టు నేతలు తమ జీవితాలను తృణప్రాయంగా త్యజించి నిజాముకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు నాగమణి, రామనర్సయ్య, స్వామి, జివిఎల్‌ఎన్‌రెడ్డి, హరికిషన్ రావు, అప్పిరెడ్డి, ఎస్ఎస్‌రావు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచంలోని పలు పోరాటాలకు దిక్సూచిగా నిలిచిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా మండలంలోని సీదుగూడెం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,సిపిఐ సీనియర్ నాయకులు వాకిటి సాయిరెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉడుత రామలింగం,ఎఐవైఎఫ్ నాయకులు కొండూరు వెంకటేష్,బద్దుల సుధాకర్,దాసరి కృష్ణ,రోషనగారి అంజయ్య,కుంటి పాపయ్య,ఉబ్బు సుదర్శన్,దాసరి యాదయ్య,గుండెబోయిన భాస్కర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మర్రిగూడ:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయమని, భూస్వామ్య, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతులు, కూలీలు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ అన్నారు. మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 78వ వారోత్సవాలను సిపిఐతిరుగండ్లపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు జక్కల అంజయ్య, కొట్టాల సర్పంచ్ కళ్లెట్ల లింగయ్య,కర్నాటి అంజయ్య,గ్రామ శాఖ నాయకులు నరసింహ, తమ్మడపల్లి గ్రామ శాఖ నాయకులు బాలకిషన్, మావిళ్ల వెంకటేష్,అనిల్, మాజీ ఉప సర్పంచ్ కొట్ట మల్లేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల:** సాయుధ పోరాట యోధుల త్యాగాలు వెలకట్టలేనివని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర అన్నారు. 78వ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని సిపిఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా వెళ్ళి గుండాల మండల పరిధిలోని సుద్దాల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు సుద్దాల హనుమంతు, పడకంటి రామస్వామి, అనంతారం గ్రామానికి చెందిన అంబాల వీరస్వామి, మరిపడిగ గ్రామానికి చెందిన చాంద్ పాషా, పాల్వాయి రామ్‌రెడ్డి, సింగారం రాజు, గాదె రాజు, రామచంద్రు, మల్లయ్య, భాగ్య, గుర్రం యాదగిరిరెడ్డిల స్మారక స్థూపాలకు నివాళులర్పించి వారి పోరాట చరిత్రను గ్రామాల్లో వివరించారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టిచారికి విముక్తి కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో యోధుల పాత్రలను గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటాల స్ఫూర్తిని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు కొమురయ్య, స్వామి, పుల్లయ్య, బిక్షం, పృథ్వి, చంద్రయ్య, వెంకటయ్య, యాదయ్య, బక్కయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.







## దామరచర్లలో ఘనంగా ఎస్‌టియు సభ్యత్వ నమోదు

ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా కృషి చేయాలి

**ప్రజాపక్షం/నల్లగొండ(దామరచర్ల) :** స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్‌టియూటిఎస్) దామరచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ కొనకంచి వీర రాఘవులు,ఎస్‌టియూటిఎస్ నల్లగొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం,హక్కుల పరిరక్షణ, విద్యారంగ అభివృద్ధి కోసం సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలు,విద్యా వ్యవస్థ బలోపేతం కోసం సంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.ప్రతి ఉపాధ్యాయుడు సంఘ సభ్యత్వం తీసుకుని ఐక్యతను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు యమగాని సూర్యం,ప్రధాన కార్యదర్శి ధరావత్ రవీంద్ర నాయక్, నల్లగొండ జిల్లా ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ మండల అధ్యక్షుడు అంబటి వీరనారాయణ,జిల్లా నాయకులు రమావత్ రామ్ సింగ్, ఆం గోతు లాలు, త్రిపురారం మండల శాఖ అధ్యక్షుడు శ్రీను పాల్గొన్నారు.

## విద్యార్థులు నిరంతర కృషితో లక్ష్యాలు సాధించాలి

సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె. నరసింహ్మా




**ప్రజాపక్షం/సూర్యాపేట :** విద్యార్థులు నిరంతర కృషి ద్వారా లక్ష్యాలను సాధించాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన ఎక్స్‌పర్ట్ టాక్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశలోనే జీవితానికి ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని, ఆ లక్ష్య సాధన కోసం క్రమశిక్షణతో నిరంతరం శ్రమించాలని సూచించారు. చదువు అనేది కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా, జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ఉపయోగపడే గొప్ప సాధనమని తెలిపారు. పిఎంశ్రీ పాఠశాలగా జిల్లా పరిషత్ హైస్కూల్ ఎంపిక కావడం విద్యార్థులకు ఎంతో మంచి అవకాశమన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, పాఠశాలలో అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. పిఎంశ్రీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ అదృష్టాన్ని అవకాశంగా భావించి, దానిని విజయంగా మలుచుకోవాలని అన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలు, కలలను నెరవేర్చే దిశగా అనుక్షణం కృషి చేయాలని సూచించారు. మహానుభావులు, గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు, వారి విజయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కలలు కనడం మాత్రమే కాదు ఆ కలలను సాకారం చేసుకునేందుకు క్రమశిక్షణతో సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ప్రసన్న కుమార్, సిఐ వెంకటయ్య, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, సైబర్ సెక్యూరిటి ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నారాయణ, ఎస్ఐలు యాదవేందర్ రెడ్డి, సాయిరాం, హరికృష్ణ, భరోసా ఎస్ఐ మౌనిక, షీ టీం ఎస్ఐ నీలిమ, పాఠశాల హెడ్ మాస్టర్ గోలి పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఈ నెల 17న (గురువారం) జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.బుధవారం కలెక్టర్, జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తో కలిసి పరేడ్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఉదయం 10 గంటలకు మంత్రి కోమటిరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారని,జిల్లా అధికారులు సిబ్బందితో సహా ఉదయం 9.30 గంటలకే మైదానంలో హాజరుకావాలని సూచించారు.పతాక ఆవిష్కరణ అనంతరం ముఖ్య అతిథి జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని,అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్,ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయక కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, డీఆర్వో దశరథ్, ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి,డీఈవో,డీవైఈవో సుశీంధర్ రావు, దశ్రు నాయక్, మున్సిపల్ కమిషనర్ వంశీ, తహసీల్దార్ పరుశురాం పాల్గొన్నారు.

## 30 ఏళ్ల పోరాటంలో విజయమే లక్ష్యంగా కలిసి నడుద్దాం



నల్లగొండ నగరంలో ఈనెల 18,19న్న జర్నలిస్టుల దీక్షల

ఇంటి స్థలాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కదలిరండి

**ప్రజాపక్షం/నల్లగొండ:** టియుడబ్ల్యుజె(ఐజెయు) ఆధ్వర్యంలో ఈనెల 18,19వ తేదీల్లో నల్లగొండ కలెక్టరేట్ ఎదుట జరిగే జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి కోరారు. రెండు రోజులపాటు జరిగే జర్నలిస్టుల దీక్షలకు సంఘీభావం తెలపాలని కోరుతూ ఇప్పటికే అధికార,ప్రతిపక్ష పార్టీల నాయకులను యూనియన్ నాయకులు కలసి ఆహ్వానం లేఖలను అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూగత 30 సంవత్సరాలుగా నల్లగొండలో పనిచేసే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడంతో జర్నలిస్టులు తీవ్ర నిరాశ నిస్పృహలతో ఉన్నారని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి చెందిన జర్నలిస్టులు ఇంటి స్థలంతో పాటు ఇల్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నల్లగొండ నగరంలో పనిచేస్తున్న జర్నలిస్టుల బాధలను ప్రభుత్వం ఇప్పటికైనా అర్థం చేసుకొని ఇంటి స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈనెల 18,19వ తేదీల్లో రెండు రోజులపాటు జరిగే రిలే నిరాహార దీక్షలో నల్లగొండ పట్టణంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా,ఫోటో జర్నలిస్టులు,వీడియో జర్నలిస్టులు, చిన్న పత్రికల జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 18వ తేదీన ప్రతిపక్ష పార్టీల నాయకులు దీక్షలకు సంఘీభావం తెలియజేస్తారని, 19వ తేదీన దీక్షా శిబిరాన్ని అధికార పార్టీ నేతలు ప్రజాప్రతిని సందర్శించి మద్దతు పలకనున్నారని తెలిపారు. నల్లగొండలో జరిగే దీక్షలకు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున వచ్చి సంఘీభావం తెలియజేయాలని కోరారు.

## మృతదేహంతో కుటుంబ సభ్యుల ధర్నా



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** మండలంలోని దిర్శించర్ల గ్రామంలో బుధవారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు మృతదేహంతో ధర్నాకు దిగారు. మూడు రోజుల క్రితం ఓ ఇంటి నిర్మాణ సమయంలో అంతని సావిత్రి అనే కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి కొంత నష్టపరిహారం అందిస్తామని రెండు రోజుల క్రితం యజమాని హామీ ఇచ్చి మాట తప్పడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేసి నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు.

# మేళ్లచెరువును వణికిస్తున్న జ్వరాలు



కరువు కోరల్లో చిక్కి

వైద్య ఖర్చుల భారంతో నలిగిపోతున్న ప్రజలు

**ప్రజాపక్షం/మేళ్లచెరువు :** మేళ్ళచెరువులో ఆరోగ్య అత్యవసర పరిస్థితిని తలపించేలా వాతావరణం నెలకొంది. గత వారం రోజులుగా గ్రామంలో వైరల్ జ్వరాలు విపరీతంగా పంజా విసురుతున్నాయి. జ్వరం, తీవ్రమైన జలుబు, గొంతునొప్పి, కీళ్లనొప్పులతో వందలాది మంది మంచానపడ్డారు. స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు రోగుల తాకిడితో కిక్కిరిసిపోతున్నాయి. ఇటీవల వాతావరణంలో సంబంధించిన ఆకస్మిక మార్పులే ఈ రోగాల విజృంభనకు ప్రధాన కారణమని తెలుస్తుంది. ఒకవైపు తీవ్రమైన ఎండలు మరోవైపు అకాల వర్షం జల్లు వల్ల వాతావరణ సమతుల్యత పూర్తిగా దెబ్బతిన్నది. వైరల్ ఫీవర్లు స్థానికులను భయాందోళనకు గురిచేస్తుంది. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, చిన్న పిల్లలు త్వరగా ఈ వ్యాధుల బారిన పడుతున్నారు.

కరువు కోరల్లో వైద్యభారం..

**రూ.50వేల వరకు ఖర్చు...** ఒక పక్క ఆశించిన స్థాయిలో వర్షాలు పడక వేసిన పంటలు కళ్ళముందే వాడిపోతుండటంతో కరువు పరిస్థితుల్లో ప్రజలు కృంగిపోతున్నారు. ఇలాంటి గందర గండాల సమయంలో జ్వరాలు తోడవడంతో సామాన్యుడిపై మోయలేని వైద్య భారం పడుతుంది. ఒక్కో కుటుంబంలో జ్వరాల చికిత్స కోసమే రూ.40వేల నుండి రూ.50వేల వరకు ఖర్చు చేయవల్సి వస్తుంది బాధితులు కన్నీరు అవుతున్నారు. తిండికి లేకపోయినా అప్పులు తెచ్చి మరి ప్రైవేట్ క్లినిక్‌లను వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇదే అదునుగా భావించిన కొందరు వ్యాపారులు ధరను అమాంతం పెంచేస్తూ రోగుల రక్తాన్ని పిండుకుంటున్నారు.

**పది రోజులుగా కనిపించని ప్రభుత్వ డాక్టర్...**

**ప్రభుత్వ దవాఖానాకి వెళ్లినా తప్పని తిప్పలు...**

తీవ్ర జ్వరాలతో బాధపడుతున్న పేద ప్రజలు ప్రభుత్వ దవాఖానాకి పోదామంటే అక్కడ డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని రోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పది రోజుల నుంచి కనీసం చూడటానికి కూడా కంటికి కనపడటం లేదని బాధితులు వాపోతున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కేవలం పేరుకే తప్ప ప్రజల ప్రాణాలు కాపాడటంలో పూర్తిగా విఫలమవుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డాక్టర్లు లేకపోవడంతో చేసేది ఏమీ లేక సామాన్యులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పుల పాలవుతున్నారు.

**అధికారులది ఒక్కరోజు ముచ్చటేనా...?**

గ్రామంలో ఇంతటి ఘోర పరిస్థితి ఉన్నా స్థానిక పంచాయితీ, అధికారులు మాత్రం కుంభకర్ణ నిద్ర నటిస్తున్నారని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదో నామ్కే వాస్తే అన్నట్లు ఒక్కరోజు గ్రామంలో దోమల మందు స్ప్రే చేసి చేతులు దులుపుకున్నారు. ఆ తర్వాత మళ్లీ ఆ ఊసే ఎత్తడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. కంటి తుడుపు చర్యలతో కాలం వెళ్ళదీస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఇక్కడి స్థానికులు ధ్వజమెత్తుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మేళ్లచెరువు ప్రభుత్వ హాస్పటల్‌లో వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసరంగా ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని నిరంతరం దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

## కెకె 5 గనిలో ప్రమాదం



ప్రజాపక్షం / మందమర్రి : మందమర్రి ఏరియాలోని కెకె 5 బొగ్గు గనిలో బుధవారం ప్రమాదం చోటుచేసుకుంది. గనిలోని మూడో సీమ్ మెయిన్ లైన్‌లో పైకప్పు నుంచి ఒక్కసారిగా బండ కూలడంతో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన తోటి కార్మికులు క్షతగాత్రులను బయటకు తీసుకొచ్చి, అత్యవసర చికిత్స నిమిత్తం ఆర్‌కెపి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పలువురు కార్మిక సంఘాల నాయకులు ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుంటూ మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గనుల్లో వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో యాజమాన్యం రక్షణ చర్యలను పటిష్టం చేయాలని, ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని కార్మికులు కోరుతున్నారు.

## సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలి

డిఇఒకు వినతి



ప్రజాపక్షం/మావల: సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేసి, అల్పాహార పథకం పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం డిఇఒకు మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. 9 నెలల పెండింగ్ బిల్లులు చెల్లించి, రూ.10 వేల వేతనం అమలు చేయాలన్నారు. వంట సరుకులను ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని, లేని పక్షంలో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు సిర్ర దేవేందర్, కార్యదర్శి కళ్లెపెల్లి గంగయ్య, సత్యమ్మ, ప్రమోద్ ఖాన్, శ్రీదేవి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/పాపన్నపేట: మృతుని కుటుంబ సభ్యులకు చేనేత సహకార సంఘం, పద్మశాలి సంఘం సభ్యులు ఆర్థిక సహాయం చేశారు. పాపన్నపేటకు చెందిన పద్మశాలి సంఘం సభ్యులు బద్దాపురం రాములు బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సంఘం సభ్యులు, నాయకులు, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన అంత్యక్రియల నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు కల్లేటి సంగమేశ్వర్, కొడపాక శివ శంకర్, బద్దపురం సంగమేశ్వర, పల్లె సంగమేశ్వర, పల్లె రాజు, కల్లేటి యుగంధర్, పడిగే కిష్టయ్య, ఆయన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాంపల్లి సర్పంచ్ భర్తకు జరిమానా

ప్రజాపక్షం/నిజామాబాద్ : అధికార దాహంతో ఎలాంటి అనుమతి, నోటీసు ఇవ్వకుండా చెటను జెసిబితో తొలగింపజేసిన కేసులో డిచ్‌పల్లి మండలం సాంపల్లి సర్పంచ్ సంధ్య భర్త మాసూరి ప్రశాంత్‌కు అటవీశాఖ అధికారులు జరిమానా విధించడం గమనార్హం. పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటాలని, చెట్లను తొలగిస్తే జరిమానా తప్పదని ప్రచారం చేయాల్సిన సర్పంచ్ భర్తకు జరిమానా పడటం డిచ్‌పల్లి మండలంలో చోటు చేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. సాంపల్లి గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనుల నిమిత్తం జెసిబితో తవ్వకాలు చేపట్టారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన అంతరెడ్డి నర్సయ్య తన ఇంటి పక్కన చాలా ఏళ్లుగా పెంచుకుంటున్న వనంపై పడ్డారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం, నోటీసులు ఇవ్వకుండానే సర్పంచ్ భర్త ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర సమక్షంలో 12 చెట్లను జెసిబితో తొలగించారని బాధితుడు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారం ఉంది కదా అని గ్రామంలో ఏం చేసినా చెల్లుతుంది అనుకునే సర్పంచ్ భర్తకు అటవీ శాఖ విధించిన ఈ జరిమానా ఒక గట్టి హెచ్చరిక అని గ్రామస్తులు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టినా చెట్లు అడ్డొస్తే అటవీశాఖ అనుమతి తీసుకోవాలనే కనీస స్పృహ లేకపోవటం విడ్డూరమని సాంపల్లి గ్రామస్తులు పేర్కొంటున్నారు.

## అంధకారంలో గుంజలి గ్రామం



ప్రజాపక్షం/మాక్లూర్ : మండలంలోని గుంజలి గ్రామానికి వెంటనే ఎలక్ట్రీకల్ లైన్‌మెన్‌ను నియమించాలని సర్పంచ్ గోపి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యుత్ శాఖ అధికారిని కోరుతున్నారు. గత మూడు సంవత్సరాల నుండి గ్రామానికి శాశ్వత లైన్‌మెన్ లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము, చిన్నపాటి గాలివాన వచ్చినా విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. లైన్‌మెన్ అందుబాటులో లేకపోవటంతో చిన్న సమస్య వచ్చినా గంటల తరబడి ఒక్కోసారి ఆ రోజు చీకట్లోనే ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ రంగంకు సంబంధించిన కరెంట్ సరఫరా వీధిలైట్ల పోల్స్‌కు ఉండటంతో ఏ చిన్న సమస్య వచ్చిన గ్రామానికి సంబంధించిన వ్యవసాయ మోటార్లకు సరఫరా చేసే కరెంట్ కూడా పోవటంతో తీవ్రంగా ఇబ్బందులకు పడాల్సి వస్తుందని కావున ఉన్నతాధికారులు స్పందించి మా గుంజిలి గ్రామానికి వెంటనే ఒక పూర్తిస్థాయి ఎలక్ట్రికల్ లైన్‌మెన్‌ను కేటాయించాలని విద్యుత్ అధికారులకు సర్పంచ్ గోపి, ఉపసర్పంచ్ సుమన్ గ్రామస్తులుగోపు రంజిత్, సుధాకర్, ఆడేందర్, ఒడ్డెన్న, ఎర్రన్న గ్రామస్తులు కోరారు.

## డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్

ప్రజాపక్షం/మావల: గణపతి నిమజ్జనాన్ని సురక్షితంగా నిర్వహించేందుకు ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని ఇన్‌స్పెక్టర్ బి.సునీల్ కుమార్ సూచించారు. బుధవారం సుమారు 70 మంది డ్రైవర్లు, యజమానులతో అవగాహన సమావేశం నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తేల్చి చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విగ్రహాల రవాణా సమయంలో విద్యుత్ వైర్లు, చెట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.

# ఖరీఫ్ ధాన్యం సేకరణ, నిల్వకు చర్యలు

కలెక్టర్ భవేష్ మిశ్రా



ప్రజాపక్షం/నిజామాబాద్ : ఖరీఫ్ 2026–27 సీజన్ ధాన్యం సేకరణకు, సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా నిల్వ చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత శాఖల అధికారులతో, తహసీల్దార్లతో కలెక్టర్ ఖరీఫ్ ధాన్యం సేకరణ అంశంపై సమీక్ష జరిపారు. ఈ సారి జిల్లాలో 4.35 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నారని, 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. ఇందులో 6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించామని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలో మొట్టమొదటగా జిల్లాలో ధాన్యం దిగుబడులు చేతికందనున్న దృష్ట్యా అక్టోబర్ మొదటి వారం నుండే రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో సేకరించిన ధాన్యాన్ని ఈసారి రైస్‌మిల్లులకు పంపే అవకాశం లేనందున ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చేందుకు అవసరమైన గిడ్డంగులు, అనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్‌ఓ గీత, ఆర్‌డిఒలు రాజేంద్రకుమార్, విజయకుమారి, డిఎస్‌ఒ శ్రీకాంత్‌రెడ్డి, సివిల్ సప్లయి డిఎం ప్రవీణ్, డిసిఒ శ్రీనివాస్‌రావు, అధికారులు, మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తిని చాటాలి



ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాలకులు విస్మరించడం తగదని, ఆ మహత్తర ఘట్టాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా రామకృష్ణాపూర్‌లో ఎఐటియుసి నూతన కార్యాలయాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ప్రారంభించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వంపై కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన ఈ పోరాటాన్ని నేటి తరానికి దూరం చేయడం చరిత్రను వక్రీకరించడమేనని విమర్శించారు. పోరాటంలో పాత్ర లేని బిజెపి ఇతరుల చరిత్రను తమదిగా చెప్పుకోవడం మానుకోవాలని, వారి పాత్ర ఏమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చరిత్ర వక్రీకరణలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, మామిడి గోపి, శైలేంద్ర సత్యనారాయణ, రమణ, హరి, కౌన్సిలర్లు సాంబయ్య, మద్దెల శంకర్, మాదాసు శంకర్, షాకీర్, గజ్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక ఒప్పందాలు సాధించాం

వాసిరెడ్డి సీతారామయ్య



ప్రజాపక్షం / రెబ్బన : సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి నిరంతరం పోరాడుతోందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. గోలేటిలోని యూనియన్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆగస్టు 27న జరిగిన చర్చల్లో 15 ఏళ్ల చరిత్రలో లేని విధంగా కీలక ఒప్పందాలు సాధించామని, 31 డిమాండ్లలో 24 డిమాండ్లను పరిష్కరించుకున్నామని తెలిపారు. గత పదేళ్లలో టిబిజికెఎస్ కార్మికులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్. తిరుపతి, మారం శ్రీనివాస్, జూపాక రాజేష్, జగ్గయ్య, సురేష్, కోరిమీసా చంద్రశేఖర్, వీరభద్రయ్య, రామన్న, ఆనంద్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# లోదా సామాజిక వర్గం స్థితి గతులపై విచారణ




ప్రజాపక్షం /సంగారెడ్డి : తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో లోద్/ లోదా సామాజిక వర్గం ప్రజల సామాజిక ఆర్థిక , విద్యా , వృత్తి జీవన పరిస్థితులను తెలుసుకునేందుకు బుధవారం సిర్గాపూర్ మండలం కడప్పల్ గ్రామం రైతు వేదికలో నిజాంపేట్ గ్రామం విచారణ నిజాంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదిక లలో క్షేత్ర స్థాయి విచారణ నిర్వహించారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమల గిరి సురేందర్, డా. బాల లక్ష్మి , బిసి సంక్షేమ శాఖ ప్రత్యేక అధికారి సతీష్, కుమార్ లోదా సామాజిక వర్గ ప్రజలతో సమావేశమై వారి సమస్యలు స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ లోదా సామాజిక వర్గానికి చెందిన ప్రజలను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చాలని కోరుతూ గత కొన్ని సంవత్సరాలుగా కమిషన్‌కు వినతులు అందుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా సామాజిక వర్గాల ప్రజలు రాష్ట్రంలో ఎక్కడిక్కడ నివసిస్తున్నారు. వారి సామాజిక ఆర్థిక పరిస్థితులు, సంప్రదాయాలు , వృత్తులు, విద్యా స్థితిగతుల తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ తో పాటు తెలంగాణ లోని కొన్ని జిల్లాల్లో లోదా సామాజికవర్గానికి చెందిన ప్రజలు ఉన్నట్లు తమ పరిశీలనలో వెల్లడైందని కొన్ని ప్రాంతాల్లో వారికి బిసి కుల ధ్రువీకరణ, పత్రాలు, జారీ అవుతున్నప్పటికి సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బిసి కుల ధ్రువీకరణ పత్రాలు రావడం లేదని కోరుతూ వినతులు అందినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం నిజాం సంస్థానం భారతదేశంలో విలీనమైన తరువాత ఈ సామాజిక వర్గానికి సంబందించిన వివరాలు, ఆధారాలను సరైన రీతివలో సమర్పించడంలో లోపాలు ఉన్నాయన్న అంశాలను కూడా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి మాట్లాడుతూ లోదా సామాజిక వర్గ ప్రజలు తమ సమస్యలను స్థితిగతులను విచారించడానికి బిసి కమిషన్ రావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ మండల స్థాయిలో రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని లోదా సామాజిక వర్గం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి ప్రభుత్వ పథకాల వివరాలను తెలుసుకుని అర్హత మేరకు లబ్ధి పొందాలని సూచించారు. నారాయణ ఖేడ్ డివిజన్ లో ప్రభుత్వ పాఠశాలలో పౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి కార్యక్రమం కొనసాగుతోందని తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి జగదీష్, డిఎస్‌పి తమసీల్దార్ కిరణ్, ఎంపిడిఒ సర్పంచ్‌లు, లోదా సామాజిక వర్గ పెద్దలు ప్రజలు సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా నిమజ్జన ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ కె.హరిత



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : వినాయక నిమజ్జన ప్రదేశాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని పెద్దవాగు వద్ద వినాయక విగ్రహాల నిమజ్జన ప్రాంతాన్ని సబ్ కలెక్టర్ హర్మచౌదరి, డిఎస్‌పి వహీదుద్దీన్‌లతో కలిసి బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా రహదారి మరమ్మతులు చేపట్టడంతో పాటు నిమజ్జన ప్రాంతంలో మట్టిని చదును చేయాలన్నారు. విగ్రహాల సంఖ్యకు తగినట్లుగా అదనపు క్రేన్లు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. రహదారి పొడవునా, ఘాట్ వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, ప్రమాదాల నివారణకు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ మధుకర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఖజానా చెరువులో మొసలి సంచారం

వినాయక నిమజ్జనంపై భక్తుల్లో ఆందోళన



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : పట్టణంలోని వెంకటాద్రిపేట ఖజానా చెరువులో మొసలి సంచరిస్తున్నట్లు స్థానికులు చెబుతుండటంతో సమీపంలోని వినాయక సాగర్ చెరువు పరిసర ప్రజల్లో ఆందోళన నెలకొంది. వెంకటాద్రిపేట చెరువుకు కొద్దిదూరంలోనే వినాయక సాగర్ ఉండటంతో మొసలి అటువైపు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు భయపడుతున్నారు. వినాయక సాగర్ చుట్టుపక్కల కాలనీలకు చెందిన యువకులు ప్రతిరోజూ ఉదయం చెరువులో ఈత కొడుతుంటారు. మొసలి సంచారం గురించి తెలియడంతో వారు భయాందోళనకు గురవుతున్నారు. అయినప్పటికీ కొందరు యువకులు ఈత కొడుతున్నారని, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చెరువులోకి దిగాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. వినాయక సాగర్‌లోనే వినాయక విగ్రహాల నిమజ్జనం నిర్వహిస్తారు. సమీప చెరువులో మొసలి కనిపించిందన్న సమాచారంతో నిమజ్జనానికి వచ్చే భక్తుల్లోనూ భయాందోళన నెలకొంది. పెద్ద సంఖ్యలో భక్తులు, యువత నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనే నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మొసలిని గుర్తించి సురక్షితంగా పట్టుకుని, వినాయక సాగర్ సహా పరిసర చెరువుల్లో ప్రజలకు ఎలాంటి ప్రమాదం లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వినాయక నిమజ్జనం సమీపిస్తున్నందున అధికారులు వెంటనే స్పందించి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు సమన్వయంతో కృషి

డిఆర్‌ఒ రాథోడ్ రమేష్




ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : క్షయ వ్యాధి (టిబి) నిర్మూలనకు వైద్య ఆరోగ్య శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి రాథోడ్ రమేష్ సూచించారు. టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు,మండల ప్రత్యేక అధికారులకు అవగాహన, దిశా నిర్దేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ జిల్లాను టిబి రహిత జిల్లాగా మార్చేందుకు సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని సూచించారు. టిబిని కేవలం వైద్య సమస్యగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు.రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు పట్టడం,ఆకలి తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి, పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.టిబి నిర్ధారణ అయిన వారికి ఉచిత చికిత్స నిరంతరాయంగా అందేలా చూడాలని,రోగులు మందులను క్రమం తప్పకుండా వినియోగించేలా పర్యవేక్షించాలని సూచించారు. కుటుంబ సభ్యులు, సన్నిహిత పరిచయస్తుల్లో అవసరమైన స్క్రీనింగ్ నిర్వహించడంతో పాటు రోగులకు పోషక సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్ మాట్లాడుతూ.. నిక్షయ్ మిత్రల ద్వారా టిబి రోగులకు పోషకాహారం, సామాజిక సహకారం అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థలను భాగస్వాములను చేయాలని సూచించారు.టిబిపై ప్రజల్లో ఉన్న అపోహలు, వివక్షను తొలగించేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. టిబి లక్షణాలు ఉన్నవారు వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలను చైతన్యపరచాలని అధికారులు సూచించారు.కుటుంబ సభ్యులు, సమాజం అండగా నిలిచి టిబి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత




ప్రజాపక్షం / మందమర్రి : మందమర్రి టోల్‌ప్లాజా వద్ద టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టుబడ్డాయి. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎసిపి శ్రీనివాసరావు నేతృత్వంలో ఎస్‌ఐ లచ్చన్న, సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆసిఫాబాద్ జిల్లా నుంచి జగిత్యాల జిల్లా రాజారాంపల్లె మార్కెట్‌కు మహీంద్రా క్యాంపర్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 8 ఆవులు, 4 దూడలను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులను చూసి వాహనం దిగి పరారైన డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న 12 పశువులు, వాహనాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓకు అప్పగించారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

ఎస్‌పి డా. జి. జానకి షర్మిల



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షిత వాతావరణంలో నిర్వహించేందుకు ఎస్‌పి డా. జి.జానకి షర్మిల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మంటపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ భక్తులు ఉత్సవాలను సోదర భావంతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. మంటపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ స భ్యులు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, రూట్ మ్యాప్, నిమజ్జన ఏర్పాట్లు, బందోబస్తుపై పూర్తిస్థాయిలో చర్చించారు.అలాగే సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, వివాదాస్పద పో స్టులు లేదా వదంతులు ప్రచారం చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్‌పి విజ్ఞప్తి చేశారు. ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, శాంతిభద్రతల రక్షణకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని నిర్మల్ డిఎస్‌పి శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్‌పితో పాటు డిఎస్‌పి శ్రీనివాస్, సిఐలు కృష్ణ, గోవర్ధన్ రెడ్డి, సమ్మయ్య, ప్రవీణ్, మల్లేష్, ఆర్‌ఐ రామ్‌నిరంజన్, ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కన్న ఊరిపై మమకారం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : పుట్టిన ఊరిపై మమకారం చూపెట్టారు గ్రామానికి చెందిన తుర్తి సుధాకర్. బుధవారం స్వర్గ లోక రథానికి రూ.2.20 లక్షలు, దుర్గామాత షెడ్డు కోసం రూ.1.50 లక్షల ఆర్థిక సాయం అందించారు.గ్రామ సర్పంచ్ రమేష్‌కు ఈ ఆర్థిక సాయం అందించి సేవలను ప్రారంభించాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే స్వర్గరథం లేకపోవడంతో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సాయం అందించినట్లు తెలిపారు. దుర్గామాత నవ రాత్రి ఉత్సవాల సభ్యులకు సాయం అందించిన సుధాకర్ కు గ్రామ సర్పంచ్ ఎం. రమేష్ వార్డు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు,యూత్ సభ్యులు,పెద్దలు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి విముక్తికి..
# తెలంగాణ సాయుధ పోరాటం

ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్




ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : తెలంగాణ సాయుధ పోరాటం వెట్టి చాకిరి విముక్తికి కులమతాలకతీతంగా జరిగిందని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో రైతులకు లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగిందని ప్రొఫెసర్ రామంచి నాగేశ్వర్ అన్నారు. బుధవారం పెన్షనర్స్ భవన్‌లో మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లక్ష్యాలు నేటి పరిస్తితి' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణ ప్రాం తంలో నిజాం పాలనలో దొరలు, భూస్వాములు, పట్వారీలు, దేశ్‌ముఖ్‌ల అరాచకం కొనసాగిందన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రజలు, రైతులు సాయుధులై తిరుగబడి పోరాటం చేశారన్నారు. కులమతాలకు అతీతంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోయిందన్నారు. కార్యక్రమంలో రవీంద్ర నాథ్ సూరి, మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి నాగేశ్వర్‌రావు, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్మోహన్‌రావు, యూనియన్ నాయకులు ఇవిఎల్ నారాయణ, సిర్ప హనుమాండ్లు, ప్రసాద్, సాంబశివరావు, సిర్ప లింగయ్య, పెన్షనర్స్ పాల్గొన్నారు.

సందీప్ కిషన్ క్రేజీ యాక్షన్-అడ్వెంచర్ చిత్రం 'సిగ్మా' అక్టోబర్ 2న థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. దర్శకుడిగా జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తున్నారు.

# రీల్



## 'పాటకు ప్రాణం' షూటింగ్ షురూ


హెచ్.టీ సిని మాస్ ఎల్.ఎల్.పి బ్యానర్‌పై హేమల్ తుమ్మపూడి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కనున్న తొలి చిత్రం 'పాటకు ప్రాణం' హైదరాబాద్‌లోని ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్‌లో ఘనంగా ప్రారంభమైంది. హీరో నిఖిల్ క్లాప్ కొత్తగా , సురేందర్ రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు సురేందర్ రెడ్డి, హీరో నిఖిల్ ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ మ్యూజికల్ ఫిల్మ్‌లో సుదర్శన్, సాత్విక జంటగా నటిస్తున్నారు. సీనియర్ నటుడు తనికెళ్ల భరణి కీలక పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు రాజీవ్ కనకాల, అనితా చౌదరి, రఘు కారుమంచి, బ్రహ్మాజీ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.ఈ చిత్రానికి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ ఈ నెల 24వ తేదీ నుంచి ప్రారంభం కానుందని దర్శక నిర్మాత హేమల్ తుమ్మపూడి తెలిపారు. అనంతరం తనికెళ్ల భరణి మాట్లాడుతూ ఈ సినిమాకు చాలా ఛాలెంజింగ్ స్క్రిప్ట్. ముఖ్యంగా పాటలకు చాలా ప్రాధాన్యత ఉంది. సాధారణంగా సినిమాలో కథకు తగ్గట్టుగా పాటలు వస్తుంటాయి. కానీ ఈ సినిమాలో మాత్రం కథే పాటల చుట్టూ తిరుగుతుంది. గతంలో ఇలాంటి నేపథ్యంతో వచ్చిన సినిమా 'శంకరాభరణం'. 'పాటకు ప్రాణం' సినిమాను 'శంకరాభరణం'తో పోల్చడం లేదు. అయితే ఆ సినిమాలో ఉన్న సంగీత స్ఫూర్తి ఈ సినిమాలో కూడా కనిపిస్తుంది. ఈ చిత్రంలో ఒక పాత తరం సంప్రదాయ సంగీత విద్వాంసుడికి, ఈ తరం జెన్‌జీ సంగీతకారుడికి మధ్య ఉండే ఆసక్తికరమైన కలయికను చూపించబోతున్నారు. ఈ సినిమా దర్శకుడిపై నాకు పూర్తి నమ్మకం ఉంది అని అన్నారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ ఈ మ్యూజికల్ జర్నీ అందరినీ తప్పకుండా అలరిస్తుందని, స్ఫూర్తినిస్తుందని నమ్ముతున్నాను. ఇక నా పాత్ర విషయానికి వస్తే.. 'లిటిల్ హార్ట్స్' హిట్ సినిమా తర్వాత అనితా చౌదరితో మరోసారి కలిసి నటిస్తున్నాను అన్నారు. హీరో సుదర్శన్ వంగల మాట్లాడుతూ మా దర్శకుడు హేమల్ చాలా చిన్న వయసులోనే ఎంతో ప్యాషన్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇలాంటి మ్యూజికల్ సినిమాలు చాలా అరుదుగా వస్తుంటాయి. ప్రేక్షకులు థియేటర్లలో ఒక అద్భుతమైన అనుభూతిని పొందేలా మంచి సినిమాను అందించగలమనే నమ్మకం మాకు ఉంది అని తెలిపారు. హీరోయిన్ సాత్విక మాట్లాడుతూ అరుణ్ జీవిత ప్రయాణంలో రాధ పాత్ర కూడా ఒక ముఖ్యమైన భాగంగా ఉంటుందని అన్నారు. నిర్మాత శ్రీరామ్ తుమ్మపూడి, డిఒపి సంజీత్ సింగ్ , ఎడిటర్ ప్రభాత్ రెడ్డి మాట్లాడారు.

## వచ్చేనెల 9న 'బాబా బ్లాక్ షీప్'

న్యూ ఏజ్ క్రైమ్ కామెడీ సినిమా 'బా బా బ్లాక్ షీప్'. దోనేపూడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం స్టూడియోపై వేణు దోనేపూడి నిర్మిస్తున్న సినిమా 'బా బా బ్లాక్ షీప్'. గుణి మంచికంటి దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 9న సినిమా రిలీజ్ అవుతుంది. టిను ఆనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్ , విష్ణు, కార్తికేయ, విస్మయశ్రీ, మాళ్వీ మల్హోత్రా, కశ్యప్, రాజారవీంద్ర తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మేఘాలయా రాష్ట్రంలో పూర్తిగా చిత్రీకరణను జరుపుకున్న తొలి దక్షిణాది సినిమా ఇదే కావటం విశేషం. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, రీసెంట్‌గా రిలీజైన 'ఆజా మేరీ జాని' సాంగ్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ సినిమా నుంచి సెకండ్ సాంగ్ 'వెవెలా ఊహలే చూపినా..'ను రిలీజ్ చేశారు. అనిల్ రావిపూడి ఈ పాటను విడుదల చేసి చిత్ర యూనిట్కు అభినందనలు తెలిపారు. 'వెవెలా ఊహలే చూపినా..' సాంగ్ నేపథ్యం విషయానికి వస్తే..తమకు కావాల్సిన ఓ



అరుదైన బాక్స్ కోసం విలన్ గ్యాంగ్ వెతుకుతుంటుంది. అది హీరో, హీరోయిన్ దగ్గర ఉందని వారు భావిస్తుంటారు. అదే సమయంలో వాళ్లు విలన్స్ కంటపడతారు. మరోవైపు హీరో చేతిలో గన్ ఉంటుంది..అది ఊహించని రీతిలో పేలుతుంది. దీంతో హీరోహీరోయిన్‌లోపై గ్యాంగ్ రివర్స్ ఫైరింగ్ స్టార్ట్ చేస్తారు. ఈ నేపథ్యంలో రేట్రో స్టైల్లో 'వెవెలా ఊహలే చూపినా సాంగ్‌ప్లే అవుతుంటుంది. ఈ సాంగ్‌ను కిట్టు విస్సాప్రగడ రాయగా, శ్రీ సాగర్ పాడారు. పాటను మళ్లీ మళ్లీ వినాలనిపించేలా డిఫరెంట్ బ్యాక్ డ్రాప్, మ్యూజిక్తో ఆసాంతం ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగాచిత్ర నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ డిఫరెంట్ స్టైల్లో సాగే పాట ఇది. మేఘాలయాలోనే పూర్తి సినిమాను కంప్లీట్ చేశాం. అక్కడే మొత్తం సినిమా షూటింగ్‌ను పూర్తి చేసుకున్న తొలి సౌత్ మూవీ ఇదే. చిరపుంజి వంటి అద్భుతమైన లొకేషన్స్‌లోనూ చిత్రీకరించాం. పక్కా ప్లానింగ్‌తో సినిమాను కంప్లీట్ చేశాం అన్నారు. ఈ చిత్రానికి సహ నిర్మాత: కొండల్ జిన్నా, క్రియేటివ్ ప్రొడ్యూసర్: శ్వేతా దోనేపూడి సంగీతం : స్టీఫెన్, ఆనంద్.



సందీప్ కిషన్ క్రేజీ యాక్షన్‌అడ్వెంచర్ చిత్రం 'సిగ్మా' అక్టోబర్ 2న థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. దర్శకుడిగా జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తున్నారు. తెలంగాణ, కోస్తా ఏరియాల్లో 'సిగ్మా' సినిమాను మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్ విడుదల చేయనుండగా, ఎన్‌వీఆర్ సినిమా సీడెడ్‌లో రిలీజ్ చేస్తోంది.'సిగ్మా'కు ఈ అసోసియేషన్ ఒక పెద్ద అడ్వాంటేజ్‌గా నిలవనుంది. తెలుగు మార్కెట్‌లో బలమైన

## అక్టోబర్ 2న 'సిగ్మా'

మార్కెట్ ప్రెజెన్స్‌తో పాటు డిస్ట్రిబ్యూషన్‌లో మంచి అనుభవం ఉన్న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్ ఇప్పటికే పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలను రిలీజ్ చేసింది. ఈ సినిమాలో సందీప్ కిషన్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తున్నారు. రాజు సుందరం, సంపత్ రాజ్, శివ పండిట్, అన్బు థాసన్, యోగ్ జపే కీలక పాత్రల్లో కనిపించనున్నారు. థమన్ ఎస్ సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. ప్రవీణ్ కేఎల్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. హరిహరసుతన్ విజువల్ ఎఫెక్ట్స్ అందిస్తున్నారు.

## 'లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' టీజర్ రిలీజ్



హర్ష చెముడు ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్'. బాబు దెగాల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని చవాన్, శ్రీధర్ చెని, దీపక్ ముస్త్యాల నిర్మించారు. రాజ్ సుహాస్, ప్రమదేశ్వి వి క్రియేటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరించారు.సెప్టెంబర్ 30 నుంచి ప్రముఖ తెలుగు ఒటిటి వేదిక ఇటివి విన్‌లో 'లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' స్ట్రీమింగ్ కానుంది. తాజాగా మేకర్స్ టీజర్ రిలీజ్ చేశారు. హర్ష ఫాదర్ ఎవరినైనా ప్రేమించమని చెప్పే సన్నివేశంతో మొదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. టీజర్‌లో ఫన్ అలరించింది. హర్ష టైమింగ్ అదిరిపోయింది. హైపర్ ఆది పంచులు మరో హైలైట్‌గా నిలిచాయి.జీవన్ కుమార్, ఐశ్వర్య హోలక్కల్, శ్రావ్య చౌదరి ఇతర కీలక పాత్రల్లో ఆకట్టుకున్నారు. అజయ్ అరసాడ సంగీతం, శక్తి అరవింద్ సినిమాటోగ్రఫీ,. జానీ షేక్ ప్రొడక్షన్ డిజైనర్‌గా, లిఖిత్ లీ ఎడిటర్‌గా, సాయి ప్రావలిక కాస్ట్యూమ్ డిజైనర్‌గా, పీవీజీ విశ్వనాథ్ లైన్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు.హర్ష చెముడు, హైపర్ ఆది, జీవన్ కుమార్, ఐశ్వర్య హోలక్కల్, రూప శ్రావ్య, శ్రీ విద్యా, ప్రేమ్ సాగర్, వాసు ఇంటూరి, మహేందర్, జబర్దస్త్ గోపి తదితరులు నటించారు.

## 'నీ నానుండి దూరంగా' పాట ఆవిష్కరణ



ఎం ఎస్ ఎం ప్రొడక్షన్ నిర్మాణంలో రూపొందిన 'నీ నానుండి దూరంగా' పాట ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకుడు శ్రీ చరణ్ పాకాల, ప్రముఖ నటుడు వికాస్ వశిష్ఠ ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.'నీ నానుండి దూరంగా' పాటను జ్ఞానానంద దర్శకత్వంలో రూపొందించారు .చిత్రానికి రామ్ చరణ్ మాటూరి సంగీతాన్ని అందించారు. ప్రేమ, భావోద్వేగాలకు ప్రాధాన్యతనిస్తూ తెరకెక్కిన ఈ సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని చిత్ర బృందం తెలిపింది.ఈ సాంగులో హీరోగా అభిరామ్ పాత్రలో గిరిధర్ నటిస్తుండగా, హీరోయిన్‌గా జానకి పాత్రలో మధు కనిపించనున్నారు.

## అక్టోబర్ 30న వస్తున్న 'కిల్లర్'



జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సెన్సేషనల్ సై ఫై థ్రిల్లర్ మూవీ 'కిల్లర్'. మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను ధ్యానం నాన్న ఆశీస్సులతో థింక్ సినిమా, ఎయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్‌పై పూర్వాజ్ , పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మిస్తున్నారు. ఉర్వీశ్ పూర్వజ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. 'కిల్లర్' సినిమా అక్టోబర్ 30న వరల్ వైడ్ థియేట్రికల్ రిలీజ్ రాబోతోంది. మహిళల కోసం 'కిల్లర్' సినిమా మేకర్స్ సూపర్ షీ ఛాలెంజ్ ను అనౌన్స్ చేశారు. రాత్రికి రాత్రే మీకు సూపర్ పవర్ వస్తే ఏం చేస్తారో చెబుతూ రీల్స్ చేసి పంపితే వారిలో బెస్ట్ రీల్స్ చేసిన పది మందికి ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పున క్యాష్ ప్రైజ్ ఇవ్వబోతున్నట్లు ప్రకటించారు. అలాగే తమ ఆన్సర్స్‌ను టెక్ట్స్ మెసేజ్ పంపిన వారిలో బెస్ట్ ఆన్సర్స్ పంపిన 20 మంది ఒక్కొక్కరు 2 వేల రూపాయల చొప్పున క్యాష్ ప్రైజ్ అందుకోవచ్చు. త్వరలో జరగనున్న కిల్లర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో విజేతలను వేదిక మీదకు పిలిచి ఈ క్యాష్ ప్రైజ్ అందిస్తారు. ఔత్సాహికులు తమ రీల్స్, టెక్ట్స్ మెసేజ్‌లు హీరోయిన్ జ్యోతి పూర్వజ్ ఇన్‌స్టాగ్రామ్ అక్కౌంట్ కు ట్యాగ్ చేయాలి. ఈ వివరాలను వెల్లడిస్తూ హీరోయిన్ జ్యోతి పూర్వజ్ ఓ స్పెషల్ వీడియో రిలీజ్ చేశారు.ఓవర్సీస్ లో 'కిల్లర్' మూవీ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఒఎంజి పిక్చర్స్ ఈ సినిమాను ఓవర్సీస్ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఈ సంస్థ 'కిల్లర్' సినిమాను అమెరికా, యూరప్, కెనడా, అరబ్ దేశాలు, మలేషియా, న్యూజిలాండ్, రష్యా వంటి దేశాల్లో విడుదల చేయబోతోంది.

## 'యుపిఐ'పై చార్జీలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయాన్ని తీవ్రంగా తప్పు పట్టింది. తక్కువ ఖర్చుతో కూడిన చెల్లింపులను అందించడానికి యుపిఐని ప్రభుత్వమే గతంలో ప్రజా డిజిటల్ మౌలిక సదుపాయంగా నిర్మించిన విషయాన్ని సిపిఐ గుర్తుచేసింది. వినియోగదారులపై చార్జీలు విధించబోమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వ్యాపారులు ఎల్లప్పుడూ ఆ ఖర్చులను వినియోగదారులపై మోపడానికి మార్గాలను కనుగొంటారని అనుభవం చెబుతోందని. యుపిఐ వినియోగంపై చార్జీలు విధించడం అనే మోదీ ప్రభుత్వం చర్య ఏ మాత్రం సహేతుకం కాదని సిపిఐ మండిపడింది. కేవలం చెల్లింపు రూ.10,000అయినంత మాత్రాన అదనపు ప్రాసెసింగ్ ఖర్చు ఏమీ ఉండదని స్పష్టం చేసింది.ఎన్‌పిసిఐ అనేది గణనీయమైన నగదు, పెట్టుబడులతో ఉన్న నగదు సమృద్ధిగా కలిగిన ఒక సంస్థ మాత్రమే కాకుండా ప్రభుత్వానికి రూ.కోట్ల నగదు చెల్లించిన సంస్థ అని సిపిఐ పేర్కొంది. ప్రభుత్వ డిజిటల్ చెల్లింపు వ్యవస్థను, చివరికి వినియోగదారులపై భారం మోపే రుసుములను వసూలు చేసే యంత్రాంగంగామార్చడాన్ని ఎవరూ సమర్థించబోరని గట్టిగా నొక్కిచెప్పింది. ఈ నిర్ణయం వెనక ఉన్న సందర్భాన్ని విస్మరించలేమని తెలియజేసింది. అమెరికా వాణిజ్య ప్రతినిధి భారతదేశపు యుపిఐ, జీరో ఎండిఆర్ ఫ్రేమ్‌వర్క్‌ను స్పష్టంగా వ్యతిరేకించారని గుర్తుచేసింది. భారతదేశపు డిజిటల్ చెల్లింపు విధానాలు దేశీయ చెల్లింపు వ్యవస్థలకు అనుకూలంగా ఉండి, అమెరికన్ చెల్లింపు కంపెనీలకు ప్రతికూలంగా ఉన్నందున వాటిని వాణిజ్య అవరోధంగా గుర్తించారని, వీసా, మాస్టర్‌కార్డు వంటి కంపెనీలకు చెల్లింపులను విస్తరించడంలోనూ యుపిఐ, రూపేలను తక్కువ ఆకర్షణీయంగా చేయడంలోనూ ప్రత్యక్ష ప్రయోజనం ఉందని, యుఎస్ వర్తకుల లావాదేవీల మొత్తం విలువలో సుమారు 65శాతం వాటా రూ.22,000కు పైబడిన లావాదేవీలదేనని, సరిగ్గా ఇదే విధానంపై ఇప్పుడు ఛార్జీలు విధించడం వెనక మోదీ ప్రభుత్వం భారతదేశం ప్రయోజనాలను తాకట్టుపెట్టిందని సిపిఐ ఆరోపించింది. యుపిఐని ప్రధాని మోదీ డిజిటల్ ఇండియాకు చిహ్నంగా పదేపదే ప్రచారం చేశారని, విదేశీ ఒత్తిడికి లొంగి దాని స్వయం ప్రతిపత్తిని వదులుకోవడం మన డిజిటల్ సార్వభౌమాధికారంపై ఒక మాయని మచ్చ అని విమర్శించింది. ఇది చివరికి వ్యాపారులపై, వినియోగదారులపై భారం మోపుతూ విదేశీ చెల్లింపు సంస్థల వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగపడుతున్నదని మండిపడింది. మోదీ ప్రభుత్వం ఇప్పటికే భారతదేశపు డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో భారీ వాటాను వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫోన్ పే, ఆల్ఫాబెట్ యాజమాన్యంలోని గూగుల్ పేలకు అప్పగించిందని, ఈ రెండు సంస్థలు కలిసి దాదాపు 80శాతం యుపిఐ లావాదేవీలను నిర్వహిస్తున్నాయని సిపిఐ జాతీయ కార్యదర్శివర్గం ఆరోపించింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, యుపిఐని ఉచితంగా ఉంచాలని డిమాండ్‌చేసింది.

## 'ఢీ' కొట్టిన పాక్ నౌక

(మొదటి పేజీ తరువాయి)

తెలిపింది. సముద్రంలో పాకిస్థాన్ నావికా దళాలు ఆమోదయోగ్యం కాని, వృత్తి విరుద్ధమైన రీతిలో ప్రవర్తించడం వల్ల భారత నావికాదళానికి చెందిన ఒక దళంతో ఢీకొనడం జరిగింది. ఈ విషయంపై సిడిఎను ఈ రోజు విదేశాంగ మంత్రిత్వ శాఖకు పిలిపించి, ఆయనకు తీవ్ర నిరసన తెలియడం జరిగింది' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.అంతర్జాతీయ జలాల్లో జరిగిన ఈ సంఘటన వల్ల పెద్ద నష్టం జరగనప్పటికీ పాకిస్థాన్ నౌకదళ ప్రవర్తన, సైనిక విన్యాసాలు, కసరత్తులు, దళాల కదలికలపై ముందస్తు నోటీసుకు సంబంధించి ఏప్రిల్ 1991లో భారత్, పాకిస్థాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందంలోని ఆర్టికల్ 10కు పూర్తిగా విరుద్ధంగాఉంది' అని అది పేర్కొంది. ఇస్లామాబాద్‌లోని భారత తాత్కాలిక రాయబారికి (ఛార్జ్ డి అఫైర్స్) కూడా పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ వద్ద ఇదే తరహా నిరసనను తెలియజేయాలని ఆదేశించినట్లు విదేశాంగ శాఖ (ఎంఇఎ) తెలిపింది.

## ఆకట్టుకున్న వీరయోధుల ఛాయాచిత్ర ప్రదర్శన

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రైతాం గ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా 'దున్నే వానిదే భూమి' అని నినదిస్తూ భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం సాగిన చరిత్రలో రక్తాక్షరాలతో లిఖించబడ్డ మహోత్తర చరిత్ర కలిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వీరయోధుల ఛాయాచిత్ర ప్రదర్శనను ఆకట్టుకుంది. సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ''బాంచన్ దోర.. కాళ్లు మొక్తా.. అన్న మట్టి మనుషులే కమ్యూనిస్టు పార్టీ అందించిన ధైర్యంతో అందిన వస్తువులనే ఆయుధాలుగా చేసుకుని భూస్వాముల గుండాలను, కూడిన ఛాయాచిత్రాలు ప్రదర్శనను తిలకించిన వారికి స్ఫూర్తిని కలిగించాయి. మరోవైపు ఉద్యమాన్ని ముం దుండి నడిపిన రావి నారాయణరెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, బొమ్మగాని ధర్మ భిక్షం ఆరుట్ల కమలాదేవి, ఆరుట్ల రామచంద్రారెడ్డి లాంటి యోధుల చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అమాయక గ్రామ ప్రజలను క్రూరంగా హింసించిన రజకార్ల అధ్యక్షుడు కాశీం రజ్వీ, ఉపాధ్యక్షుడు విసూరు రామచంద్రారెడ్డిల చరిత్రను ప్రజలకు తెలియజేస్తూ ఛాయాచిత్రాలను ఏరాటు చేశారు. మరోవైపు హైదరాబాద్ సంస్థానం చీకటి ఒప్పందంలో భాగంగా నాటి కేంద్ర హోంశాఖమంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్, నిజాంల మధ్య ఛాయాచిత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఛాయాచిత్ర ప్రదర్శనను సిపిఐ శ్రేణులతో పాటు తిలకించిన ప్రజలు పలువురు భావోద్వేగానికి గురయ్యారు. ఈ ఛాయ చిత్ర ప్రదర్శనను ప్రత్యేక చొరవ తీసుకుని ఏర్పాటు చేయించిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహా, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్‌లను పలువురు సిపిఐ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

## తెలంగాణ చరిత్రలో 'సెప్టెంబర్ 17' మరపురాని రోజు

### ప్రజాస్వామ్యం, స్వేచ్ఛకు నాంది పలికిన మహత్తర ఘట్టం: మహేష్‌కుమార్ గౌడ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 అత్యంత కీలకమైన, మరపురాని రోజని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైందని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, సామాన్య ప్రజలు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ కోసం జరిగిన పోరాటం ఏ ఒక్క రాజకీయ పార్టీ, వర్గం లేదా ప్రాంతానికి పరిమితమైనది కాదని, కోసం సాగిన చారిత్రక పోరాటమని తెలిపారు. ఈ పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు మహేష్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే వారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు.

## రూ.25 వేలకు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

పెంచినట్టు కేబినెట్ భేటీ తర్వాత సమాచారశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పిఎఫ్ పరిధిని విస్తరించడం ద్వారా ఉద్యోగులకు మరింత సామాజిక భద్రత, ఆర్థిక స్థిరత్వం లభిస్తుందని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. కంపెనీలు, యాజమాన్యాలు తమ సిబ్బందిని దీర్ఘకాలం పాటు తమవద్దే కొనసాగించే అవకాశం ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17 (గురువారం) నుంచే నూతన విధానం అమల్లోకి వస్తుందని కేంద్రమంత్రి తెలిపారు. 'గురువారం విశ్వకర్మ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం ప్రధాని నరేంద్ర మోదీ కేబినెట్ సమావేశంలో ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న పిఎఫ్ నిబంధనల ప్రకారం వేతన పరిమితి రూ. 15,000గా ఉండేది. ఈ పరిమితిని 2014లో సవరించారు. ఇప్పుడు దీనిని నెలకు రూ. 25,000 వేతనానికి పెంచాం. ఇకపై పిఎఫ్ కోతల కోసం నెలకు రూ. 25,000 అనేది కొత్త పరిమితిగా ఉంటుంది. రూ. 15,000 నుంచి రూ. 25,000 వేతన పరిధిలో ఉన్న సుమారు 51 లక్షల మంది ఉద్యోగులకు దీనివల్ల ప్రయోజనం చేకూరుతుంది. వీరంతా ఇప్పుడు కొత్త పిఎఫ్ నిబంధనల పరిధిలోకి వస్తారు. దీనివల్ల భారత ప్రభుత్వంపై ఏటా సుమారు రూ. 11,339 కోట్ల అదనపు భారం పడుతుందని అంచనా' అని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కేంద్రం తాజా నిర్ణయంతో అదనంగా 51 లక్షల మంది ఇపిఎఫ్ఒ పరిధిలోకి వచ్చే అవకాశం ఉంది. ఇపిఎఫ్‌కు సంబంధించి ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఏటా సుమారు రూ. 10వేల 250 కోట్లను వెచ్చిస్తోంది. తాజా నిర్ణయంతో ఈ వార్షిక వ్యయం రూ. 11వేల 339 కోట్లకు చేరనుందని అంచనా. అయితే, ఇపిఎఫ్ వేతన పరిమితి పెంచాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. 2004 నుంచి 2014 ఆగస్టు వరకు ఇపిఎఫ్ఒ వేతన పరిమితిలో ఎలాంటి మార్పు చేయలేదు. ఆ తర్వాత 2014 సెప్టెంబర్‌లో వేతన పరిమితిని రూ. 15వేలకు పెంచారు. వేతనాల్లో వృద్ధి, పెరిగిన ఆదాయాలు, ఉపాధి విస్తరణను దృష్టిలో ఉంచుకుని పరిమితిని రూ. 15వేల నుంచి 25వేలకు పెంచినట్లు ప్రభుత్వం తెలిపింది.

## చరిత్రను చెరపలేరు

(మొదటి పేజీ తరువాయి)

సీనియర్ నాయకురాలు పి.ప్రేమ్ పావని తదితరులు పాల్గొన్నారు.

**సాయుధ పోరాటమే లేకపోతే హైదరాబాద్ సంస్థానం విముక్తి అయ్యేదికాదు : పల్లావెంకటరెడ్డి**

కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన రైతాంగ సాయుధ పోరాటం జరిగకపోయి ఉంటే హైదరాబాద్ సంస్థానం విముక్తి కాకపోయేదని పల్లా వెంకట రెడ్డి అన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కాకపోవడంతోనే కమ్యూనిస్టుల సారధ్యంలో 1947 సెప్టెంబర్ 11న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి అంకురార్పణ జరిగిందన్నారు. ఈ పోరాటం ద్వారా కేవలం ఏడాది కాలం లోపే సుమారు 3 వేల గ్రామాలను విముక్తి చేయడంతో పాటు 10 లక్షల ఎకరాల భూమునలను పేదలకు పంచడం జరిగిందన్నారు. దీంతో గ్రామాల్లో ఉన్న నిజాం ఎజెంట్లు బెంబేలెత్తి భారత దేశంలో విలీనం కాకపోతే హైదరాబాద్ సంస్థానం కమ్యూనిస్టుల వశం కానుందని మొర పెట్టుకోవడంతో నిజాం భారత ప్రభుత్వంతో విలీనం ఒప్పందానికి వచ్చారని చెప్పారు. అందులో భాగంగా హైదరాబాద్ సంస్థానం విలీనం పేరుతో అప్పటి కేంద్ర హోంమంత్రి, సర్దార్ వల్లబాయ్ పటేల్, నిజాంలకు మధ్య జరిగిన ఆ ఒప్పందం 'చీకటి ఒప్పందం'గా ఆయన అభివర్ణించారు. ప్రజలను క్రూరంగా హింసించిన నిజాం రాజుతో పాటు రజకార్లను శిక్షించాల్సిందిపోయి అప్పటి భారత ప్రభుత్వం నిజాంకు రాజ్ ప్రముఖ్ (గవర్నర్) స్థాయి హోదా కల్పించడంతో పాటు రాజభరణం చెల్లించడం ఇందుకు నిదర్శమని పేర్కొన్నారు. ఈ పోరాటం తెలంగాణ సమాజంలో సామాజిక, రాజకీయ మార్పునకు ఒక ముఖ్యమైన దశగా నిలిచిందన్నారు. ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న ఒక్కో వీరుడి వెనుక ఒక్కో పోరాట చరిత్ర ఉందని, ఆ వీరోచిత సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరుల త్యాగాలు, పోరాటస్ఫూర్తిని నేటి తరానికి అందించేందుకే ఛాయాచిత్రాలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశామని చెప్పారు.



**ఎర్రజెండాలన్నీ ఏకం కావాలి : కూనంనేని సాంబశివరావు**

కమ్యూనిస్టు పార్టీలన్నీ ఏకం కావాలని కలిసికట్టుగా ముందుకు సాగాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల వేదికగా కూనంనేని సాంబశివరావు మరోసారి పిలుపునిచ్చారు. పార్టీల మధ్య సిద్ధాంతపరమైన, ఇతర భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండాలన్నీ ఏకం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. సమాజంలో దందాలు, మాఫియా, రౌడీయిజం వంటి పరిణామాల నేపథ్యంలో ప్రత్యామ్నాయ ప్రజా రాజకీయాల అవసరం ఉందని పేర్కొన్నారు. నాడు రజాకార్ల అండతో గ్రామాల్లో భూస్వాములు కొనసాగించిన అరాచకాలను ఎదుర్కొనేందుకు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి , మగ్దూం మొహియుద్దీన్ నాయకత్వంలో 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను రాజకీయ కోణంలో కాకుండా తెలంగాణ సమాజ చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయంగా చూడాలని అన్నారు. పోరాటంలో పాల్గొన్న నాయకులు, అమరులైన యోధుల త్యాగాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**విమోచన పేరుతో బిజెపి వక్రీకరణ : ఈ.టి.నరసింహా**

హైదరాబాద్ సంస్థానం విలీనాన్ని బిజెపి 'విమోచన దినం' పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తోందని ఈ.టి.నరసింహా విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటం హిందూ–ముస్లిం ఘర్షణ కాదని, భూమి, బతుకు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటమని స్పష్టం చేశారు. సాయుధ పోరాటంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేనేలేదన్నారు. అమరవీరుల చరిత్రను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దని ఆయన హెచ్చరించారు.

**అమరవీరుల రక్తతర్పణంతో సాగిన సాయుధ రైతాంగ పోరాట చరిత్రను ఎవరూ చెరిపివేయలేరు : నెల్లికంటి సత్యం**

4,500 మంది అమరవీరుల రక్తతర్పణంతో సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను బిజెపి ఎన్ని కుట్రలు చేసి చెరిపేయాలనుకున్నా చెరగదని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం స్పష్టం చేశారు. తెలంగాణ నేలపై స్థూపాలుగా, ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిన ఈ చరిత్రను చెరిపేయడం ఎవరి వల్లా కాదని ఆయన పేర్కొన్నారు. సాయుధ పోరాట అమరవీరుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి, ప్రభుత్వం అధికారికంగా గుర్తించి నిర్వహించాలని డిమాండ్ చేశారు. రావి నారాయణరెడ్డి, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య తదితర యోధుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com